

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 183, పేజీలు : 12 వెల : 6.50


## సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం: 17మంది మృతి

5లో

## ఆంగ్‌శాన్ సూకీకి శిక్షతగ్గించిన ప్రభుత్వం

# మణిపూర్‌లో చట్టాలు ఉన్నాయా?



### పోలీసులు, పాలనా యంత్రాంగంపై నిప్పులు చెరిగిన సుప్రీంకోర్టు

### కుకీ బాధిత మహిళల వాంగ్మూలం నమోదుచేయవద్దని ఆదేశం

### ఎఫ్ఐఆర్‌ల నమోదు, అరెస్టుల్లో పూర్తిగా నిర్లక్ష్యం

### వచ్చే విచారణకు డిజిపి హాజరుకావాల్సిందే

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** మణిపూర్‌లో జాతులమధ్య వైరం ప్రారంభంనుంచి ఈరెండునెలల్లో అసలు శాంతి భద్రతలు అమలవుతున్నాయా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్కడ చట్టంలేదు. పోలీసులు కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయలేదు సరికదా ఎవ్వరినీ అరెస్టులు కూడాచేయలేదని సుప్రీం బెంచ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈశాన్యరాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై సుప్రీం బెంచ్ లెక్కలేనని దాఖలయిన పిటిషన్ల విచారణచేపట్టింది. ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయడంలోనే సుదీర్ఘ జాప్యం జరిగందని అన్నారు. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించి వారిని లైంగికంగా వేధించిన సంఘటనలపై సుప్రీం ఒక్కసారిగా సీరియస్ అయిన సంగతి తెలిసిందే. అసలు విచారణ,దర్యాప్తులే నిర్లక్ష్యంగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా అశాంతిని సృష్టించారని, ఒకటిరెండు కేసులు మినహా ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని విచారణ మొత్తం సుదీర్ఘ నిర్లక్ష్యం జాప్యంతో కొనసాగిందని ఎఫ్ఐఆర్‌లు, వాంగ్మూలాలను కూడా రికార్డుచేయలేదని చీఫ్‌జస్టిస్ డా.డివైచంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలు కూడా ఉన్న బెంచ్ మణిపూర్‌పై తీవ్ర స్థాయిలో సిబిఐని ప్రశ్నించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్న మాట వాస్తవమేనన్నారు. పోలీసులు ఇద్దరు గిరిజన మహిళల సంఘటనపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారని, విడియో వచ్చినతర్వాత మాత్రమే నమోదుచేసారని, మే 4వ తేదీ సంఘటన జరిగితే ఇపుడు నమోదుచేసారని బెంచ్ తీవ్రంగా ప్రశ్నించింది. ఈ సంఘటన ≫2

# రాష్ట్రంలో ఇక ఆరుజోన్‌లు!

### ఉద్యోగ నియామకాలు, బదలీలకు వీలుగా కొత్త జోనల్ వ్యవస్థ

### జోనల్ వ్యవస్థలోకి ఇరిగేషన్, ఉద్యోగ వ్యవస్థనూ చేర్చాలని ఉద్యోగుల డిమాండ్

**విజయవాడ.ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా ఆరు జోనుల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం తీసుకుని వస్తోంది.ఉద్యోగ నియమకాలు,బదిలీలకు వీలుగా ఈ జోనల్ వ్యవస్థ రూపొందిస్తున్నారు.మొత్తం ఆరు జోన్లు రెండు మల్టీ జోను వ్యవస్థలు పరిదిలో ఉంటాయి.ఒక్కో మల్టీ జోనులో మూడు జోనులు ఉంటాయి.మల్టీ జోన్ ఒకటి జోన్ వన్‌లో శ్రీకాకుళం,విజయనగరం, పార్వతీపురం, మన్యం విశాఖపట్ట్టణం,అనకాపల్లి జిల్లాలు, రెండవ జోన్‌లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ,బిఆర్ అంబేద్కర్ కోనసీమ,మూడవ జోన్‌లో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా,మూడవజోన్‌లో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉంటాయి.రెండవ మల్టీ జోన్‌లో నాలుగవ జోన్‌లో గుంటూరు,పల్నాడు,బాపట్ల, ప్రకాశం, నెల్లూరు,5వ జోన్‌లో తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య,వైఎస్సార్ కడప,6వ జోన్‌లో నంద్యాల,అనంతపుకం,కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు ఉంటాయి. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినందున ప్రభుత్వం ఈ ఆరు జోన్లును ఏర్పాటు చేసింది.ఏపీ పబ్లిక్ పాంప్లాయిస్‌కు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు-1975కు సవరణ ప్రతిపాదనపై సచివాలయంలో సాధారణ పరిపాలనశాఖ(జీఏడి) సర్వీసెస్ కార్యదర్శి భాస్కర అధ్యక్షతన నిన్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.జోనల్, మల్టీజోనల్ వ్యవస్థ.పోస్టుల కేడర్ ఉద్యోగుల సంఘాల నాయకులతో చర్చించింది.ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు విడుదల చేసారు, సమావేశంలో చర్చించిన అంశాలపై వచ్చే గురువారంలోపు లిఃత పూర్వకంగా అభిప్రాయాలను తెలిపాలని జీఏడీ కార్యదర్శి భాస్కర్ ఉద్యోగుల సంఘాల నాయకులను కోరారు.జోనల్ వ్యవస్థ పరిధిలో ఇరిగేషన్ ఉద్యోగ వ్యవస్థను చేర్చాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.అయితే ఆరు జోన్లు వ్యవస్థపై ఉద్యోగసంఘాలు కొన్ని అంశాలపై కొన్ని సూచనలు చేస్తున్నాయి తప్పించి వాటిని ఆమోదించే విషయంలో పెద్దగా అభ్యంతరం తెలపడం లేదు.ఇదే సందర్భంలో అల్లూరి సీతారామరాజు జిల్లాను కాకినాడ జోన్‌లోకి తీసుకుని రావాలా? విశాఖపట్టణం ఉండే జోన్‌లో ఉంచాలా అనే దానిపైనా స్పష్ట్టత రావాల్సి ఉంది. ప్రతిపాదిత జోన్‌ల వ్యవస్థలో అల్లూరి సీతారామరాజు జిల్లాను కాకినాడ జోన్‌లోకి తీసుకున్నారు.తిరుపతి జిల్లాను నెల్లూరుతో కలిపి జోన్‌లో ఉంచాలా?,వైఎస్సార్ జిల్లాతో కలిపి జోన్ ఏర్పాటు చేయాలా ? అనే అంశంపై ఉద్యోగ సంఘాల నాయకుల అభిప్రాయాలను ప్రభుత్వం కోరింది.ప్రతిపాదిత ఆరుజోన్‌ల వ్యవస్థలో తిరుపతి,చిత్తూరు, అన్నమయ్య,వైఎస్సార్ కడప జిల్లాలతో ఐదో జోన్ ఏర్పాటు చేసారు.ఆరు జోన్లుతో పాటు రెండు మల్టీజోనులు ఏర్పాటు చేసారు.ఈ క్రమంలో రాష్ట్ర స్దాయిలో కేడర్ ఉండే అవకాశం లేదంటున్నారు.రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర విభాగాధిపతి, రాష్ట్రస్దాయి కార్యాలయం, రాజధాని ప్రాంతంలోని కమిషనరేట్‌ల్లో పోలీసు నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించవు. జూనియర్ అసిస్టెంట్ ఆపైన ఉండే అన్ని కేడర్లును జోనల్ స్దాయిగా ప్రభుత్వం ప్రతిపాదించింది. సూపరింటెండెంట్,డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు జోనల్ స్దాయి,తహసీల్దార్ ఆపైన పోస్టులను మల్టీ జోన్లుగా స్పష్టం చేసింది.జిలా్ల, జోన్, మల్టీ జోన్ నియమకాల్లో స్దానికులు 95శాతం, స్దానికేతరులకు అంటే ఓపేన్‌కోటా 5శాతం ఉండేటట్లు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు నిబంధనలు అమలు చేయనందున దీనిపై మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరినట్లు సమాచారం.జోనల్,మల్టీ జోనల్‌కు 80:20 నిష్పత్తి విధానం అమలు చేయాలని కొన్ని సంఘాల ప్రతినిధులు కోరారు,ఈ మాసాంతంలోపే అధికారికంగా నూతన జోన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

# విశాఖలో భూమిపూజ చేసిన సిఎం జగన్

### దాదాపు 8వేలమందికి ఉద్యోగావకాశాలు



మంగళవారం విశాఖ కైలాసపురం ఇనార్బిట్ మాల్‌కు భూమి పూజ చేస్తున్న సిఎం జగన్

# రూ.600 కోట్లతో భారీ మాల్

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆణియుత్యం లాంటి ప్రాజెక్టు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం ఇక్కడ ప్రారంభమవుతుంది. విశాఖ అబివృద్ధికి మరింత దోహదం చేస్తూ విశాఖపట్నంలో ఆణిముత్యంగా నిల్చిపోయే మంచి ప్రాజెక్టుకు శంకుస్థాపనతో శ్రీకారం చుట్టాం 17 ఎరాల స్థలానికిగాను 12-13 ఎకరాల పెద్ద విస్తీర్ణంలో మాల్ రావడం అన్నది కొన్ని చోట్లే ఉంటుంది. ఇదే రహేజా గ్రూపు హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్ను 7-8 ఎకరాల్లోనే కడితే మనం 12-13 ఎకరాల విస్తీర్ణంతో పెద్ద మాల్ను ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నాం ఈ కార్యక్రమాన్ని సాధ్యమయ్యేలా చేసిన నీల్ రహేజాకు సీఈఓ రజనీష్ మహాజన్కు సీఓఓ శ్రావణ్‌కుమార్‌తోపాటు మిగిలిన అందరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నా తరుపున హృదయ పూర్వకకృతజ్ఞతలు మారునున్న విశాఖ రూపురేఖలు ఈ రోజు ఇక్కడ కడుతున్న మాల్ నిర్మాణం ద్వారా విశాఖ మారడమే కాకుండా దక్షిణ భారతదేశంలోనే పెద్ద మాల్ కానుంది రూ.600 కోట్ల పెట్టుబడితో ఇంత పెద్ద విస్తీర్ణంలో మాల్ నిర్మాణం వల్ల 8వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఫేజ్-2లో ఐటీ స్పేస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ 12 నుంచి 13 ఎకరాల్లో మాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన భూమిలో రాబోయే రోజుల్లో రెండు దశ ప్రాజెక్టులో భాగంగా ఇక్కడ రెండున్నర లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేస్ కూడా రాబోతుంది. అంతర్జాతీయ స్థాయిలో ఒకకన్వెన్షన్ సెంటర్ను కూడా నిర్మించనున్నారు. వీటన్నింటి ద్వారా ఇంకా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి, 2.50లక్షల ఎస్ఎఫ్టీతో ఐటీ స్పేస్ రావడం ≫2



# అప్పలపై శ్వేతపత్రం ఏదీ?

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జగన్‌ప్రభుత్వం చేసిన అప్పులకు, తప్పులకు మల్లగుల్లాలు పడుతుందని దీనిపై రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 77 వేల 21 కోట్లు అని తెలుస్తుందన్నారు. గతంలో నేను ఎపి అప్పులు పది లక్షల కోట్లు ఉంటే ఏడు కోట్లు జగన్ ప్రభుత్వంచేసినట్టు చెప్పడం జరిగిందన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలో మాత్రమే లక్షా 77వేలకోట్లు అని నిర్మలా సీతారామన్ చెప్పారు. మరి ప్రభుత్వం ఆస్తులు తనఖా పెట్టి, మద్యం ఆదాయం చూపిఅప్పులు చాలా ఉన్నాయి. ఇవన్నీ కలిపి పదిలక్షల కోట్లు అప్పు ఉందన్న మాటకు ఇప్పటికి కట్టుబడి ఉన్నాను. వీటిని వివరిస్తూ నిర్మలా సీతారామన్‌కు రాతపూర్వకంగా ఇచ్చానని, కోవిడ్ వల్లనలభైవేలకోట్లు అప్ప చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఇతరవనరులద్వారా అదనంగాఅప్పులు చేసారు. రాష్ట్రానికి ఎటువంటిపరిశ్రమలు రాలేదని ≫2

# 10న మహిళలకు సున్నావడ్డీ రుణాలు

### స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీ మేజర్‌పార్ట్ 9శాతానికి తగ్గింపు

### స్త్రీ నిధిపై ఇచ్చే వడ్డీరుణాలు కూడా 9శాతానికి పరిమితం: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపించడం అత్యంత కీలకంశంగా పరిగణించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఆగస్టు10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.ఆయా సంక్షేమ పథకాల కింద రుణాలు తీసుకుని గడువు మీరకుండా వాటిని చెల్లించిన వారి ఆ రోజున సున్నా వడ్డీ మొత్తాలను జమచేస్తామన్నారు. ఆ మేరకు ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. మహిళలకు ఇచ్చే రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఎస్ఎల్బీసీ సమావేశంలో ఇదే అంశంపై పలు మార్లు బ్యాంకులపై ఒత్తిడి తీసుకు వచ్చి స్వయం సహాయసంఘాలకు ఇచ్చే వడ్డీ మేజర్ పార్ట్ 9శాతం వరకు తగ్గించగలిగామన్నారు. ఇప్పుడు స్త్రీ నిధి కింద ఇచ్చే రుణాలపై వడ్డీ కుడా 9శాతానికి పరిమితం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళలంతా వాయిస్ లెస్ వర్గాని చెందిన వారని,వారి తరపున అధికారులే గట్టిగా మాట్లాడాలన్నారు.స్వయ ం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన మహిళా మార్టులు సమర్ధవంతంగా పనిచేస్తున్నట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయన్నారు.స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు జగనన్నతోడు పథకం ప్రయోజనాలు వర్తింపు చేస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన మహిళా మార్టులు సమర్ధవంతంగా పనిచేస్తాయన్నారు.ఇప్పటి వరకు 36 మార్టులు ఏర్పాటు చేసారు.ఇప్పటి వరకు రూ.32.44కోట్లు మహిళా మార్టులు వ్యాపారంచేసారు. రోజు రూ.20.62లక్షల వ్యాపారం జరుగుతుంది. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు నాలుగేళ్ళ పాటు ప్రతిఏటా రూ.18,750లు ఇస్తునా ్నమన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు వరుసగా నాలుగేళ్ళ పాటు ప్రభుత్వం అందిస్తున్నందున ఈ డబ్బును మహిళల ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయడానికి,స్వయం ఉపాధి కల్పనకు ≫2

## రాయపాటి నివాసంలో ఇడి సోదాలు

**అమరావతి, (గుంటూరు లీగల్), ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుకు చెందిన మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు ఇంట్లో మరోసారి సోదాలు జరిగాయి.మంగళవారం ఉదయం నుంచి ఏకకాలంలో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ డైరెక్టర్లుగా ఉన్న మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు, మలినేని సాంబశివరావుతోపాటు ఇతర డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు మొదలయ్యాయి. హైదరాబాద్, గుంటూరులోని ఇళ్లు, కార్యాలయాలు కలుపుకుని మొత్తం 9 ప్రాంతాల్లో అధికారులు ఒకేసారి సోదాలు నిర్వహించారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారుల మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసిననేపథ్యంలో ఈసోదాలు చేపట్టారు. ట్రాన్స్ ట్రాయ్‌కంపెనీపై గతంలోనే ≫2

# 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



### ఆలయాలకు రూ.10లక్షల అభివృద్ధి నిధులు

### డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ


**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షలతో అభివృద్ధి చేస్తామని ఏపీ ఉపముఖ్యమంత్రి(దేవాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిసు ్తందన్నారు.శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు.గదులు కట్టించడానికి దాతల సహకారం తీసు కుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్దితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.:దేవస్థానాల్లో అన్న ప్రసాదం,దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్రస్దాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదా ≫2

## టిటిడి చైర్మన్ పీఠం ఎవరికి?

### ఈసారి రేసులో ఆర్యవైశ్యులు!

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్, పాలక మండలి నియామకం రాష్ట్రంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వచ్చేనెల 12వ తేదీతో ప్రస్తుత చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పదవీకాలం పూర్తి కానుండడంతో కొత్త చైర్మన్ పదవిపై అనేకమంది ఆశలు పెట్టుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టిటిడికి చైర్మన్ లేదా పాలకమండలి సభ్యులుగా పనిచేయడమే గొప్పవరంగా భావిస్తారు. ఏ పార్టీ అధికారంలోఉన్నా ఈ పదవులకు విశేషమైన పోటీ ఉంటుంది. ఆధ్యాత్మిక ≫2

## చంద్రయాన్-3 ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం




2లో



మంగళవారం రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

# 2024లో అధికారం రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం

### రాయలసీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే: చంద్రబాబు

**నందికొట్కూరు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ వచ్చిన సైకో పాలనలో రాష్ట్ర సర్వనాశనం అయిందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు అన్నారు. మంగళవారం రాయలసీమలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించేందుకు వచ్చారు. మధ్యాహ్నం 1 గంటకు నందికొ ట్కూరుకు చేరుకున్న చంద్రబాబు ఆర్టీసీ బస్టాండు నుండి పటేల్ సెంటర్ వరకు అశేషజనం మధ్య రోడ్‌షో నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమకు సాగునీరు, త్రాగునీరు సమస్య లేకుండా చేసి జాతికి అంకితం చేశానని, బానకచెర్ల సాగునీటికి త్రాగునీరుకు గేట్‌వే లాంటిదన్నారు. 83లో యన్.టి.ఆర్. కృష్ణానది శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఎస్.ఆర్.బి.సి. తెచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేశారని, సీమకు నీళ్ళు ఇస్తేనే మద్రాసు నీరు ఇస్తామని తేల్చిచెప్పిన వ్యక్తి ఎన్.టి.ఆర్.అని, గాలేరు, నగరి వరకు నీరు ఇవ్వాలని ఆయన తెలిపారన్నారు. రాష్ట్రంలో 69 నదులు ఉన్నాయని వెయ్యి టియంసిలనీటిని నిలబెట్టి మూడువేల టి.యం.సి.లతో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని రూ.15,800 కోట్లు అప్పట్లో కేటాయించామన్నారు. 68వేల కోట్లు ఖర్చుపెట్టామని, వై.యస్.ఆర్.సి.పి.కేవలం రూ.22వేల కోట్లు ఖర్చుపెట్టిందన్నారు, రాయలసీమకు అన్యాయం చేసిన సి.యం.జగన్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.10లక్షల కోట్లు అప్పు చేసి అవినీతికి పాల్పడ్డాడని, కర్నూలు నుండిపాతపట్నం వరకు 2500కి.మీ మీ బాధ్యతను తెలియజేసేందుకు వచ్చానని ≫2



మంగళవారం లిఫ్ట్ఇరిగేషన్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు

## ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన చంద్రబాబు

**నందికొట్కూరు,ఆగష్టు 1,ప్రభాతవార్త:** జిల్లాలో ప్రాజెక్టుల సంధర్శనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సంధర్శించారు. నందికొట్కూరులో బహిరంగ సభ అనంతరం ఆయన ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన బానకచెర్లహెడ్‌లెగ్యులేటర్‌కు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేనిఉమ, భూమా అఃలప్రియ, కె.ఇ.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, జయనాగేశ్వరెడ్డి, మీనాక్షినాయుడు, బీసి. జనార్ధనరెడ్డి, కోట్ల సుజాతమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లె రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో చట్టాలున్నాయా?

≫తోనే ఈ ఘర్షణలు ప్రారంభం అయిన మేనెలనుంచి జులై చివరివరకూ కూడా మణిపూర్‌లో చట్టాలు అమలుకావడంలేదని తెలుస్తోందని, అధికార యంత్రాంగం పూర్తిగా అధ్వాన్నంగా వ్యవహరించిందని మందలించింది.ఏడవతేదీ జరిగే విచారణకు మణిపూర్ పోలీస్ డిజిపి కూడా హాజరుకావాలని బెంచ్ ఆదేశించింది. ఇక కార్‌వాష్ కంపెనీలో ఇద్దరు మహిళల రేప్‌పై తుషార్‌మెహతా మాట్లాడుతూ 37మంది సాక్షులను విచారించారని, 14 మంది కార్‌వాష్ ఉద్యోగులను కూడా విచారించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా విచారణపూర్తి అయ్యేంతవరకూ సిబిఐ తన వాంగ్మూలాన్ని నమోదుచేయవద్దని సుప్రీం కోర్టు బెంచ్ ఆదేశించింది. ఇద్దరు గిరిజనయువతులనుంచి వాంగ్మూలాలు సేకరించవద్దని ఆదేశించింది. తుషార్ మెహతా మాట్లాడుతూ ఈకేసులో సిబిఐ సాక్ష్యాలు నమోదుచేయకపోతే మాజీ మంత్రి కపిల్ సిబాల్ వెంటనే తాము డ్యూటీ సక్రమంగా చేయడంలేదని ఆరోపిస్తారని ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు జారీచేస్తూ సిబిఐ సుప్రీం బెంచ్ విచారణపూర్తి అయ్యేంతవరకూ వాంగ్మూలాలు నమోదుచేయవద్దని స్పష్టంచేసారు. సిబిఐ మంగళవారం బాధితమహిళలు ఇద్దరినుంచి వాంగ్మూలాలు నమోదుచేసేందుకు వెళ్లడంతో వారి తరపు న్యాయవాది నిజాముద్దీన్‌పాషా సుప్రీంబెంచ్ విచారణలో ప్రస్తావించారు.

## అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

≫యశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారుదేవాలయాల్లో టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేస్తా మన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు.ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు,అన్న ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లుకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు.డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్‌వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విపక్షనేత చంద్రబాబు అసత్యాలతో జనాన్ని నమ్మించాలను కుంటున్నారన్నారు.ఆయన రాష్ట్రం నిలువెత్తు అప్పుల్లో ఉందని ప్రచారం చేసారన్నారు.ఆయన చెప్పిందంతా అబద్దమని పార్లమెంటులో ఏపీ ప్రభుత్వం అప్పులు గురించి నివేదిక ద్వారా ఆర్ధికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారన్నారు.ఈ కార్యక్రమం తరువాత కొట్టు సత్యనారాయణ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణను చేసారు.

# రూ.600 కోట్లతో భారీ మాల్

≫వల్ల మరో 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు కూడా రానున్నాయి. ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి నిలబెట్టే కార్యక్రమాలు ఇంతకు ముందు వచ్చినప్పుడు ఆదానీ గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డేటా పార్కు ఐటీ స్పేస్కు శంకుస్థాపన చేసుకున్నాం అదేరోజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులకు కూడా శంకుస్థాపన చేశాం. అంతకన్నా ముందు శ్రీకాకుళంలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే విధంగా మూలపేటలో పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం ఇవన్నీ ఉత్తరాంధ్ర అభివృద్ధి రూపురేఖలను మార్చే గొప్ప అడుగులు ఇనార్బిట్ మాల్ కూడా అలాంటిదే. అదేవిధంగా హిందూపుర్లో కూడా 350ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ సంబంధించిన పార్కు రాబోతుంది. దానివల్ల మరో 15వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మీ అందరి ద్వారా రహేజా గ్రూపు అధ్యక్షుడు నీల్కు చెప్తున్నాను మేము మీకు ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటాం కేవలం ఒక్క ఫోన్కాల్ దూరంలోనే మీకు అందుబాటులో ఉంటాం. తదుపరి ఏయూలో 130 రూ. కోట్లతో హై అండ్ ఇంక్యుబేషన్ సెంటర్తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేస్తున్నాం ఇవన్నీ రాబోయే రోజుల్లో విశాఖ అభివృద్ధికి దోహదపడతాయి అని ముఖ్యమంత్రి ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్‌బాబు, గుడివాడ అమర్నాధ్, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షులు జె సుభద్ర, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, శాసనసభ్యులు అదీప్ రాజు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉమాశంకర్ గణేష్, భాగ్యలక్ష్మి, రెడ్డి శాంతి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

## సున్నావడ్డీ రుణాలు

≫ వినియోగించేలా ప్రత్యేక రుణాలు ఇప్పించి ఆ డబ్బును చేయూత డబ్బుతో జోడించి వారిలో స్వయం ఉపాధి పెంపొందించే మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు.అధికారులు సమగ్ర పర్యవేక్షణ ద్వారానే ఇది సమర్థవంతంగా అమలవుతుందన్నారు. పేదరిక నిర్మూలన కింద గత నెలలో 62,99,393 నెలవారి పెన్షన్లు కోసం విడుదల చేసిన మొత్తం రూ.1735.36కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద మూడేళ్ళలో ఇప్పటి వరకు మొత్తం రూ.19,178,.17కోట్లు,వైఎస్సాఆర్ సున్నా వడ్డీ కింద రూ.4,969.05 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద మూడేళ్ళలో రూ.14,129.11 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 13లక్షల మందికి జీవనోపాధి కల్పన లభించిందన్నారు.జాతీయ ఉపాధి పథకంలో ఈ ఏడాది లక్ష్యం 24కోట్లు పనిదినాలుగా ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో జూలై నాటికి 19.90 కోట్లు పనిదినాలు పూర్తి చేసినట్లు తెలిపారు.జాతీయ స్థాయిలో రాష్ట్రం ఉత్తమ పనితీరు కనపరిచింది. మొత్తంగా రూ.9600కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఇందులో వేతనాలు కింద చేయనున్న ఖర్చు రూ.3840కోట్లుగా నిర్ణయించారు. చేయూత కింద స్వయం ఉపాధి కార్యక్రమానికి అనుసంధానం చేస్తే ఆ మహిళకు పూర్తి స్థాయిలో మేలు జరుగుతుందన్నారు.

## చంద్రయాన్-3 ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం
### చంద్రుని వైపు వడివడిగా...

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 1 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు వడివడిగా దూసుకెళ్తోంది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించిన 6వ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. భూకక్ష్యను వీడి ఈ ఉపగ్రహం చంద్రుని వైపు పయనిస్తోంది. మరో ఐదురోజుల్లో చంద్ర కక్ష్యను చేరి చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తుంది. అనంతరం ఈ నెల 23న చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత క్లిష్టమైన రైజింగ్ ఆపరేషన్ నిర్వహించి ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చంద్రయాన్-3ని ప్రవేశపెట్టారు. ఈ నెల 5న లూనార్ ఆర్బిట్ ఇన్‌సర్షన్ (ఎల్ఓఐ) ఆపరేషన్ నిర్వహిస్తారు. అది విజయవంతమైతే చంద్ర కక్ష్యలోకి చంద్రయాన్-3 ప్రవేశిస్తుంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ సెంటర్ నుంచి మంగళవారం తెల్లవారుజామున చంద్రయాన్-3ని శాస్త్రవేత్తలు అనుకున్న లక్ష్యం వైపు నడిపించడంలో సక్సెస్ అయ్యారు.



నరసాపురం వద్ద గోదావరి ఉధృతికి మునిగిన చేలు

## మహానదిగా మారిన మాగాణీలు

**నరసాపురం - ప్రభాతవార్త :** విజ్జేశ్వరం వద్ద వరద ఉధృతి తగ్గడంతో వశిష్ట, వైనతేయ, గౌతమిల వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు, ఆచంట, పెరవలి మండలాల్లో గోదావరి పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల్లో చేలు ముంపు బారినపడ్డాయి. నరసాపురం వద్ద చినమామిడిపల్లి, మాధవాయపాలెం, నవరసపురం, కలగంపూడి, సరిపల్లి, కాజ, బాడవ ప్రాంతాల్లోని వరి మాగాణీలు పూర్తిగా మునిగి మహానదిలా కనబడుతున్నాయి. పలుచోట్ల వరి ఆకుమడులు మునిపోయాయి. నరసాపురం వద్ద సఃనేటిపల్లి వెళ్లే రేవులో పంటు రాకపోకలు గత ఆరు రోజులుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. కుడిగట్టు పొడవునా వరద ఉధృతికి పలు గ్రామాలు ముంపులోనేవున్నాయి. కనకాయలంక, మర్రిలంక, అయోధ్యలంక, పుచ్చలంకల్లో వరద నీటి ఉధృతికి ఇంకా పునరావాస కేంద్రాల్లోనేవున్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం

≫ వైకాపాను శాశ్వతంగా భూస్తాపితం చేసేందుకు సిద్దం కావాలన్నారు. నాలుగునర్ర ఏళ్ళు గడిచి పోయి ఆరు నెలలు మాత్రమే మిగిలాయని హామి ఇచ్చిన జాబ్ క్యాలెండర్, డియస్సీ, ఉద్యోగవకాశాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఉన్న రాజధానిని ధ్వంసం చేసి మూడు రాజధానులు, కర్నూలులో న్యాయ రాజధాని కడతానని మోసం చేశాడని, ఎక్కడ కూడా గంప మన్ను వేయలేదు కాని రాజధానులు కడుతాడంట ఈ సైకో అని ఆయన విమర్శించారు. విద్యుత్ చార్జీలు 8సార్లు పెంచాడని గతంలో నేను మిగులు విధ్యుత్‌తో చార్జీలు పెంచకుండా చేశామని, తిరిగి అధికారం చేపట్టగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామన్నారు. సైకో పాలనలో పరిశ్రమలు పారిపోయాయని, విమానాశ్రమం నేను నిర్మించి ప్రారంభిస్తే మరల బటన్ నొక్కాడని ఎద్దేవ చేశారు. మద్యం అమ్మకాలలో బ్రాండులేకుండా అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, బటన్ నొక్కుడులో ప్రజలకు రూ.10లు పడితే తాడెపల్లి క్యాంపులో రూ.100లు పడుతాయన్నారు. తాము అధికారం చేపట్టగానే సూపర్-6 పథకాలు 3వంట సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సుప ప్రయాణం, బిసి చట్టం, అమ్మకు వందనం, విద్యార్థులకు 1500లు, 20 లక్షల ఉద్యోగాలు ఖచ్చితంగా ఖచ్చితంగా చేస్తామని ఆయన చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేనిఉమ, మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, మీనాక్షినాయుడు, జయనాగేశ్వర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కె.ఇ.ప్రభాకర్, కోట్ల సుజాతమ్మ, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెలరాజశేఖర్, గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయపాటి నివాసంలో ఇడి సోదాలు

≫ సిబిఐ కేసు నమోదు చేయగా, ప్రస్తుతం జూబ్లీహిల్స్ రోడ్ నెం 27లో ఉన్న రాయపాటి సాంబశివరావు ఇంట్లో ఈడీ సోదాలు చేపట్టారు..దాదాపు 13 బ్యాంకుల నుంచి 9వేల కోట్లకు పైగా రుణాలను ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ తీసుకుంది.. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించినట్టు సిబిఐ కేసు నమోదు చేసింది.. ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి చెందిన అయినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:01/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 494837
2nd Prize Rs.7000/- 85623
3rd Prize Rs.3500/-
21847 35911 51244 59451 69805
70767 86601 88021 89528 92813
4th Prize Rs.200/-
0482 0564 1216 3882 4368 4526 4624
6272 7858 8881
5th Prize Rs.100/-
1055 2156 2703 4945 5552 5697 7310
7648 7966 8878
6th Prize Rs.50/-
0006 1575 3880 5338 6358 7459 9243
0033 2199 4199 5453 6447 7475 9309
0082 2331 4269 5475 6469 7783 9391
0109 2493 4438 5484 6494 8077 9477
0136 2640 4460 5507 6515 8284 9485
0154 2647 4699 5542 6590 8332 9546
0184 2809 4861 5584 6718 8566 9784
0368 2814 4887 5600 6843 8570 9813
0625 2929 4974 5775 6939 8660 9874
0666 2974 5064 5803 6983 8703 9994
0817 3262 5119 5838 7017 9145
0962 3285 5235 5891 7082 9150
1175 3302 5276 5892 7084 9165
1237 3306 5282 6029 7138 9176
1389 3739 5307 6291 7388 9208

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 853496
2nd Prize Rs.7000/- 62083
3rd Prize Rs.3500/-
00414 01044 42505 48400 54335
62288 71865 82072 82513 95593
4th Prize Rs.200/-
0132 0440 0911 0969 1481 3118 4322
7906 8245 9904
5th Prize Rs.100/-
0616 0723 1036 2332 2616 2737 3833
6474 8687 9614
6th Prize Rs.50/-
0144 1699 3123 4326 5951 7348 8480
0328 1834 3206 4428 5995 7400 8903
0369 1840 3263 4724 6058 7514 9010
0479 1977 3299 4853 6371 7678 9030
0492 2204 3385 4872 6416 7769 9268
0619 2229 3487 5245 6543 7861 9393
0645 2324 3509 5257 6547 7908 9582
0775 2358 3652 5397 6619 7980 9674
1163 2422 3749 5401 6688 8005 9730
1335 2661 3770 5450 6740 8024 9982
1367 2664 3793 5659 6827 8040
1452 2941 3798 5694 6848 8045
1539 2955 3894 5786 6945 8241
1577 2963 4117 5858 7064 8311
1681 3099 4239 5904 7209 8473

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:01/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 349715
2nd Prize Rs.7000/- 58504
3rd Prize Rs.3500/-
22512 32609 41042 41328 43347
54617 57410 70383 98995 99421
4th Prize Rs.200/-
2823 3225 3358 4350 5861 7007 7261
7658 7783 9949
5th Prize Rs.100/-
0197 0629 1848 2975 3121 5599 5740
6770 7278 7819
6th Prize Rs.50/-
0100 1549 3181 4581 6094 7376 9086
0167 1568 3254 4758 6397 7399 9092
0225 1591 3295 4941 6443 7407 9125
0420 1781 3489 5065 6531 7479 9227
0558 1970 3569 5160 6674 7599 9285
0687 2061 3649 5195 6709 7643 9430
0719 2096 3803 5245 6747 7771 9448
0778 2212 3876 5270 6841 8115 9530
0863 2323 3912 5309 6926 8122 9632
1046 2353 3956 5464 6980 8239 9738
1207 2423 4311 5531 7029 8359
1351 2466 4321 5838 7053 8475
1406 2570 4416 5946 7096 8647
1517 2780 4475 5990 7220 8779
1535 3035 4497 6068 7267 8953

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 546928
2nd Prize Rs.7000/- 35449
3rd Prize Rs.3500/-
05694 12755 20905 70138 70542
85227 85983 86064 88602 97664
4th Prize Rs.200/-
0378 1007 3065 4126 5858 6334 6877
7447 8474 8629
5th Prize Rs.100/-
0051 2633 2646 5240 6099 6525 7493
8384 9317 9839
6th Prize Rs.50/-
0284 1793 2778 4204 5682 7341 8900
0438 1827 2850 4515 5703 7475 9093
0491 1950 3084 4566 5907 7487 9139
0566 2048 3271 4592 6065 7556 9165
0608 2120 3324 4640 6226 7563 9271
0654 2269 3426 4821 6231 7565 9284
0660 2305 3444 4947 6396 7654 9357
0799 2345 3561 5014 6492 7706 9405
1022 2409 3631 5035 6526 8039 9582
1030 2431 3817 5264 6552 8202 9766
1366 2477 3860 5290 6681 8450
1417 2507 4039 5362 6913 8548
1560 2595 4061 5369 7093 8584
1699 2649 4169 5379 7200 8672
1765 2711 4195 5506 7268 8700

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 167854
2nd Prize Rs.7000/- 28229
3rd Prize Rs.3500/-
02967 11321 32962 43611 56904
58142 62549 69377 77135 80313
4th Prize Rs.200/-
0342 2521 3882 6197 7634 7954 9485
9689 9789 9861
5th Prize Rs.100/-
0442 2480 3079 3903 3978 5700 6114
7669 8685 9797
6th Prize Rs.50/-
0005 1642 3150 4616 5956 7095 8781
0147 1672 3291 4752 6017 7584 9146
0243 1717 3435 4782 6043 7603 9309
0347 1815 3527 4899 6100 7733 9337
0458 1938 3583 5074 6112 7856 9465
0498 2124 3664 5085 6183 7865 9509
0681 2139 3755 5114 6398 8073 9595
0719 2331 3797 5191 6809 8290 9623
0779 2378 3802 5309 6815 8307 9668
0789 2487 3837 5397 6869 8331 9952
1220 2522 3988 5689 6881 8355
1273 2548 4054 5729 6920 8517
1288 2620 4068 5770 6957 8589
1296 2769 4331 5902 6985 8601
1641 2853 4512 5905 7087 8725

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 859549
2nd Prize Rs.7000/- 30257
3rd Prize Rs.3500/-
01418 11143 30743 61065 61766
64369 69708 77881 81082 92121
4th Prize Rs.200/-
2392 2907 3245 3338 3730 5989 6721
7081 9915 9945
5th Prize Rs.100/-
0526 1898 2827 3329 4082 4636 5800
6009 7598 9649
6th Prize Rs.50/-
0014 1210 2720 4453 5855 7895 9250
0099 1237 2749 4490 6055 7905 9296
0139 1295 3239 4538 6107 7930 9299
0329 1377 3402 4554 6228 7960 9385
0416 1656 3418 4690 6238 7996 9599
0594 2153 3432 4694 6363 8034 9610
0753 2171 3564 4712 6499 8040 9750
0787 2281 3592 4891 6525 8433 9833
0830 2344 3815 4950 6981 8468 9846
0882 2431 3827 4951 6996 8505 9884
0941 2464 3882 4995 7055 8745
1024 2466 4058 5039 7125 8756
1044 2471 4071 5130 7387 8842
1142 2540 4251 5677 7551 9189
1161 2631 4366 5772 7888 9204

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 578110
2nd Prize Rs.7000/- 73861
3rd Prize Rs.3500/-
13435 13806 14649 15082 27976
29991 40325 50931 73544 84342
4th Prize Rs.200/-
4484 4684 6866 7134 7212 7857 8219
8492 9117 9863
5th Prize Rs.100/-
1271 1818 2216 2782 3895 5280 8156
8290 9395 9791
6th Prize Rs.50/-
0132 1307 3318 5365 6724 7890 9199
0156 1411 3463 5392 6777 7987 9213
0330 1531 3629 5408 6863 7988 9319
0449 1697 3711 5448 6868 8183 9322
0603 1737 3766 5469 6910 8255 9429
0728 2097 3953 5574 6937 8312 9487
0745 2180 4018 5640 6970 8502 9556
0763 2271 4080 5655 7080 8721 9641
0801 2284 4114 5735 7101 8735 9729
0843 2295 4139 6027 7330 8859 9903
1055 2615 4455 6196 7367 8862
1100 2661 4914 6311 7520 8865
1153 2900 5259 6346 7603 8891
1167 2946 5269 6536 7721 9028
1177 3118 5301 6596 7835 9196

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 126483
2nd Prize Rs.7000/- 07729
3rd Prize Rs.3500/-
07617 13307 18600 32550 69839
73939 77296 81343 98942 99989
4th Prize Rs.200/-
0094 1099 2675 3324 5105 5240 7215
7835 8599 9429
5th Prize Rs.100/-
0925 1653 2439 3529 4403 5161 7115
7494 8717 9921
6th Prize Rs.50/-
0269 1935 3798 5070 7134 8157 9275
0318 2285 3851 5074 7147 8173 9390
0346 2292 4015 5469 7256 8199 9584
0489 2447 4068 5479 7292 8355 9614
0578 2471 4149 5484 7424 8393 9646
0723 2608 4242 5746 7463 8494 9718
0994 2616 4398 6063 7540 8653 9723
0997 2923 4454 6087 7565 8713 9813
1268 3298 4765 6193 7866 8727 9893
1408 3371 4868 6463 7906 8792 9944
1416 3439 4916 6652 7915 8855
1514 3448 4928 6666 7941 8914
1515 3518 4958 6715 8028 9054
1722 3618 4972 7032 8131 9187
1897 3671 5006 7083 8147 9227

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:01/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 622277
2nd Prize Rs.7000/- 32673
3rd Prize Rs.3500/-
03803 24434 35790 40001 61404
77457 82247 86220 88972 94290
4th Prize Rs.200/-
0478 1400 1667 2180 2776 3659 6627
7792 8677 9982
5th Prize Rs.100/-
0605 1403 1925 2512 3140 4027 5816
6266 6988 8204
6th Prize Rs.50/-
0080 1678 3455 4730 5964 7573 8715
0484 1679 3531 4848 6002 7629 8875
0728 1815 3559 4885 6128 7651 9088
0780 1855 3665 4914 6201 7681 9229
0880 2061 3938 4987 6208 7726 9487
0947 2102 3994 5013 6280 7782 9539
1060 2181 4170 5123 6304 7815 9547
1167 2205 4175 5138 6388 7899 9582
1311 2215 4250 5246 6430 7909 9713
1317 2376 4291 5287 6694 7940 9887
1360 2398 4467 5462 6973 7995
1376 2489 4560 5543 7016 8203
1574 2582 4570 5695 7103 8257
1612 2754 4663 5774 7426 8644
1656 2830 4678 5931 7547 8697

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 176362
2nd Prize Rs.7000/- 65146
3rd Prize Rs.3500/-
04051 14983 17462 23830 35180
36301 57295 62754 81746 93004
4th Prize Rs.200/-
1191 1785 2433 2443 2588 3639 6990
7498 8086 9479
5th Prize Rs.100/-
0125 0676 1582 1737 3570 3623 4024
4092 6162 6693
6th Prize Rs.50/-
0028 1123 3145 4657 6325 7623 8782
0036 1349 3169 4902 6540 7683 8788
0082 1407 3217 5136 6619 7901 9304
0085 1432 3257 5321 6623 7947 9480
0216 1657 3714 5472 6713 7949 9493
0229 1739 3791 5538 7002 8128 9588
0242 2361 3837 5630 7055 8180 9733
0260 2462 3841 5704 7062 8198 9855
0305 2676 4048 5773 7101 8245 9916
0408 2845 4249 5870 7106 8419 9952
0428 2918 4315 5890 7173 8465
0498 2920 4406 6000 7292 8555
0518 2968 4552 6055 7428 8570
0875 3015 4565 6132 7444 8655
1118 3108 4643 6180 7454 8739

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:01/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 262325
2nd Prize Rs.7000/- 49954
3rd Prize Rs.3500/-
16335 27188 38533 38939 49360
51460 62943 73924 84621 95731
4th Prize Rs.200/-
0117 0831 1204 3071 4058 4122 6081
6715 7367 8276
5th Prize Rs.100/-
0223 1527 2822 2969 3075 3314 4675
5177 7999 8815
6th Prize Rs.50/-
0107 1217 3076 4558 6056 7665 8943
0257 1316 3121 4671 6168 7723 9102
0279 1507 3171 4723 6289 7835 9175
0422 1534 3279 4835 6500 8074 9241
0479 1560 3355 4884 6721 8199 9322
0631 1779 3555 5026 6749 8322 9477
0639 1793 3610 5192 6783 8375 9507
0669 1838 3700 5251 7115 8376 9558
0676 2216 3802 5358 7139 8416 9830
0859 2432 3884 5533 7357 8517 9857
0919 2482 3943 5574 7393 8686
0938 2486 4119 5603 7463 8762
1086 2591 4140 5769 7519 8811
1092 2639 4276 5791 7533 8828
1212 2675 4324 5988 7651 8918

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 315227
2nd Prize Rs.7000/- 37836
3rd Prize Rs.3500/-
15819 26670 37270 48275 48524
59264 61391 72354 83747 94493
4th Prize Rs.200/-
0209 0271 0734 2234 4812 5312 6528
6847 8343 9068
5th Prize Rs.100/-
0354 1524 4647 4773 5451 6705 6975
8454 8743 9121
6th Prize Rs.50/-
0064 1277 2812 4362 6232 7285 8857
0171 1544 3219 4417 6303 7329 8874
0206 1616 3228 4552 6327 7424 9150
0233 1620 3245 4614 6358 7507 9211
0278 1774 3445 4701 6373 7715 9399
0473 1958 3521 4835 6438 7749 9602
0477 2008 3603 4836 6456 7787 9645
0481 2060 3605 5387 6467 8015 9668
0596 2196 3633 5696 6539 8046 9695
0722 2309 4005 5719 6661 8059 9839
0814 2369 4082 5785 6689 8219
0908 2398 4092 5826 6857 8255
1045 2495 4211 5875 6895 8292
1093 2636 4223 5911 7005 8538
1275 2782 4278 6065 7063 8615

# తెలంగాణ విద్యుత్ బకాయిలను వసూలు చేస్తాం
### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన 6 వేల కోట్లకుపైగా విద్యుత్ బకాయిలను తెలంగాణ నుంచి వసూలు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ప్రకటించారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సరఫరాచేసి విద్యుత్ చార్జీల కింద ఆరువేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణ ప్రభుత్వం బకాయిపడింది. ఎపికి బకాయిలు చెల్లించకుండా తెలగాణ ప్రభుత్వం ఏళ్ళ తరబడి జాప్యం చేస్తూ వస్తుంది. విద్యుత్ చార్జీల బకాయిలు చెల్లించేలా చూడాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తుల మేరకు కేంద్ర ప్రభుత్వం పలు దఫాలు తెలంగాణ ప్రభుత్వంతో జరిపిన చర్యలు ఫలప్రదం కాలేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వాటాకింద విడుదలచేసే కేంద్ర పన్నుల నుంచి మినహాయించి తమకు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర విద్యుత్, ఆర్థిక శాఖలు పరిగణలోకి తీసుకున్నాయా... తీసుకుంటే ఈ బకాయిల చెల్లింపు ఎప్పటిలోగా జరుగుతుందని మంగళవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌ను విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి జవాబిస్తు రాష్ట్ర విభజన అనంతరం విద్యుత్ ఉత్పత్తికేంద్రాలు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పరిదిలోకి వెళ్ళాయి.

ఫలితంగా కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొంది. పునర్విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా ఎపిని ఆదేశించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిన విద్యుత్ నిమిత్తం కొంతకాలం సక్రమంగానే చార్జిలను చెల్లించిన తెలంగాణ ప్రభుత్వం తదనంతరంచెల్లింపులను నిలిపివేసింది.

ఫలితంగా తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్‌చార్జిల బకాయిల 6 వేలకోట్లకుపైగా పేరుకుపోయాయి. బకాయిల చెల్లింపుపై కేంద్రప్రభుత్వం ఉభయ రాష్ట్రాల అధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. కేంద్ర ఆధాశాల మేరకే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా చేసినందున తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన భాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని మంత్రి చెప్పారు. ఒక రాష్ట్రం బకాయిలు చెల్లించకుండా మొండికేసిన సందర్భంలో బకాయి చెల్లింపుకోసం కేంద్రం అనుసరించాల్సిన విధి విధానాలపై న్యాయమంత్రిత్వ శాఖతోను, ఆర్థిక మంత్రిత్వశాఖతోను చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర పన్నులలో వాటాకింద తెలంగాణకు ఇచ్చే నిధుల నుంచి ఈ బకాయిల మొత్తాన్ని మినహాయించాల్సిందిగా రిజర్వుబ్యాంకును కోరే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆర్‌కె.సింగ్ తెలిపారు.

# టిటిడి చైర్మన్ పీఠం ఎవరికి?

≫ భావజాలం ఉన్న నేతలు ఒక్కసారి టిటిడి చైర్మన్‌గా చేస్తే జన్మధన్యంగా భావిస్తారు. సాధారణంగా రెండేళ్ల కాలానికి చైర్మన్‌ను నియమించడం రివాజు. అలాంటిది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన బాబాయ్ అయిన వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఈ పదవికి చాలామంది ఆశావహులు ఉన్నప్పటికీ వారందర్నీ కాదని రెండోసారి కూడా సుబ్బారెడ్డికే పదవి కట్టబెట్టడం అనేకమందికి మింగుడుపడలేదు. అయితే ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్థానంలో గత ఏడాది వైవీ సుబ్బారెడ్డిని నియమించినప్పటి నుంచి సుబ్బారెడ్డి చైర్మన్ గిరి మారుస్తారనే ప్రచారం నడుస్తూనే ఉంది. కానీ రెండోసారి పూర్తికాలం వైవీనే కొనసాగించాలని జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించుకోవడంతో ఆ ప్రచారం నిజం కాదని తేలిపోయింది. ప్రభుత్వ పదవీ కాలం ఇంకో 9నెలలే ఉన్నందున సుబ్బారెడ్డినే కొనసాగిస్తారని ఆయన సన్నిహితులు కొందరు చెబుతున్నప్పటికీ, సాంకేతికంగా రెండుసార్లు మించి వరుసగా కొనసాగడానికి నిబంధనలు అంగీకరించవని మరో వాదన కూడా నడుస్తోంది. ఇంకోవైపు సుబ్బారెడ్డి తన చైర్మన్ పదవి కొనసాగింపు గురించి అంత పట్టుపట్టడంలేదు. ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టడానికి టిటిడి చైర్మన్‌గా తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నట్టు సన్నిహితులతో చెబుతున్నారు. అయితే ఈసారి ఒంగోలు ఎంపీ టికెట్ తన కుమారుడికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారని అంటున్నారు. ఆగస్టు 12వ తేదీతో రెండో టర్మ్ గడువు కూడా పూర్తి కానుండడంతో కొత్త నియామకంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాల్సి వచ్చింది. బీసీలను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి కొత్త చైర్మన్‌గా తనకు ఎంతో నమ్మకస్తుడైన బీసీ వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తిని ఎంపిక చేస్తారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే మొదటి నాలుగేళ్ల సొంత మనిషికి పదవి కట్టబెట్టి ఆఖర్లో 9 నెలల కాలానికి బీసీని నియమిస్తే ఆ వర్గాలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్టవుతుందని ఆయన ఆలోచనలో పడినట్టు సమాచారం. ఇలాంటి సమయంలో ఆధ్యాత్మికతకు భక్తిశ్రద్ధలతో కట్టుబడి ఉండే ఆర్యవైశ్యులు ఈసారి చైర్మన్ పదవి తమకు ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగుదేశంప్రభుత్వంలో ఈ వర్గానికి చెందిన శిద్ధా రాఘవరావు అయిదేళ్ళు మంత్రిగా కొనసాగారు. వైసీపీ మొదటి రెండున్నరేళ్ల వెల్లంపల్లి శ్రీనివాస్‌కు అవకాశమిచ్చినప్పటికీ, ప్రస్తుత కేబినెట్‌లో ఆ సామాజిక వర్గానికి చోటు దక్కని కారణంగా టిటిడి చైర్మన్ పదవి తమ వర్గానికి కేటాయించాలని అడుగుతున్నారు.అలాగే టిటిడి మాజీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి సభ్యుడు,చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కూడా చైర్మన్ పదవికి తమ పేర్లను కూడా పరిశీలనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. అయితే మూడోసారి కూడా రెడ్డిసామాజిక వర్గానికి చైర్మన్‌పదవి కట్టబెట్టే అవకాశాలు తక్కువనిపార్టీవర్గాలు భావిస్తున్నాయి.

## అప్పులపై శ్వేతపత్రం ఏదీ?

≫పదిహేను లక్షల కోట్ల ఆదాయం ఆర్‌బిఐకి ఎలా చూపించారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని పురందేశ్వరి డిమాండ్‌చేసారు. ఈవిధంగా చాలా అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులుపై శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయడం లేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

### వారం - వర్జ్యం

2-8-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుష్యమి
పాడ్యమి రా.10-07; శ్రవణం ము.03-17
వర్జ్యం రా.07-00 ల 08-29
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మిథునం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం పొందుతారు.

**సింహం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సామాన్య ధన లాభం.

**ధనస్సు:** రుణాలు తీరుస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. వృత్తి కళాకారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఏడుకొండలవాని ఖజానా గలగల!

**పి.పద్మనాభమ్/తిరుమల**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెందడమేకాదు...అందుకు తగ్గట్లు కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డుస్థాయిలో నమోదవుతోంది. ఈ ఏడాది 2023 జనవరి నెలనుండి వరుసగా వందకోట్ల రూపాయలుపైగానే ఆదాయం చేకూరుతుండటంతో గత ఏడునెలల హుండీ ఆదాయం రికార్డుస్థాయిలో 826.9 కోట్ల రూపాయలు వెంకన్న ఖజానాకు చేరాయి. తాజాగా జులైనెలలో హుండీ ఆదాయం 129కోట్లు రూపాయలు చేకూరాయి. దీంతో వడ్డీకాసుల వెంకన్నకు వరుసగా 2023 జనవరి నెలనుండి పరిశీలిస్తే 123.07కోట్లు, ఫిబ్రవరినెలలో 114.29కోట్లు, మార్చిలో 120.29కోట్లు, ఏప్రిల్‌నెలలో 114.12కోట్లు, మేనెలలో 109.99కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 116.14కోట్లు రూపాయలు ఆదాయం రికార్డుస్థాయిలో చేకూరింది. జులైనెలలో 129 కోట్లు రూపాయలు లభించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో టిటిడి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో 4,411 కోట్ల రూపాయలతో పద్దును ఆమోదించారు. ఇందులో హుండీ కానుకల ద్వారానే 1,591కోట్లు రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనా వేశారు. 2023-24 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత మార్చినెల నుండి జులై వరకు ఐదునెలల హుండీ ఆదాయం గమనిస్తే 589.54కోట్లు రూపాయలు చేకూరడం రికార్డులను అధిగమించింది. గత ఏడాది 2022వ సంవత్సరంలో టిటిడి వార్షిక బడ్జెట్ తరువాత నాలుగునెలల్లో రూ.508.86 కోట్లు హుండీ ఆదాయం లభించింది. 2022 మార్చినెలలో హుండీ ఆదాయం 128కోట్లు రూపాయలు లభించగా, ఏప్రిల్‌లో 127.05కోట్లు , మేనెలలో 130.5కోట్లు రూపాయలు ,జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు ,జులై నెలకు 139.45కోట్లు లభించింది. ఈ ఏడాది దేవదేవుడు ఏడుకొండలస్వామికి మరోనెలన్నరరోజుల్లో మొదలుకానున్న తిరుమలేశుని రెండు బ్రహ్మోత్సవాల మాసాల్లోనూ హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు టిటిడి వర్గాలు అంచనా . బడ్జెట్ అంచనాలకు తగ్గట్లు భక్తుల కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డు స్థాయిలోనే లభిస్తోంది.



**ఏడునెలల్లో రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం రూ.826.9కోట్లు**

**భక్తుల కానుకలద్వారానే ఆదాయం:** దేశవిదేశాల్లోఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరునికి ముడుపుకట్టి సమర్పించుకునే హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాని ఆదాయం గణనీయంగా రెట్టింపవుతుంది. టిటిడి ఉద్యోగుల వేతనాలు, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడం,ఇతరత్రా అభివృద్ధిపనులు వంటివి చేపట్టడం హుండీ ఆదాయం ద్వారానే. అలాంటిది గత ఏడాది నుంచి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించే కానుకలు భారీగా చేకూరుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెందిన, ఏటా 4,411 కోట్లరూపాయల వార్షికబడ్జెట్ లో 1,600కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా అంచనా వేశారు. ఈ నేపథ్యంలో గత ఐదునెలల కాలంలో వడ్డీకాసులవాడి హుండీకి కానుకల రూపంలో దాదాపు 589.54కోట్లు రూపాయలు ఖజానాకు చేరింది. రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలు పైగా లభిస్తున్న వెం కన్న హుండీ ఆదాయం నెలవారీగా సుమారుగా 120కోట్ల రూపాయలు పైమాటగానే ఉంది. గత కొన్ని సంవత్సరాల నుంచి జూన్,జులై,ఆగస్టు నెలల్లో ఎప్పుడు వీలైతే అప్పుడు హుండీలో కొంత భారీ మొత్తంలో భక్తులు కానుకలు నగదు సమర్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. జులైనెలకు సంబంధించి 129కోట్లు రూపాయలు ఆదాయం రాగా ఇందులో 31వతేదీ 5.21కోట్లు రూపాయలు లభించింది. 17వతేదీ 5.40కోట్లు రూపాయలు, 4వతేదీ 4.90కోట్లు, 24వతేదీ 5 కోట్లు రూపాయలు, 10వతేదీ 5.11కోట్లు రూపాయలు రెట్టింపు ఆదాయం లభించింది. మిగిలిన రోజుల్లో దాదాపు 4కోట్ల రూపాయలుపైగానే ఆదాయం చేకూరింది.

## నేటి నుంచి నూతన డబ్లింగ్ రైలు మార్గం మీదుగా రైళ్లు

### రాకపోకల నిర్వహణలో మార్పులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో తాజాగా పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుద్దీకరణ రైలు మార్గం మీదుగా నేటి (బుధవారం) నుంచి రైళ్ల రాకపోకలను ప్రారంభించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుద్దీకరణ ప్రాజెక్టులో అంతర్భాగమైన గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో, చివరి రీచ్ అయిన మద్దికెర-మల్లప్ప గేట్‌ల మధ్య డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులు పూర్తి కాగా, నూతనంగా నిర్మించిన 6.5కిలోమీటర్ల మల్లప్పగేట్-గుంతకల్లు మధ్య బై డైరెక్షన్( ట్విన్ సిగ్నల్) బైపాస్ లైన్‌ను రైల్వే భద్రతా కమిషనర్ ప్రంజన్ సక్సెనా బృందం జులై 25న విస్తృత తనిఖీలు నిర్వహించి పలుసలహా, సూచనలతో రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కాచిగూడ-యలహంక కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 17603/04 ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్‌కు, తాజాగా ఈ రైళ్ల బయల్దేరే రైల్వే స్టేషన్ నుంచి గమ్యస్థానం చేరే రైల్వేస్టేషన్ వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతోనే రైల్వేశాఖ నడుపనుంది. ఇప్పటికే విద్యుత్ రైలింజన్లతో తిరుగుతున్న జైపూర్ బై వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి జైపూర్-మైసూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12976ఎక్స్‌ప్రెస్‌కు నేటి (బుధవారం) నుంచి, మైసూర్ నుంచి జైపూర్ వెళ్లే నెంబర్ 12975 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 05 శనివారం నుంచి ఈ రైళ్లకు గుంతకల్లులో రైలింజన్ల తిరోగమనం లేకుండా నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. కాచిగూడ-యలహంక మధ్య తిరిగే నెంబర్ 17603 ఎక్స్‌ప్రెస్‌కుగుంతకల్లు రైల్వే స్టేషన్లలో తిరోగమనం ఉండదు. యలహంక-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 17604 ఎక్స్‌ప్రెస్ రైలుకు తిరోగమనంలో ఎలాంటి మార్పులేకపోయినా ఈ రైలుకు ఇకపై వాస్కోడిగామా/హుబ్లీల నుంచి కాచిగూడ వెళ్లే స్లిప్ బోగీలను ఇకపై గుంతకల్లులో ముందు భాగంలో జతచేస్తారు.

## కోడి కత్తి కేసు విశాఖపట్టణం ఎన్ఐఎకి బదలీ

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:**సిఎం జగన్‌పై విశాఖలో కోడికత్తితో జరిగిన హత్యాయత్నం కేసును విశాఖపట్టణం బదిలీ చేసారు.ఈ కేసును విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఇప్పటి వరకు విచారిస్తూ వచ్చింది.ఈ కేసును విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఆగస్టు8కి వాయిదా వేసింది. ఇదే సందర్భంలో కేసును విశాఖకు బదిలీ చేసింది. ఈ సందర్భంగా ఈ కేసులో నిందితుడు తరపు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ కేసులో 80శాతం వాదనలు పూర్తైన తరువాత మరో ప్రాంతానికి బదిలీచేయడం దారుణమన్నారు.నిందిడుతు శ్రీను కేసు విషయంలో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు.ఈ కేసులో శ్రీనుకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు.ఎక్కడైనా మా వాదనలు పూర్తి స్థాయిలో వినిపిస్తామన్నారు,



## వెంకన్న ఆశీస్సులతోనే భక్తులకు సేవచేసే భాగ్యం

### టిటిడి ఎక్స్అఫీషియోసభ్యుడు కరికాలవలవన్

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే భక్తులకు సేవచేసుకునే భాగ్యం లభించిందని, భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్రదేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడు కరికాలవలవన్ తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన తిరుమలేశునికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో భక్తులకు ఇప్పటికే మెరుగైన వసతులు ఉన్నాయని, సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందుతున్నాయన్నారు. టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడుగా నియమితులైన కరికాలవలవన్ మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకుని ఉదయం ఆలయంలోకి వచ్చారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్ స్వాగతం పలికి తొలుత రంగనాయకుల మండపంలో ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందుకున్నారు.



## పుష్కరిణి మరమ్మతు పనులు షురూ!

### నెలరోజులు భక్తులను అనుమతించరు

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందునెలరోజులు పవిత్రమైన పుణ్యతీర్థాల స్వామివారి పుష్కరిణి శుద్ధి,మరమ్మతులు చేయడం పరిపాటి. ఈ ఏడాది ఆగస్టు 1నుంచి నెలరోజులు పాటు పుష్కరిణి మరమ్మతు పనులు చేపట్టేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. మంగళవారం ఉదయం నుండి భక్తులను పవిత్రమైన స్నానాలకు అనుమతించడం లేదు. తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేసింది.నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు జారీచేసిన ఆదేశాలతో మరమ్మతులు పనులకు శ్రీకారం చుట్టారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు.భక్తుల స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాధారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగిం చేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగివినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటినితొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు.

## రాష్ట్రాన్ని దిగజార్చేలా పాలక, ప్రతిపక్షపార్టీల తీరు: గౌతమ్

**అంబాజీపేట,ఆగస్టు 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవాన్ని దిగజార్చేలా పాలక,ప్రతిపక్షాల (వైసీపీ,టీడీపీ, జనసేన) తీరు కనిపిస్తుందని ఏపీ కాంగ్రెస్ వర్కిగ్ కమిటీ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఎద్దేవా చేసారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఏపీసీసీ మెం బర్ ములపర్తి మోహన్‌రావు స్వగృహం వద్ద విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సం దర్భంగా గౌతమ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభు త్వం అడగకుండానే మాపార్టీ మద్దతు మీకే ఉంటుందని ఎవరికివారే పోటీపడడాన్ని చూస్తుంటే రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నా యానిపిస్తుందని విమర్శించారు.బీజేపీ అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో మహిళలు, బాలికలు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండిస్తుంటే రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అధికార వైసీపీ కేంద్ర ప్రభు త్వానికి, బీజేపీ పెద్దలకు దాసోహమ య్యిందని,రాష్ట్ర విభజన హామీలు, హక్కులను సాధించడం లో పూర్తిగా విఫలమైందన్నారు.ఢిల్లీలోని బీజేపీ పెద్దలు స్నేహ హస్తం అందించేందుకు ఎప్పుడు పిలుస్తారాని టీడీపీ జాతీయ అద్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు ఎదురుచూస్తున్నారని,ప్రశ్నించడం కోసమే పార్టీ పెట్టానన్న జనసేనాని పవన్ కళ్యాణ్ ఏమయ్యారని గౌతమ్ ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి సమావేశానికి హాజరైన పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి మోడీని పొగుడు తున్నారని ఆక్షేపించారు. మణిపూర్‌లో కుకీ తెగల ప్రజలు, చర్చిలపై జరిగిన విధ్వంసకర దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,పార్లమెంట్‌లో భారత ప్రధాని మాట్లాడాలని ఇండియా కూటమి డిమాండ్ చేసిందన్నారు. రెండు రోజుల క్రితం ఇండియా కూటమికి చెందిన 20 మంది పార్లమెంటు సభ్యులు మణిపూర్‌లో పర్యటించి, అక్కడ వాస్తవ పరిస్థితులను తెలుసుకుని వచ్చారని గౌతమ్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ మణిపూర్ ఘటనపై స్పందించకపోవ డంతో కేంద్రప్రభుత్వంపై ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టిందన్నారు. మణిపూర్ ఘటనపై స్పందించకపోగా కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఎందుకని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారంటే ఆ పార్టీ నాయకులు బీజేపీకి ఎంతగా లొంగిపో యారో అర్థమవుతుం దన్నారు. ఐక్య రాజ్య సమితి, అంతర్జాతీయ వేదికలు, పలు దేశాలు మణిపూర్ ఘటనను ఖండించాయని గౌతమ్ తెలిపారు. దేశానికి సమాధానం చెప్పలేని స్థితిలో ప్రధానమంత్రి ఉన్నారన్నారు.మణిపూర్ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు సిట్ ను ఏర్పాటు చేసిందన్నారు.బీజేపీ నినాదం డబుల్ ఇంజన్ సర్కార్ విఫలమైందన్నారు. మణిపూర్‌లో మే 4న మహిళలను నగ్నంగా ఊరేగిస్తే 14 వరకు కేసు కూడా నమోదు కాలేదన్నారు.మణిపూర్ విధ్వంసానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన పెట్టాలని గైతమ్ డిమాండ్ చేసారు.ఈ సమా వేశంలో పార్టీ మండలశాఖ అద్యక్షులు నెల్లి వెంకటరమణ, మాచవరపు శివన్నారాయణ, ఎండీ.ఆరీఫ్.ఆదుర్తి నారా యణమూర్తి, పుచ్చకాయల సాయి,దీపాటి శివప్రసాద్, ముత్తాబత్తుల శ్యామలరావు తదితరులు ఉన్నారు.


CSB Bank

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold. auctiontiger.net on 10th August 2023 at 11 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-08-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAMUNDRY | BODDETI MOUNIKA | 4496250 | 1 | 73184.9 | 19 |
| 2 | RAJAMUNDRY | BOLLA RAMA | 7214404 | 5 | 1303124.3 | 308.4 |
| 3 | RAJAMUNDRY | DUDIPALA UMA MAHESWARA RAO | 4027839 | 1 | 115105.56 | 29 |
| 4 | RAJAMUNDRY | HALONEN PRASANTH KUMAR | 7405394 | 2 | 390039.68 | 99.6 |
| 5 | RAJAMUNDRY | JUPUDY SAI DHANUSH | 7269057 | 1 | 2161284.49 | 398 |
| 6 | RAJAMUNDRY | KIRAN MOHAN REDDY POLU | 3581580 | 1 | 734540.16 | 170 |
| 7 | RAJAMUNDRY | POLU SUNEETHA | 7050789 | 1 | 762987.94 | 205.5 |
| 8 | RAJAMUNDRY | ROMALA LAKSHMI | 7244403 | 1 | 180168.31 | 42.3 |
| 9 | RAJAMUNDRY | ROMALA VENKATA | 7170923 | 1 | 50409.86 | 11.9 |
| 10 | RAJAMUNDRY | SUJANA BANDARU | 7565012 | 2 | 467084.14 | 105.5 |
| 11 | RAJAMUNDRY | THAMMANAPUDI UMAMAHESWARI | 3835266 | 1 | 2173868.28 | 509 |
| 12 | RAJAMUNDRY | THOTA DEVI | 4162372 | 1 | 113403.25 | 25.6 |
| 13 | RAJAMUNDRY | VENKATA RAMANA MURTHYJ | 1553771 | 1 | 2717183.24 | 495 |
| 14 | KAKINADA | AMUDALA SYAM | 7579172 | 1 | 70869.56 | 16.3 |
| 15 | KAKINADA | BANTUMILLI RAJYA LAKSHMI | 7451519 | 1 | 407878.38 | 91.7 |
| 16 | KAKINADA | BONDILI SAI KRISHNA SINGH | 7536399 | 1 | 102480.9 | 23.8 |
| 17 | KAKINADA | BOSUKONDA RADHAKRISHNA | 7347056 | 2 | 967280.37 | 222.4 |
| 18 | KAKINADA | DANDUPROLU DHANAKASULU | 7351399 | 2 | 1166275.56 | 253.19 |
| 19 | KAKINADA | garaga swameeji Garaga | 4516690 | 1 | 159204.08 | 39.5 |
| 20 | KAKINADA | GODDALI SWATHI LAKSHMI | 7393821 | 1 | 53199.24 | 12.2 |
| 21 | KAKINADA | GUMMELLA SATHIBABU | 4518640 | 1 | 122455.64 | 28 |
| 22 | KAKINADA | ILAPAKURTY GAVARRAJU | 7429968 | 3 | 174386.03 | 40.41 |
| 23 | KAKINADA | ILAPAKURTY SRI KARTHIK | 7401916 | 1 | 35119.7 | 8 |
| 24 | KAKINADA | IMMANDI VEMESWARI | 7370234 | 1 | 28096.13 | 6.5 |
| 25 | KAKINADA | JAMPA RAMU | 7521052 | 1 | 42914.17 | 9.7 |
| 26 | KAKINADA | KAKI APPAJI | 7461542 | 1 | 15349.02 | 3.5 |
| 27 | KAKINADA | KAMADA SRINIVAS | 7391608 | 1 | 121451.14 | 27.3 |
| 28 | KAKINADA | KAMISETTI LAKSHMI BHAVANI | 7342312 | 1 | 227021.76 | 50.8 |
| 29 | KAKINADA | KANDEPALLI ADINARAYANA | 7379661 | 1 | 57063.35 | 15.5 |
| 30 | KAKINADA | KARAMCHETI SRIRAMA CHANDRA MURTHY | 7465708 | 1 | 83323.49 | 18.7 |
| 31 | KAKINADA | KOYYA LAKSHMI HYMAVATHI | 7354044 | 1 | 1731953.9 | 406.2 |
| 32 | KAKINADA | KUSUMEY TABITHA | 7402165 | 1 | 239043.27 | 56.9 |
| 33 | KAKINADA | MANYALA RAMESH | 7425642 | 1 | 71870 | 16 |
| 34 | KAKINADA | MATA RAMA KRISHNA | 7362847 | 1 | 93152.34 | 20.3 |
| 35 | KAKINADA | MONDRU SRI LAKSHMI | 7544173 | 1 | 198349.25 | 44.5 |
| 36 | KAKINADA | NARIPIREDDY PRASAD | 7542437 | 1 | 1008161.7 | 237.1 |
| 37 | KAKINADA | PAMU SATYA NAGA LAKSHMI DEVI | 7552072 | 2 | 385568.87 | 86.7 |
| 38 | KAKINADA | PENKE APPARAO | 7381184 | 1 | 160226.37 | 36 |
| 39 | KAKINADA | PODDUTURI VENU | 7359183 | 2 | 106102.99 | 23.2 |
| 40 | KAKINADA | PONNAMANDA JAYARAM | 7563491 | 2 | 558061.63 | 125.8 |
| 41 | KAKINADA | PONNAMANDA SRINIVASAMMA | 7563558 | 1 | 558756.41 | 126.3 |
| 42 | KAKINADA | POSINA KASIVISWANADHAM | 7560996 | 1 | 226147.35 | 54.8 |
| 43 | KAKINADA | RUDRARAJU HARITHA | 7327561 | 1 | 102904.97 | 24.1 |
| 44 | KAKINADA | SUNKARA MANIKYALA RAO | 7400591 | 1 | 276343.32 | 62 |
| 45 | KAKINADA | SURADA DROWPATHI | 7345780 | 1 | 2170262.4 | 460 |
| 46 | KAKINADA | TANINKI RAJARAJESWARI | 4297151 | 1 | 574342.74 | 126.6 |
| 47 | KAKINADA | TANINKI SATEESH | 4277896 | 1 | 48434.34 | 10.5 |
| 48 | KAKINADA | THOTA AMALESWARI | 7563388 | 2 | 443731.64 | 100.8 |
| 49 | KAKINADA | TUMMALAPALLI KRISHNA CHAITANYA | 7443214 | 2 | 511113.26 | 117 |
| 50 | KAKINADA | UPPADA MOHAN | 7520692 | 1 | 32116.7 | 7.5 |
| 51 | KAKINADA | UPPARAPALLI RAGHU | 7345622 | 1 | 16670.01 | 4 |
| 52 | RAMACHANDRAPURAM | BANDARU NAGESWARARAO | 4406093 | 2 | 151774.95 | 34.96 |
| 53 | RAMACHANDRAPURAM | BARAGATI VENKAT PAVAN KAPU | 4374959 | 1 | 164811.2 | 37.4 |
| 54 | RAMACHANDRAPURAM | BUNGA DAYAL SHARMA | 7518070 | 1 | 194810.49 | 44.2 |
| 55 | RAMACHANDRAPURAM | CHUTTUGULLA SANGEETHARAO | 4485800 | 1 | 125922.74 | 29 |
| 56 | RAMACHANDRAPURAM | GOPISETTI VEERENDRA | 4489235 | 1 | 226183.93 | 54.3 |
| 57 | RAMACHANDRAPURAM | GUDALA SATTIBABU | 4356591 | 2 | 186027.66 | 42.6 |
| 58 | RAMACHANDRAPURAM | JUJJURI SRINU | 4327234 | 1 | 116869.82 | 26.39 |
| 59 | RAMACHANDRAPURAM | KADALI SANDHYA RANI | 4529696 | 1 | 50172.61 | 12 |
| 60 | RAMACHANDRAPURAM | KALIDINDI GANESH | 7364960 | 2 | 245601.41 | 58.67 |
| 61 | RAMACHANDRAPURAM | KAMPASATTI SRINU | 7377751 | 1 | 230500.3 | 52.5 |
| 62 | RAMACHANDRAPURAM | KONDEPUDI SATYANARAYANA | 7373226 | 1 | 25369.59 | 5.89 |
| 63 | RAMACHANDRAPURAM | KORANGI DURGA PRASAD | 4477666 | 1 | 141078.49 | 31.46 |
| 64 | RAMACHANDRAPURAM | MADIKI SRINU | 7392443 | 1 | 162796.72 | 36.7 |
| 65 | RAMACHANDRAPURAM | MAHAMMAD DOWLATH UDDIN | 4501330 | 1 | 34160.17 | 8.5 |
| 66 | RAMACHANDRAPURAM | MALLAVARAPU SRINU | 4361387 | 1 | 126451.74 | 30.2 |
| 67 | RAMACHANDRAPURAM | MATCHA SATYAVENI | 4310734 | 1 | 15293.14 | 3.6 |
| 68 | RAMACHANDRAPURAM | MEDISHETTI BHAVANI | 7455631 | 1 | 215698.61 | 48.46 |
| 69 | RAMACHANDRAPURAM | MOSALLA MANGA | 4457976 | 1 | 228276.76 | 51.17 |
| 70 | RAMACHANDRAPURAM | MUKKAMALA SATYA PRASAD GOPALAKRISHNA | 7368059 | 1 | 92702.9 | 21.3 |
| 71 | RAMACHANDRAPURAM | NAKKA VENUGOPALA KRISHNA | 7418788 | 1 | 329038.6 | 77.4 |
| 72 | RAMACHANDRAPURAM | SATTI SUVARNA RATNAM | 4518768 | 1 | 24850.13 | 6 |
| 73 | RAMACHANDRAPURAM | SINGAMSETTI VENKATESWARARAO | 7363250 | 1 | 45112.4 | 10.2 |
| 74 | RAMACHANDRAPURAM | SIRIGINEEDI DURGAPRASAD | 4316983 | 1 | 87334.37 | 20 |
| 75 | RAMACHANDRAPURAM | SUNKARA MANIKANTA | 4496642 | 1 | 33909.07 | 8 |
| 76 | RAMACHANDRAPURAM | TATAPUDI PRASAD | 4398259 | 1 | 196459.65 | 47.7 |
| 77 | RAMACHANDRAPURAM | VADLAMURI SIVAJI | 4330620 | 1 | 319605.2 | 75.2 |
| 78 | RAMACHANDRAPURAM | VASAMSETTI SRINIVASU | 7406183 | 1 | 450694.22 | 100.05 |
| 79 | RAMACHANDRAPURAM | YANDAMOORI RAJESH | 4476240 | 1 | 51538.3 | 11.94 |
| 80 | RAMACHANDRAPURAM | YANDAMOORI SRIDEVI | 7371546 | 1 | 12026.08 | 2.8 |
| 81 | PEDDAPURAM | ADABALA SIVARAMAKRISHNA | 4502330 | 1 | 216642.69 | 49 |
| 82 | PEDDAPURAM | AMBATI MANGADEVI | 4443824 | 1 | 134512.12 | 30 |
| 83 | PEDDAPURAM | AMBATI VENKATA NAGESWARARAO | 4403099 | 1 | 51332.98 | 12.2 |
| 84 | PEDDAPURAM | ANUPOJU VENKATARAO | 4503803 | 2 | 122187.66 | 29.2 |
| 85 | PEDDAPURAM | BALEM HARESH | 4332612 | 1 | 24821.21 | 5.6 |
| 86 | PEDDAPURAM | BALEM RAJABABU | 4456120 | 1 | 34482.25 | 8.5 |
| 87 | PEDDAPURAM | BALLA JEEVANBABU | 4476321 | 1 | 62956.54 | 14.2 |
| 88 | PEDDAPURAM | BANDARU DATTATHREYA | 7490086 | 1 | 388154.75 | 85.4 |
| 89 | PEDDAPURAM | BATHI SURYANARAYANA | 4404991 | 1 | 57218.53 | 13 |
| 90 | PEDDAPURAM | BHUVANASI ANANTHALAKSHMI | 4507138 | 1 | 62243.64 | 16.8 |
| 91 | PEDDAPURAM | BIRUDA VEERA SWAMY | 4418258 | 2 | 80668.69 | 18.9 |
| 92 | PEDDAPURAM | BOORA SURESH | 4327745 | 2 | 159821.44 | 35.9 |
| 93 | PEDDAPURAM | BOPPEY SAI APARNA | 7345273 | 1 | 302202.06 | 71 |
| 94 | PEDDAPURAM | CHETLA RAJESH KUMAR | 4365517 | 1 | 114532.66 | 25.6 |
| 95 | PEDDAPURAM | CHIKKALA RATHNAM RAJU | 4442443 | 1 | 70154.04 | 16.4 |
| 96 | PEDDAPURAM | CHINTAPALLI SUBRAHMANYAM | 4460284 | 2 | 120934.76 | 27.5 |
| 97 | PEDDAPURAM | CHITTIDI ANAND | 4475515 | 3 | 123675.63 | 28.5 |
| 98 | PEDDAPURAM | DAKAMURI GURUPRASAD | 4511605 | 1 | 145348.49 | 32.3 |
| 99 | PEDDAPURAM | DASARI GOVINDARAJU | 4286083 | 1 | 557342.03 | 126.8 |
| 100 | PEDDAPURAM | DOMMETI JAYA PRAKASH | 7407883 | 1 | 120403.16 | 28.5 |
| 101 | PEDDAPURAM | EEPI DURGA PRASAD | 4484036 | 1 | 50689.53 | 11.4 |
| 102 | PEDDAPURAM | ELUBANDI SUBBARAO | 7389853 | 1 | 17158.53 | 4 |
| 103 | PEDDAPURAM | GADAPA DURGA PRASAD | 4470825 | 1 | 69063.85 | 15.6 |
| 104 | PEDDAPURAM | GALLA SURESH | 4497205 | 1 | 90072.03 | 20.9 |
| 105 | PEDDAPURAM | GANESHULA CHAKRADHARA RAO | 4459590 | 3 | 109790.82 | 24.7 |
| 106 | PEDDAPURAM | GANESHULA DURGA | 4462564 | 1 | 129085.92 | 29 |
| 107 | PEDDAPURAM | GANTA ARJUN | 7364651 | 1 | 55028.91 | 12.8 |
| 108 | PEDDAPURAM | GEDDAM KAMESWARI | 4396063 | 1 | 180630.18 | 41.5 |
| 109 | PEDDAPURAM | GEDDAM VEERAJALA NAGESWARARAO | 4389391 | 2 | 125849.6 | 28.1 |
| 110 | PEDDAPURAM | GOKEDA APPARAO | 4473964 | 1 | 9841.56 | 2.2 |
| 111 | PEDDAPURAM | GONNA VEERABABU | 4450292 | 1 | 67053.29 | 14.5 |
| 112 | PEDDAPURAM | GONTHINA MANIKANTA | 7437368 | 2 | 446425.43 | 102.8 |
| 113 | PEDDAPURAM | GUNDUMALLA VENKATAPRABHAKAR | 4460208 | 1 | 51153.12 | 11.8 |
| 114 | PEDDAPURAM | GURRALA PRAKASH BABU | 4457629 | 3 | 147708.31 | 33.9 |
| 115 | PEDDAPURAM | KADA SINGARA RAO | 4346618 | 1 | 90207.42 | 20.5 |
| 116 | PEDDAPURAM | KADIYAPU SAI CHANDRA SEKHAR | 4508259 | 2 | 77839.75 | 19.1 |
| 117 | PEDDAPURAM | KAKARAPALLI KAMESWARARAO | 4334748 | 1 | 61301.59 | 14.1 |
| 118 | PEDDAPURAM | KALIGATLA HEMANTH DURGA PRASAD | 4317554 | 1 | 430286.41 | 97.6 |
| 119 | PEDDAPURAM | KALLA DHARMARAJU | 7576796 | 2 | 512705.96 | 116.3 |
| 120 | PEDDAPURAM | KALYANAM RAMBABU | 4465297 | 1 | 84387.11 | 19.1 |
| 121 | PEDDAPURAM | KAMISETTI SOMESWARARAO | 7356613 | 1 | 200871.01 | 45.7 |
| 122 | PEDDAPURAM | KANDUKURI VENKATARAMANA | 4451152 | 1 | 29392.42 | 6.7 |
| 123 | PEDDAPURAM | KETHA ESWARI | 4416940 | 1 | 24609.02 | 7.4 |
| 124 | PEDDAPURAM | KHUDAVANDABABJI SHEIK | 4498280 | 1 | 175139.84 | 39.5 |
| 125 | PEDDAPURAM | KONDAMURI MANIKANTA | 4414039 | 2 | 98592.32 | 22.3 |
| 126 | PEDDAPURAM | KUMUDA CHANDRA JENA | 4482896 | 1 | 85544.59 | 19.7 |
| 127 | PEDDAPURAM | KUPPALA CHANDRASEKHAR | 4442565 | 1 | 47640.64 | 10.8 |
| 128 | PEDDAPURAM | KURAKULA GANGA SUNNY | 7453780 | 1 | 252293.83 | 57.3 |
| 129 | PEDDAPURAM | LANDA SURESH KUMAR | 4480586 | 2 | 121733.2 | 29.2 |
| 130 | PEDDAPURAM | LOVARAJU KAJA | 7484718 | 2 | 577490.56 | 127.3 |
| 131 | PEDDAPURAM | MADDULA KONDABABU | 4501886 | 1 | 37589.79 | 8.9 |
| 132 | PEDDAPURAM | MADIREDDI SATYA DILEEPKUMAR | 4485712 | 1 | 68130.7 | 15.5 |
| 133 | PEDDAPURAM | MAKANA MANIKANTA | 4485456 | 1 | 28480.41 | 10.8 |
| 134 | PEDDAPURAM | MALAKALA AMMANNAKUMAR | 4386733 | 1 | 114261.29 | 32.4 |
| 135 | PEDDAPURAM | MALI MUKESHKUMAR | 7471973 | 2 | 484913.88 | 114 |
| 136 | PEDDAPURAM | MALIREDDY VEERA MAHESWARARAO | 4460841 | 1 | 82173.96 | 19 |
| 137 | PEDDAPURAM | MARELLA RAMANA | 4377031 | 1 | 138387.74 | 33.3 |
| 138 | PEDDAPURAM | MAROTHI LAXMI | 4477065 | 1 | 88573.11 | 20 |
| 139 | PEDDAPURAM | MATA MANIKANTA | 4519251 | 1 | 41571.67 | 12 |
| 140 | PEDDAPURAM | MEDISETTI NAGESH | 4519447 | 1 | 31548.66 | 7.3 |
| 141 | PEDDAPURAM | MEDISETTI PARAMESWARUDU | 4476575 | 1 | 77869.79 | 17.7 |
| 142 | PEDDAPURAM | MOHAMMAD VAARISHA | 4518939 | 1 | 130211.74 | 29.8 |
| 143 | PEDDAPURAM | MUMMIDI JANGAMAYYA | 4332335 | 2 | 186232.76 | 42.2 |
| 144 | PEDDAPURAM | MUTYALA VARALAKSHMI DEVI | 4332868 | 1 | 164622.08 | 37.9 |
| 145 | PEDDAPURAM | NAGIREDDY SURIBABU | 4491666 | 2 | 83683.28 | 20.3 |
| 146 | PEDDAPURAM | NAGULAPALLI CHAKRARAO | 4504827 | 1 | 50667.42 | 11.6 |
| 147 | PEDDAPURAM | NAGULAPALLI RAJARAO | 7430161 | 1 | 68023.45 | 15.6 |
| 148 | PEDDAPURAM | NAMA SATHISH | 4461210 | 2 | 189573.47 | 43 |
| 149 | PEDDAPURAM | NANDYALA DURGA PRASAD | 7540007 | 1 | 421986.48 | 96.1 |
| 150 | PEDDAPURAM | NAVISHETTI NAGESWARARAO | 4376566 | 1 | 39829.25 | 9.7 |
| 151 | PEDDAPURAM | NEDURI VEERABABU | 7462843 | 2 | 182166.13 | 42.8 |
| 152 | PEDDAPURAM | NOOKAVARAPU VEERA VENKATA SATYANARAYANA | 4329572 | 1 | 129713.99 | 29.3 |
| 153 | PEDDAPURAM | OLETI MANIKANTA SWAMI | 4499434 | 1 | 62762.41 | 15.3 |
| 154 | PEDDAPURAM | OMMI SIVARAMAKRISHNA | 4521188 | 1 | 111929.38 | 26.2 |
| 155 | PEDDAPURAM | PALAPARTHI BALARAJU | 4409320 | 1 | 34527.83 | 8 |
| 156 | PEDDAPURAM | PALAPARTHI SATYAVATHI | 4482913 | 1 | 68365.91 | 18.6 |
| 157 | PEDDAPURAM | PASILA SRINIVASU | 4518941 | 1 | 128959.15 | 31 |
| 158 | PEDDAPURAM | PEDDIREDDY YESUBABU | 4478679 | 2 | 210025.14 | 46.8 |
| 159 | PEDDAPURAM | PEDIREDDY SATISH | 7362373 | 1 | 16831.05 | 3.8 |
| 160 | PEDDAPURAM | PENUMALLA SURESH | 4481492 | 1 | 78285.89 | 18.4 |
| 161 | PEDDAPURAM | PERUMALLA RATNAM | 7579433 | 2 | 98812.26 | 23.2 |
| 162 | PEDDAPURAM | PILLA DURGA PRASANNA LAKSHMI | 4449799 | 1 | 143877.87 | 32.2 |
| 163 | PEDDAPURAM | PILLA INDIRA PRIYADARSHINI | 4357064 | 1 | 100269.9 | 22.4 |
| 164 | PEDDAPURAM | PILLA MANIKUMAR | 4367881 | 2 | 311505.29 | 70.7 |
| 165 | PEDDAPURAM | PINIPELLI RAJU | 7430029 | 1 | 186343.28 | 42.4 |
| 166 | PEDDAPURAM | PULAPAKURI RAMBABU | 4435797 | 1 | 35193.28 | 13 |
| 167 | PEDDAPURAM | PUTTA SIVA GANGA | 4477966 | 1 | 79548.94 | 17.9 |
| 168 | PEDDAPURAM | RAYUDU MANIKANTA | 4506768 | 1 | 45482.7 | 10.5 |
| 169 | PEDDAPURAM | REDDIPALLI ARUN KUMAR | 4369415 | 1 | 95774.35 | 23 |
| 170 | PEDDAPURAM | SAKHINALA VEERA BHADRA RAO | 4460378 | 1 | 520665.95 | 113.6 |
| 171 | PEDDAPURAM | SAKINALA NAGALAKSHMI | 7551022 | 1 | 292567.06 | 68 |
| 172 | PEDDAPURAM | SAMBATHULA YESUDASU | 7582775 | 1 | 193298 | 44.5 |
| 173 | PEDDAPURAM | SARUGOLU VENKATARAMANA | 4461222 | 1 | 42409.93 | 9.5 |
| 174 | PEDDAPURAM | SATHI VARA PRASADA REDDY | 4461201 | 1 | 52789.05 | 11.7 |
| 175 | PEDDAPURAM | SHAIK ABDHUL KHADAR | 4412883 | 2 | 274869.67 | 62.9 |
| 176 | PEDDAPURAM | SHAIK JALAL | 4519953 | 1 | 127622.42 | 29.5 |
| 177 | PEDDAPURAM | SWAMINI SUJATHA RANI | 4454246 | 1 | 151844.35 | 34.4 |
| 178 | PEDDAPURAM | TALARI RAJESH | 7394972 | 1 | 160034.11 | 36.9 |
| 179 | PEDDAPURAM | TANAGALA RAMBABU | 4485402 | 1 | 85229.85 | 19.5 |
| 180 | PEDDAPURAM | THOKALA SATHIBABU | 4367662 | 1 | 219196.8 | 48 |
| 181 | PEDDAPURAM | THORATA SWAROOP | 7436714 | 1 | 418194.71 | 91.6 |
| 182 | PEDDAPURAM | THOTA BHASKARARAO | 7401135 | 1 | 576207.87 | 130.2 |
| 183 | PEDDAPURAM | THOTA DURGA PRASAD | 4525716 | 1 | 210339.89 | 49.4 |
| 184 | PEDDAPURAM | THOTA RAMAKRISHNA | 7423257 | 1 | 368548.72 | 86.5 |
| 185 | PEDDAPURAM | TUMMALA RAJA PREM CHAND | 7342376 | 1 | 53876.64 | 12 |
| 186 | PEDDAPURAM | ULISI SRI DEVI | 4510039 | 1 | 56553.69 | 12.6 |
| 187 | PEDDAPURAM | VANAMATI RATNAMRAJU | 4334987 | 1 | 122530.01 | 27.6 |
| 188 | PEDDAPURAM | VANAPARTHI NAGALAKSHMI | 7453858 | 1 | 166494.32 | 37.8 |
| 189 | PEDDAPURAM | VANAPARTHI SATISH KUMAR | 7453804 | 2 | 286702.84 | 64.1 |
| 190 | PEDDAPURAM | VANGALAPUDI RAJU | 4510887 | 1 | 56466.41 | 14.4 |
| 191 | PEDDAPURAM | VEMPATAPU MANOJ KUMAR | 4379594 | 1 | 126261.83 | 29.6 |
| 192 | PEDDAPURAM | VENUM SATYANARAYANA | 7345096 | 1 | 114340.67 | 25.2 |
| 193 | PEDDAPURAM | VITTANALA BUJJIYYA | 4448203 | 1 | 79400.74 | 18.9 |
| 194 | PEDDAPURAM | VUBA RATNA SHARA JESSI BAI | 7401128 | 1 | 511531.2 | 118.1 |
| 195 | PEDDAPURAM | VUDA VARA LAKSHMI | 7554035 | 1 | 221153.69 | 50.3 |
| 196 | PEDDAPURAM | VUDA VEERA VENKATA SATYANARAYANA | 7560843 | 3 | 564392.12 | 128.9 |
| 197 | PEDDAPURAM | YARRAJARLA PRASAD | 4481251 | 4 | 335064.15 | 76.9 |
| 198 | PEDDAPURAM | YEDLA AJAYKUMAR | 4424048 | 3 | 215373.88 | 48.7 |
| 199 | TUNI | BARRE VASANTHA KUMARI | 4440390 | 1 | 82750.37 | 22 |
| 200 | TUNI | CHEPALA LATCHAYYA | 7578412 | 1 | 279415.87 | 68 |
| 201 | RAVULAPALEM | ANAND KUMAR ANIPE | 7543612 | 1 | 16105.7 | 3.8 |
| 202 | RAVULAPALEM | BANDARU BALA BALAJI | 7399083 | 1 | 16297.3 | 3.6 |
| 203 | RAVULAPALEM | BANDARU DURGA PRASAD | 7584025 | 2 | 402884.46 | 93 |
| 204 | RAVULAPALEM | BANDARU PRASAD | 4508639 | 2 | 73207.56 | 17.7 |
| 205 | RAVULAPALEM | BANTHI BHAGYALAKSHMI | 4510570 | 1 | 107466.8 | 24.5 |
| 206 | RAVULAPALEM | BATHI DURGA BHAVANI | 4525463 | 1 | 71778.94 | 18.4 |
| 207 | RAVULAPALEM | BOKKA APPARAO | 7391442 | 1 | 77861.68 | 17.5 |
| 208 | RAVULAPALEM | DASARI VEERA VENKATA SATYANARAYANA | 7457705 | 1 | 23212.99 | 7 |
| 209 | RAVULAPALEM | GARIKAPATI DURGA PRASAD | 4521755 | 1 | 47140.69 | 11 |
| 210 | RAVULAPALEM | GUMMADI KRISHNAVENI | 7384786 | 2 | 248234 | 59.2 |
| 211 | RAVULAPALEM | GUTTULA SRINIVASARAO | 7466180 | 2 | 113338.97 | 25.5 |
| 212 | RAVULAPALEM | JAMPA PARDHA SARADHI | 4515971 | 1 | 30564.76 | 7.4 |
| 213 | RAVULAPALEM | JOGI SRINIVASA RAO | 7552075 | 1 | 381871.01 | 85.8 |
| 214 | RAVULAPALEM | KADIYALA ANASUYA | 4510010 | 1 | 15829.76 | 3.7 |
| 215 | RAVULAPALEM | KANCHI SRILAKSHMI | 7415213 | 1 | 102424.48 | 24.5 |
| 216 | RAVULAPALEM | KANIGALLA VEERABABU | 7446761 | 1 | 80218.7 | 18 |
| 217 | RAVULAPALEM | KETA PREM KUMAR | 7429827 | 1 | 24686.33 | 5.6 |
| 218 | RAVULAPALEM | KOMMARA SRINIVASARAO | 7474005 | 1 | 69349.23 | 15.3 |
| 219 | RAVULAPALEM | KOPPISETTI SRINIVASARAO | 7393080 | 1 | 56810.67 | 14 |
| 220 | RAVULAPALEM | KORUMILLI SATYANARAYANA MURTHY | 7494697 | 1 | 63179.79 | 14 |
| 221 | RAVULAPALEM | KOTTAPALLI SURYACHANDRAM | 7539899 | 1 | 181117.13 | 41 |
| 222 | RAVULAPALEM | KUDIPUDI VEERRAJU | 7404567 | 1 | 78379.61 | 22.5 |
| 223 | RAVULAPALEM | MALLIDI PARAMESWARA REDDY | 7435708 | 1 | 13668.01 | 3 |
| 224 | RAVULAPALEM | MAMALLAPALLI NEEHARIKA | 7445559 | 1 | 507154.56 | 130 |
| 225 | RAVULAPALEM | MATAM SETTI RAJARAMESH | 7385399 | 1 | 231695.55 | 55.6 |
| 226 | RAVULAPALEM | MATHAMSETTI BANGARAYYA | 7404938 | 1 | 26811.65 | 6.05 |
| 227 | RAVULAPALEM | MENDIKUDURU NAGESWARARAO | 7419119 | 1 | 9147.03 | 2 |
| 228 | RAVULAPALEM | PEPAKAYALA LAKSHMANARAO | 7369819 | 2 | 269112.65 | 61.8 |
| 229 | RAVULAPALEM | SAKA KIRAN KUMAR | 7445532 | 1 | 417742.44 | 98.3 |
| 230 | RAVULAPALEM | VEETI DHANARAJU | 7455698 | 2 | 29963.82 | 6.9 |
| 231 | RAVULAPALEM | VETSA SATYA KAMESWARA PRASAD | 7447283 | 1 | 399721.8 | 96 |
| 232 | RAVULAPALEM | YEPURI SWAMIJI | 7520291 | 2 | 260630.72 | 59 |
| 233 | SUNKARAPALEM | CHINTALAPUDI SACHIN | 7580819 | 1 | 171868.13 | 40.1 |
| 234 | SUNKARAPALEM | CHINTHALAPUDI SATYAVENI | 7522021 | 3 | 339394.88 | 74.7 |
| 235 | SUNKARAPALEM | DASARI DHANABABU | 7533257 | 3 | 125546.89 | 28 |
| 236 | SUNKARAPALEM | DURGAA PRASAAHD PEMMADI | 7413907 | 1 | 298582.56 | 66.6 |
| 237 | SUNKARAPALEM | JAMPANA VEERA VENKATA SATYA VARAPRASAD RAJU | 7484604 | 1 | 97288.46 | 21.6 |
| 238 | SUNKARAPALEM | KARRI DEVI | 7450594 | 3 | 193761.77 | 43 |
| 239 | SUNKARAPALEM | KARRI MUTYAVENI | 7473097 | 1 | 20674.85 | 4.6 |
| 240 | SUNKARAPALEM | KUNAPUREDDY LAKSHMANARAO | 7578528 | 1 | 290967.03 | 66.4 |
| 241 | SUNKARAPALEM | MENDA MANIKANTA | 7467078 | 1 | 40364.94 | 9 |
| 242 | SUNKARAPALEM | MENDA RAMBABU | 7462778 | 1 | 25105.17 | 5.5 |
| 243 | SUNKARAPALEM | MOKA DURGAPRASAD | 7533053 | 1 | 240472.31 | 54 |
| 244 | SUNKARAPALEM | MORTHA GOPI | 7582441 | 1 | 65960.59 | 15 |
| 245 | SUNKARAPALEM | THIRUMALASETTI GANGABHAVANI | 7567732 | 3 | 184905.87 | 41 |
| 246 | SUNKARAPALEM | THOTA USHA SAVITHRI | 7535856 | 1 | 853788.2 | 200 |
| 247 | SUNKARAPALEM | VARRE SRINIVASARAO | 7475148 | 1 | 18003.54 | 4 |
| 248 | SUNKARAPALEM | VUNGARALA SATYAVATHI | 7431211 | 1 | 750513.59 | 175 |
| 249 | KOTHAPETA | ANUSURI NAGESWARARAO | 7497791 | 2 | 321525.28 | 70 |
| 250 | KOTHAPETA | BANDARU SRIRAMACHANDRAMURTHY | 7430690 | 1 | 32523.82 | 7.1 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

**Authorised Officer**
**CSB Bank**

**EAST GODAVARI | 2nd August 2023.**


## ఎసిబికి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ

### రూ.20వేలతో ఫిర్యాదు ఇంటి వద్ద చిక్కిన ఉద్యోగి



**శ్రీకాకుళం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఐతం గౌరీశంకర్‌ను రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ మూర్తి కథనం మేరకు బలగ హడ్కో కాలనీలోని భరత్ నగర్‌కు చెందిన తమ్మినేని పురుషోత్తమ రావు తన భార్య పేరుతో ఉన్న 293 చద రపు అడుగుల ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మాణానికి నిర్ణయించారు. ఇందుకు ప్లాన్ రావాలంటే ముందుగా ఖాళీ స్థలానికి వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించాల్సి ఉం డడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్‌ను 15 రోజులు క్రితం కలిసి దరఖాస్తు చేసు కున్నారు. దరఖాస్తును పరిశీలించిన గౌరీశంకర్ మొదట రూ.30వేలు డిమాండ్ చేశారు.లంచం ఇవ్వకుండా ఫైల్ క్లియరెన్స్ చేయడం కుదరదని చెప్పడంతో పురుషోత్తమరావు రూ.20వేలు ఇవ్వడానికి అంగీకరించి ఏసీబి అధికారులకు సమా చారం చేరవేశారు. పురుషోత్తమరావు ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించు కోవడంతో విఎల్‌టీ క్లియరెన్స్ కోసం రూ.20వేలు సిద్ధం చేసి హడ్కో కాలనీలో ఉన్న నివాసానికి రావాలని ఆర్ఐ గౌరీశంకర్‌కు సమాచారం పంపించారు. పురుషోత్తమరావు నుంచి గౌరీశంకర్ లంచం తీసుకుంటుండగా అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన నివాసంలోను, కార్పొరేషన్ కార్యాలయంలోను సోదాలు నిర్వహించారు. ఈ దాడిలో సీఐలు హరి, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త


అవినీతి అనేది ఊబి వంటిది,
అంటుకుంటే వదలదు.

-ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ధరల మంటలు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసుకన్నా గొప్పది సంకల్పం'. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. వరదలు, కరవులు, ఒకదానిమీద ఒకటి వచ్చిపడుతున్నాయి. ఈ సమస్యల మాట ఎలా ఉన్నా వీటిని అదునుగా తీసుకొని రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న ఈ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసే ఆలోచనకానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ అవి ఏమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు.ఏపార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం,వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటేరియన్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ రానురాను తగ్గిపోతున్నాయి.అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడిలకులొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు,బెల్లు అనే తీరులోనే వ్యవహరించే వారు ఎక్కువైపోయారు.దీనికితోడు రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారులతో మమేకమవుతున్నారన్నా ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైనది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య దాదాపు తగ్గిపోయిందనే చెప్పొచ్చు. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది.ఎన్నికలు కూడా అలారూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈభారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు.దీంతో ఎన్నికేకలుపెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం ఉప్పు,పప్పు, కారం,నూనెలు, ఒకటేమిటి అన్నింటి ధరలు పెరిగిపోయాయి. మూడు నెలల క్రితం ఉన్న ధరలు ఇప్పుడు ఒక్కసారిగా అమాంతంగా పెరిగాయి.పప్పుదినుసులే కాదు అన్నిరకాల వస్తువుల ధరలను అందుకోలేకపోతున్నారు. నియంత్రణ కమిటీలు పెట్టినా సమీక్షలతో కాలం గడుపుతున్నారు. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమేకావొచ్చు. కానీ ముందుగా పంటల దిగుబడులను అంచనా వేసి కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడంలేదు. కొందరు దళారులు దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇక కూరగాయల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. బహుశా భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా టమోట కిలో రూ.200 దాటిపోయింది. ఏ కూరగాయలు కూడా ఎనభైరూపాయలకు తక్కువ లేవు.టమోట ధరలను నియంత్రించేందుకు అటుకేంద్రం, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు కొంత ప్రయత్నంచేసినా ఆశించిన ఫలితం రావడం లేదు. కిలో ఎనభై,వంద రూపాయలు ఉండేలా చర్యలు చేపట్టారు. ఒకటి, రెండు రోజులున్నాయి.మళ్లీ రూ.200 దాటిపోయింది. టమోట ధర మార్కెట్లో ఇంత పెరుగుతున్నా రైతులకు కిలో యాభై, అరవై రూపాయలకు మించి రావడం లేదు. రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టినరైతుబజారులు దళారు లపరమైపోయాయి. దళారులే తమ పేర్లపై నాలుగైదు గుంటల భూమి ఉన్నట్లు రికార్డులు తయారుచేసి రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించారు. ఇదంతా అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయస్థితి. రైతులకోసం మార్కెట్‌యార్డుల్లో కట్టిన గోదాములు కొందరు దళారులకుకల్పతరువుగా మారాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులను నిల్వచేసి బ్యాంకునుండి రుణాలు తీసుకొనిధరలు పెంచుకున్న తర్వాత అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు.కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి,పరిమితి ఆదాయ వర్గాలదే సమస్యంతా.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రపాలకులు ధరలవిషయంలో నిర్దిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మణిపూర్‌పై సుప్రీం కోర్టు చొరవ

సభ్య సమాజం తలదించుకునే ఘటనతో యావత్ భారతదేశం తలదించుకునేలా చేసినమణిపూర్ ఘటనకు పరిష్కారం దిశగా సుప్రీంకోర్టు అడుగులు వేయడం అభినందనీయం. పార్లమెంటులో ఈ ఘటనపై చర్చజరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతుంటే పాలకపక్షం మౌనం వహిస్తోంది. ఇది ఎంత మాత్రం సరైందికాదు. మణిపూర్ సమస్య ప్రతిష్టంభనతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో సర్వోన్నతన్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి మణిపూర్ దుర్ఘటనల మీద విచారణకు కమిటీ వేస్తామని ముందుకు రావడం జనులకు ఊరటనిస్తోంది. జరిగిన ఘటనకు బాధ్యులను శిక్షించడం,అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడడం ప్రభుత్వబాధ్యత. పాలక ప్రతిపక్షాలు పట్టువిడుపులు పక్కన పెట్టిసమస్య పరిష్కారందిశగా అడుగులువేయాలని యావత్ భారతదేశంఆశతో ఎదురుచూస్తోంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### అనాథ పిల్లలను బడిబాట పట్టించాలి

పిల్లలను పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలో లక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నాగిరిజన,మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితిలేదు. అలాఉన్న వాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరంచేయడం దారుణం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం.ఇది పేద విద్యార్థినీ విద్యార్థుల పాలిటశాపంగా మారనున్నది. దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి. ఈ డ్రాపౌట్లను అధిగమించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విషపురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

### మాటే మంత్రం

కొందరు మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు.నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం,నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్ముతుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విద్యారంగంలో మార్పులు

విద్యాశాఖపై ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి.ఎపిలో జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి,యూకెజిలతో కూడిన ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు.ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి.విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### కులాంతర వివాహాలు

ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. లింగ నిష్పత్తి కారణం అబ్బాయిల సంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది. అలాగే ప్రేమలో ఉన్నవారిలో ఎక్కువశాతం కులాంతర వివాహాలే చేసుకోవడం జరుగుతుంది.ఇదికులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

- రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బియ్యం ఎగుమతులపై నిషేధం పాక్షికమే!

**వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు.**



రుద్రరాజు

ప్రపంచ బియ్యంఎగుమతుల్లో భారత్ వాటా 40శాతానికి పైగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 140 దేశాలకుపైగా మనమే బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నాం. మన తర్వాత అత్యధికంగా బియ్యం ఎగుమతి చేస్తున్న థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా దేశాలు ఉన్నాయి. మన దేశంనుంచి ఎగుమతి అయ్యే బాస్మతీయేతర బియ్యాన్ని ఎక్కువగా బెనిన్, బంగ్లాదేశ్, అంగోలా, కామెరూన్, జిబౌటి, గినియా, ఐవరీకోస్ట్, కెన్యా నేపాల్ కొనుగోలు చేస్తున్నాయి. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా మాత్రం బాస్మతి బియ్యాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తాయి. 2022లో మనదేశం రికార్డుస్థాయిలో 22.2 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసింది. ఇది థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్,అమెరికా దేశాలు ఎగుమతి చేసిన మొత్తం కంటే ఎక్కువ కావడం గమనార్హం. అయితే భారత ప్రభుత్వం తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుతులు నిషేధిస్తూ ప్రకటన జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం, దాని అసమాన వ్యాప్తి, అతివృష్టి, అనావృష్టి కారణంగా దేశవ్యాప్తంగా ఖరీఫ్ వరి పంట విస్తీర్ణం తగ్గే ప్రమాదం పొంచి ఉండటం, ముఖ్యంగా దేశంలో వరి అధికంగా పండించే పశ్చిమ బెంగాల్, బీహార్, యూపీతోపాటు పంజాబ్‌లలో కూడా భారీ వర్షాల వలన పంటలు తీవ్రంగా నష్టపోయాయి. దక్షిణాదిలో సకాలంలో వర్షాలు పడక వరి విస్తీర్ణం తగ్గింది. వేరొకపక్క ఎన్‌లినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పటికే దేశీయంగా బియ్యం ధరలు పెరిగాయి. గత సంవత్సర కాలంలో పరిశీలిస్తే బియ్యం ధరలు 11 శాతం పెరిగాయి. అయితే మూడు శాతం మేర గడిచిన ఒక్క నెలలోనే పెరగడం వలన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్లో కూడా బియ్యం ధరలు పెరగడంతో రాబోయే కాలంలో దేశంలో బియ్యం ధరలు మరింత పెరిగి దేశ ఆహార భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ గుర్తించింది. ఈ సమయంలో దేశ ఆహార భద్రతను కాపాడటం అనేది ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలకు కావాల్సిన నిల్వలు సిద్ధం చేసుకునే దిశగా తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎగుమతులు తగ్గించడానికి ఎగుమతి సుంకం పెంపు కూడా ఓ మార్గం. అయితే గత సంవత్సరం ఇదే పంథాలో దేశీయంగా బియ్యం ధరల పెరుగుదలను కట్టడి చేయడానికి బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకాన్ని కూడా కేంద్రం విధించింది. అయినా ఎగుమతులు తగ్గకపోగా గతం కన్నా ఎగుమతులు మరింత పెరిగాయి. ఈ తరుణంలో దేశీయంగా వరిని సాగు చేసే విస్తీర్ణం తగ్గిపోనున్న దృష్ట్యా ఎగుమతులపై నిషేధం ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం భావించి ఎగుమతులపై నిషేధం ప్రకటించింది. దీనివలన దేశంలో బియ్యం లభ్యత పెరిగి ధరలు తగ్గుతాయి. ప్రధానంగా వచ్చే యేడాది సార్వత్రిక




ఎన్నికలు కూడా ఉండటంతో బియ్యం ధరలు పెరిగితే ప్రభుత్వంపై ప్రజల్లో ప్రతికూల ప్రభావం పడుతుందని కూడా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే ప్రభుత్వం విధించిన ఈ నిషేధంలో ఉప్పుడు బియ్యం, బాస్మతీ బియ్యానికి మాత్రం మినహాయింపు కొనసాగుతుంది. కేవలం పాక్షికంగా మరపట్టిన, పూర్తిగా మరపట్టిన, తెల్లటి బియ్యంపై మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుంది. నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లోకి బియ్యాన్ని లోడ్ చేసి ఉంటే అలాంటి వాటిని కూడా అనుమతి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఆహార భద్రత కింద కేంద్ర ప్రభుత్వం అనుమతించిన దేశాలకు మాత్రం ఈ బియ్యం ఎగుమతులు యధావిధిగా జరుగుతాయని స్పష్టం చేసింది. ఇవిపోగా మిగిలిన వాటిపైనే నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవంగా మనదేశ మొత్తం బియ్యం ఎగుమతుల్లో బాస్మతి బియ్యం వాటా అధికం కాగా, బాస్మతీయేతర తెల్లబియ్యం వాటా కేవలం 25శాతం మాత్రమే. అయితే దేశీయంగా బియ్యం ధరలు పెరగడానికి ఎగుమతులు కారణం కాదని వాదించే వాళ్లు ఉన్నారు. వారి అభిప్రాయంలో వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి కేంద్రం కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు ఏడు శాతం పెంచి రూ. 2,183గా నిర్ణయించింది. దీనివలన కూడా ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడింది. దానితో పాటు నేడు రుతుపవన వర్షపాతం అస్తవ్యస్తంగా ఉన్నందున వరిసాగు విస్తీర్ణం స్వల్పంగా తగ్గుతుందనే ఆందోళనల నడుమ ధరలు పెరిగే అవకాశం ఏర్పడింది తప్ప ఎగుమతుల వలన కాదని భావిస్తున్నారు. దానితోపాటు ఇప్పటికే సంక్షేమ పథకాలకు అవసరమైన దానికన్నా ఎక్కువ బియ్యాన్ని ప్రభుత్వం నిల్వ చేసింది. అలాంటప్పుడు ఎగుమతుల్ని నిషేధం చాల్సిన అవసరమే లేదని ఎగుమతుల నిషేధాన్ని విమర్శిస్తున్నారు. ప్రధానంగా ఈ నిర్ణయం వలన ఎగుమతులు నిలిచిపోయి వ్యాపారస్తులు రైతుల నుండి చాలా తక్కువ ధరకు కొనుగోలు చేయడం వలన చివరికి రైతులే నష్టపోవడం మాత్రం ఖాయం. కేంద్రప్రభుత్వ తాజా నిర్ణయంతో మనదేశంలో బియ్యం ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ భారత్‌పై ఆధారపడిన దేశాల్లో ఆహార సంక్షోభం ఏర్పడవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ బియ్యం వ్యాపారంలో 40 శాతం వాటాను కలిగి ఉన్న భారత్ నుంచి బంగ్లాదేశ్, చైనా, నేపాల్, ఆఫ్రికన్ దేశాలు పెద్ద మొత్తంలో బియ్యం దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నిషేధం ఎక్కువ కాలం కొనసాగితే ఈ దేశాల్లో బియ్యం కొరత ఏర్పడి ఆహార భద్రతకు ముప్పు ఏర్పడవచ్చు. ఈ నిషేధం ప్రకటించిన వెంటనే అమెరికాలో ఎన్నారైలలో ఒక్కసారిగా గాభరా మొదలయింది. ఇక్కడ ఇలా నిషేధ ప్రకటన వెలువడిందో లేదో అమెరికాలోని ఎన్నారైలు బియ్యం కోసం దుకాణాల ముందు బారులు తీరారు. భారత్‌లో నిషేధం ప్రకటన వెలువడగానే డిమాండ్‌ను ఊహించిన వ్యాపారులు అమెరికాలో బియ్యం ధరలను ఒక్కసారిగా పెంచేశారు. ఈ మేరకు ఆయా దుకాణాల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అయితే వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు. ●

# సమస్య తీవ్రతను తెలియచేయడానికే 'అవిశ్వాసం'!



ఫిరోజ్‌ఖాన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై 'ఇండియా' కూటమి ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని అనుమతించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నిపార్టీల నేతలతో చర్చించి తీర్మానంపై చర్చిస్తామని వెల్లడించారు. అయితే సర్కారును కూల్చివేసే బలం ప్రతిపక్షానికి లేనప్పుడు ఈ అవిశ్వాసానికి అర్థం లేదని అధికారపక్ష నేతలు వాదిస్తున్నారు. ఇదంతా రాజకీయం మాత్రమే అని కొట్టిపారేస్తున్నారు. అయితే అవిశ్వాసం అంటే ప్రభుత్వాన్ని కూల్చివేయడం మాత్రమే కాదని, అతి తీవ్రమైన సమస్యలపై ప్రభుత్వం చర్చించకుండా నిర్లిప్తంగా, నిష్క్రియాత్మక ధోరణిలో ఉన్నప్పుడు 'నో కాన్ఫిడెన్స్ మోషన్' ద్వారా సర్కార్‌ను తట్టిలేపడమే కాకుండా సమస్య తీవ్రతను తెలియచేయవచ్చని దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని విపక్ష నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంటులో సంఖ్యాబలాన్ని చూస్తే అవిశ్వాసం వీగిపోతుందని ఇట్టే తెలిసిపోతుంది.ఆ విషయం 'ఇండియా కూటమి'కి సైతం అవగతమే. 543 మంది సభ్యులు గల లోక్‌సభలో ప్రస్తుతం ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 330 మంది ఎంపిలు ఉన్నారు. కాంగ్రెస్‌తో కూడిన విపక్ష కూటమికి సుమారు 140 మంది ఎంపిల మద్దతు ఉన్నది. ఈ రెండు గ్రూపుల్లో లేని ఇతర పార్టీలకు 60 మంది ఎంపిలు ఉంటారు. అంటే ఈ అవిశ్వాసం నుంచి అధికార పక్షం ఈజీగా గట్టెక్కవచ్చు. ఈ పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందని, ప్రభుత్వం కూలిపోతుందని ఊహించే వారు ఎవరూ ఉండరు. అయితే మణిపూర్ అంశంపై చర్చ జరిగేలా విపక్షం ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఆయుధంగా చేసుకుంటున్నది.మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు నెలలుగా అంతర్యుద్ధమే జరుగుతున్నది. తెగలమధ్య తలెత్తిన వివాదం మూకుమ్మడిదాడులు, గృహదహనాలు, లూటీల వరకు వెళ్లింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్‌దేశాన్ని సిగ్గుపడేలా చేసింది. సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ విషయంపై యూరోపియన్ పార్లమెంట్ సైతం చర్చించింది.అయినా దేశంలో చర్చించకుండా చేయడాన్ని, ప్రధాని మౌనం వహిస్తుండటాన్ని ప్రతిపక్షం తప్పుపడుతున్నది. దీంతో మణిపూర్‌లో జరిగిన హింసాకాండతో సహా పలు అంశాలకు సంబంధించి ప్రధాని నుంచి సమాధానాలు రాబట్టేందుకు అవిశ్వాస తీర్మాన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తున్నది. ప్రజాస్వామ్యం మనుగడకు అవిశ్వాస తీర్మానాలు అవసరం. వాటిని స్వాగతించాలి. ఇలాంటి తీర్మానాలు పీరియాడిక్‌గా రావాలి. ప్రభుత్వాలు వాటిని ఎదుర్కొనితీరాలి. (తన ప్రభుత్వంపై ఆచార్య జెపి కృపలాని ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన వ్యాఖ్యలివి) ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనుకున్నా, కొన్ని కీలక అంశాలపై చర్చ జరగాలని భావించినా, విపక్ష పార్టీలు అరుదుగా అవిశ్వాస తీర్మానంపై స్పీకర్‌కు నోటీసు ఇస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదో కీలక ఘట్టం. చరిత్రను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వంపై 27 సార్లు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టారు. తాజా అవిశ్వాస తీర్మానం 28వది. 1962లో చైనాతో యుద్ధంలో భారత్ ఓడిపోవడంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వంపై ఆచార కృపలానీ 1963లో మొదటిసారిగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం వీగిపోయినా,నాలుగు రోజులపాటు 21 గంటలు చర్చ జరిగింది. సభలో బలాన్ని నిరూపించుకునే క్రమంలో విశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో ఓడిపోయి వీపీసింగ్, వాజపేయి ప్రభుత్వాలు మాత్రమే కూలిపోయాయి. మాజీప్రధాని ఇందిరా గాంధీ అత్యధికంగా 15సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు. 1979లోఅవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగకుండా ప్రధాని మొరార్జీ దేశాయ్ ముందుగానే రాజీనామా చేశారు.పివి నరసింహారావు సైతం మూడుసార్లు ఈ గండం నుంచి గట్టెక్కారు. భారతదేశానికి ఇప్పటి వరకు 14 మంది ప్రధానమంత్రులు పనిచేయగా, ఒక్క చౌదరి చరణ్‌సింగ్ మాత్రమే అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోలేదు. మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగేందుకు గల అన్ని మార్గాలను పరిశీలించామని, అవిశ్వాసం అనేది అత్యుత్తమ మార్గంగా కనిపించిందని విపక్ష కూటమి నేతలు చెబుతున్నారు. ఎన్డీయేను గద్దెదించడం కన్నా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నదే తమ లక్ష్యమని పేర్కొంటున్నారు. చర్చల్లో మణిపూర్‌లో అల్లర్లకు కారణాలు, ప్రభుత్వ వైఫల్యం, ఘటనల వాస్తవాలు అంటే అనేక అంశాలు తెరమీదకి వస్తాయని చెబుతున్నారు. అవిశ్వాస తీర్మానం వల్ల ఓటింగ్‌లో ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీలేదు. కాకపోతే చర్చల సందర్భంగా మోడీ వ్యవహారశైలిని, ఫెయిల్యూర్స్‌ను ప్రతిపక్షాలు ఎండగట్టడం ఖాయంగా కనిపిస్తున్నది. ●

# జీవవైవిధ్య సంరక్షణతోనే మానవ మనుగడ

నేదునూరి కనకయ్య

జనాభా పెరుగుదల అభివృద్ధి పేరున వనరులను మితిమీరి వినియోగించడం విచక్షణారహిత పారిశ్రామికీకరణ ఆధునిక సాంకేతిక విజ్ఞానం వినియోగించిన ఫలితంగా జీవవైవిధ్య పరిరక్షణ ఒక సంక్లిష్ట సవాల్‌గా పరిణమించింది. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పరిశ్రమల ఏర్పాటు కొరకు అడవుల నరికివేత యధేచ్ఛగా, గనుల తవ్వకం ప్రణాళికారహిత నగరీకరణ అణువిద్యుత్ కేంద్రాలు ప్లాస్టిక్ వినియోగం వ్యవసాయంలో మితిమీరి వాడుతున్న రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం మున్నగు తదితర అంశాలు జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా భూమిపై జీవిస్తున్న కోట్లాది జీవరాశుల్లో మూడింట రెండువంతులు అంతరించే ప్రమాదం ఉందని సర్వేలో తేలింది. ప్రకృతి మానవాళికి జీవనాధారం. మానవ ఆరోగ్యం, ఆహారం, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి శ్రేయస్సు ప్రకృతిపై ఆధారపడిఉంది. జీవవైవిధ్యం ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల ప్రకృతి సంక్షోభంలో పడింది. తత్ఫలితంగా ప్రపంచంలో 80లక్షల వృక్ష, 10లక్షల జంతుజాతులు అంతరించిపోయే ప్రమాదంఉందని అంతర్జాతీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పర్యావరణ రక్షణ పేదరిక నిర్మూలన సుస్థిర జీవనోపాధి సమాన అభివృద్ధి సాధించాలంటే జీవవైవిధ్యం బహుముఖ పాత్ర పోషిస్తుంది. భూగోళంపై ఉన్న వివిధ జీవుల మధ్యఉన్న భేదాన్ని జీవవైవిధ్యం అంటారు. నేడుమన భూమిపై అనేక మిలియన్ల వివిధజాతుల మీద జీవవైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాలు పరిమాణం. మనజీవన శైలితో పర్యావరణ కాలుష్యం పెరిగి భూగోళం వేడెక్కిపోతుంది. దాదాపు 20ఏళ్లలో ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు 150 శాతం మేర పెరిగాయని పర్యావరణ పరిశోధకులు వెల్లడించారు. వాతావరణ భూ భౌతిక వైపరీత్యాల వల్ల 13 లక్షల మంది మరణించారు. సముద్ర మట్టాలు సాగరాల ఆమ్లత పెరుగుతుంది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి దాదాపు 10 లక్షల మొక్కలు జీవజాతులు కనుమరుగయ్యే స్థితిపొంచి ఉంది. భూమి ఏర్పడి 350కోట్ల సంవత్సరాలైంది. ప్రపంచవ్యాప్తంగా కోటి 40 లక్షల జీవరాశులు ఉన్నాయి. వీటిల్లో 80 లక్షలు మాత్రమే గుర్తించాం. మనదేశంలో కేవలం 17 లక్షల జీవరాశుల సమాచారం మాత్రమే ఉంది. ప్రపంచవ్యాప్తంగా అధిక వృక్ష జలజీవరాశులు ఉన్న దేశాల్లో భారత్ 12వ స్థానంలో ఉంది. ఇప్పటికీ మనదేశంలో జీవవైవిధ్యంపై 60శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వాలు అవలంబించిన విధానాల వల్ల గత దశాబ్దాల్లో దేశంలో 50 శాతంపైగా అడవులు 70 శాతంపైగా జలవనరులు తగ్గిపోయినాయి. దీనితో జీవవైవిధ్యం దెబ్బతిని ఎన్నో జాతులు అంతరించిపోతున్నాయి. పిచ్చుక ప్రతి ఇంటిలో



కనిపించేది రానురాను అవి కనుమరుగైపోతున్నాయి. జీవులన్ని బతకాలి. భూమిపై ఉన్న ప్రాణులన్నీ బతకాలి మిగతా ప్రాణుల మీద జీవవైవిధ్యం ఆధారపడి ఉంది. అన్ని ప్రాణులకు ఆహారం దొరకాలంటే జీవులన్నీ బతకాలి. మహాత్మాగాంధీ చెప్పినట్లు మనిషిలో దురాశ లాభాపేక్ష వల్ల ప్రకృతి విధ్వంసానికి గురవుతుంది. లాభాల వేటలో పర్యావరణానికి హానిచేసే పారిశ్రామిక ఉత్పత్తులకు పారిశ్రామిక వేత్తలు పాల్పడటం కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట గ్రామీణ ప్రాంతాల్లో పంటల రక్షణ కొరకు రైతులు వాడుతున్న కరెంటు కంచెలు వేటగాళ్ల విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్నారు. మైనింగ్ 'క్వారీ పేలుళ్ల వల్ల వన్యప్రాణులు మరణిస్తున్నాయి. అడవుల నరికివేత అక్రమ కలప రవాణావల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. అంతరించిపోతున్న జీవ జాతులు అడవుల్లో వన్యప్రాణుల వేట సముద్రాలలో జలచరాలు వేటాడటం చిత్తడి నేలలు మాయం కావడం వల్ల జీవ వైవిధ్యం ప్రమాదంలో పడింది. నేటి వరకు భూమి మీద 14.36 లక్షల జాతులకు చెందిన జీవరాశులు ఉన్నట్లుగుర్తించారు. ప్రతియేటా 1.6కోట్ల ఎకరాల్లో అడవులు అంతరిస్తున్నాయి. 20వేల జాతులు కనుమరుగవుతున్నాయి. 75 శాతం పంటలు 24 శాతం క్షీరదాలు 12 శాతం పక్షి జాతులు అంతరించే దశలో ఉన్నాయి. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం ఉన్న భారతదేశంలో జీవవైవిధ్యం 8.1శాతంఉంది. జీవవైవిధ్యం రక్షణలో ప్రభుత్వనిర్లక్ష్యం రాజ్యమేలడం శోచనీయం.భారత రాజ్యాంగ అధికరణ 48(ఎ)ప్రకారం ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ చట్టాలను ప్రభుత్వం అమలుచేయాలి. ప్రకృతి పర్యావరణానికి నష్టంజరిగితే పౌరులు ప్రభుత్వానికి తెలియచేయాలి. పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రతి పౌరునికి జీవించే హక్కును ఇచ్చింది.జీవించేహక్కు భాగంగా మంచిగాలి, నీరు ఆరోగ్యకరమైన వాతావరణంలో బతికే హక్కు కూడా ఉంది. పౌరులు పర్యావరణ రక్షణ తమ విధిగా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆదివాసీల సంస్కృతి రక్షణ జీవ వైవిధ్యం భారతదేశంలో 53మిలియన్స్ ఆదివాసీలు కొండ జాతి గిరిజనులు నివసించే ప్రాంతాలలో జీవవైవిధ్యం రక్షణవారి సంస్కృతిలో భాగమైంది. దేశంలో 53 తెగలున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ మిజోరం నాగాలాండ్ ప్రాంతాలలో 80శాతం గిరిజనులు ఉన్నారు.జీవావరణం పర్యావరణం ప్రకృతి రక్షణమధ్య సంతులిత విధానాలను అమలుచేయాలి. జంతువులను, పక్షులను మొక్కలను రక్షించాలి. జంతు చర్మాలతో తయారుచేసిన వస్తువులను వాడకూడదు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఒక చెట్టును నరికితే 10చెట్లు నాటాలి. అన్న నిబంధనలను కచ్చితంగా అమలుచేయాలి. జీవవైవిధ్య వనరుల పరిరక్షణలో పౌరులు అందరూ భాగస్వాములు కావాలి. అటవీ వినాశనాన్ని అరికట్టాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి. ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. నేలకాలుష్యాన్ని భూమికోతను అరికట్టాలి. పారి శ్రామిక వ్యర్థాలను అరికట్టాలి. జీవ వైవిధ్యం సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఆర్థికపాలనవిధానాలను రూపొందించి అమలు చేయాలి. ●

# పిల్లలను తాకట్టు పెట్టి టమాటాలతో పరార్, ఒడిశాలో నయా మోసం



**భువనేశ్వర్, ఆగస్టు 1:** టమాటా ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది వాటిని కొనడం మానేశారు. కొంతమంది మాత్రం కొత్తరకం మోసాలకు పాల్పడుతూ టమాటాలను ఎత్తుకెళుతున్నారు. టమాట లారీ బోల్తా పడడంతో పోలీసులు కాపలాగా ఉన్నారని వాహనం బోల్తా పడడంతో గాయపడిన డ్రైవర్‌ను పట్టించుకోకుండా టమాటాలు తీసుకెళ్లిన జనం వంటి వార్తలు చూస్తూనే ఉన్నాం. ఒడిశాలో మాత్రం ఓ కొత్త రకం మోసం బయటపడింది. టామాటా వ్యాపారిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించాడు. తనతో వచ్చిన ఇద్దరు పిల్లలను షాపు దగ్గర కూచోబెట్టి నాలుగు కిలోల టమాటాలతో పరారయ్యాడు. కటక్‌లోని ఛత్రబజార్ ఏరియాలో ఉన్న ఓ కూరగాలయల దుకాణంలో ఈ ఘటన జరిగింది. ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన ఓ వ్యక్తి నాలుగు కిలోల టమాటాలు తీసుకున్నాడు. మరో పది కిలోలు కూడా కావాలని చెప్పాడు. ఆపై బ్యాగు తీసుకొస్తానని అప్పటి వరకు తన పిల్లలు ఇక్కడే ఉంటారని నాలుగు కిలోల టమాటాలతో వెళ్లిపోయాడు. ఎంతసేపటికి తిరిగి రాలేదు. దాంతో వ్యాపారి అనుమానించాడు. పిల్లలను విచారించడంతో తన అనుమానం నిజమేనని నిర్ధారణ అయింది. తమను తీసుకొచ్చిన వ్యక్తి ఎవరో అసలు తమకు తెలియదని ఆ పిల్లలు చెప్పారు. పని ఇప్పిస్తానని చెరో రూ.300 ఇస్తానని చెప్పడంతో ఆయనతో కలిసి వచ్చామని వివరించారు. తమను ఇక్కడ కూర్చోబెట్టి వెళ్లిపోయాడని చిన్నారులు బోరుమన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది. అందులో 68,34,149మంది కోలుకున్నారు. 71,946 మంది మరణించారు.

# ప్రధాని మోడీకి లోకమాన్యతిలక్ పురస్కారం

## అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ రాష్ట్రాలు :పిఎం

**పూణె, ఆగస్టు 1:** దేశంలోని రెండు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అభివృద్ధిని నిర్లక్ష్యంచేసాయని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలప్రభుత్వాలు అభివృద్ధిపట్ల ఏమాత్రం శ్రద్ధచూసపించలేదన్నారు. పూణెలో లోకమాన్యతిలక్ పురస్కారం సీక్వకరించిన తర్వాత మోడీ రెండు పూణె మెట్రోరైళ్లను ప్రారంభించారు. 15వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. కర్ణాటక ప్రభుత్వం తమవద్ద అభివృద్ధికి నిధుల్లేవని అంగీకరించిందని, రాజస్థాన్‌లో కూడా అదేపరిస్థితి ఉందని, ఈ రాష్ట్రాలు భారీ రుణభారంతో సతమతం అవుతున్నాయని, అందువల్లనే అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోయాయయన్నారు. బెంగళూరు వాస్తవానికిగ్లోబల్ ఇన్వెస్టర్లకు కేంద్రం అని ఐటిహబ్ అని రాష్ట్రప్రభుత్వ నిష్క్రియ కార్యాచరణవల్లనే ఈపరిస్థితి దాపురించిందన్నారు. ఏపార్టీ అయినా తన స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర ఖజానాలను ఖాళీచేస్తే ప్రజలపైనే ఆభారం పడుతుందని మోడీ పేర్కొన్నారు. ఇపుడు అదేపరిస్థితి రాజస్థాన్‌లో మనంచూస్తున్నామని, అక్కడ అభివృద్ధి ప్రాజెక్టులన్నీ స్తంభించిపోయాయయన్నారు. గవర్నర్ రమేష్‌బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి రెండు మెట్రో ప్రాజెక్టులనుప్రారంభించారు. డిప్యూటిసిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్, శాసనమండలి డిప్యూటీఛైర్మన్‌న ఈలమ్ గోర్హే, మంత్రులు చంద్రకాంత్ పాటిల్, దిలీప్ వాల్సే పాటిల్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డిప్యూటి ఫడ్నవిస్ మాట్లాడుతూ గతేడాది మార్చిలో వచ్చినపుడు పూణె మెట్రోను ప్రధాని మోడీ ప్రారంభించారని, ఇపుడు హాజరయిన మేం ముగ్గురం కూడా విభిన్న హోదాల్లో వచ్చామని, తాను ప్రతిపక్ష నేతగా ఉన్నానని, అజిత్‌పవార్ డిప్యూటి సిఎంగా ఉన్నారని, ఏక్‌నాథ్‌షిండే పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నారని గుర్తుచేసారు. ఇపుడు ముగ్గురం కూడా సమిష్టిగా కలిసి వచ్చామని, పూణే ప్రజల కలల సాకారంచేసేందుకు సమిష్టికృషితో ఉన్నట్లు తెలిపారు.



# ఢిల్లీపాలన సేవల నియంత్రణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించిన్ ది గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెర్రిటోరీ ఆఫ్ ఢిల్లీ 2023' బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఓవైపు మణిపూర్ అంశంలో ఉభయసభల్లోనూ ప్రతిష్టంభన పరిస్థితులు కొనసాగుతుండగా, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీకి సంబంధించిన ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారాన్ని లోక్‌సభకు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. అంతేకాకుండా చట్టాన్ని తీసుకొచ్చే అధికారం కేంద్రానికి ఉందని సుప్రీంకోర్టు కూడా గతంలో స్పష్టం చేసిందని చెప్పారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఢిల్లీ ప్రభుత్వం బిల్లును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని, ఈ బిల్లును తీసు కొచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌ను కోరారు. దీనిపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ బిల్లును తీసుకురావడాన్ని సమాఖ్య విధానంపై దాడిగా కాంగ్రెస్ అభివర్ణించింది. 'ఢిల్లీ సర్వీసెస్ బిల్లు' అప్రజాస్వామికమని, సమాఖ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కెసి వేణుగోపాల్ విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఈ బిల్లును తీసుకొచ్చారని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. దేశంలో సమాఖ్య విధానంపై దాడి ఆమోదయోగ్యం కాదని, రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా మండిపడ్డారు. ఇవాళ ఈ ఢిల్లీపై దాడి జరుగుతోందని, రేపు ఏ రాష్ట్రంలోనైనా జరగొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. దేశ రాజధానిలోని పరిపాలన సేవలపై నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కి అప్పగించేలా కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చినప్పటి నుంచి ఢిల్లీ ప్రభుత్వం దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విపక్షాలను కూటగట్టే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ సహా పలు విపక్షపార్టీలు అతడికి మద్దతు తెలిపాయి. ఢిల్లీ పరిపాలన సేవల బిల్లు లోక్‌సభకు చేరిన నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఢిల్లీలో గ్రూపు-ఎ అధికారుల బదిలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలకుగానూ నేషనల్ కేపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీ' ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఆప్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై నియంత్రణాధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని మే 11న తీర్పు వెలువడింది. ఆ నేపథ్యంలో అదే నెల 19న కేంద్రం ఆర్డినెన్స్ జారీచేసింది. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు జరుగుతుండడంతో దానిని బిల్లు రూపంలో కేంద్రం ప్రవేశపెట్టింది.



# మూసేవాలా హత్య కేసు భారత్‌కు మరో నిందితుడు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని భారత్‌కు తీసుకువచ్చారు. సచిన్ బిష్ణోయ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీస్ ప్రత్యేక సెల్ మంగళవారం అజర్‌బైజాన్ నుంచి దేశానికి రప్పించింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారు లు వెల్లడించారు. గతే దాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. స్నేహి తులతో కలిసి సిద్ధూ మాన్సా జిల్లాల్లోని తన స్వగ్రామానికి వెళ్తుండగా, కొందరు అడ్డగించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ఇప్పటి వరకు పోలీసులు పలువురిని అరెస్టు చేశారు.

# సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం

## 17 మందిమృతి

## మరికొందరికి తీవ్రగాయాలు

**థాణే,ఆగస్టు 1:** నిర్మాణపనుల్లో వినియోగించిన గర్డర్ లాంచింగ్‌మెషిన్ కూలిపోవడంతో రిగిన ప్రనమాదంలో కనీసం 17 మంది చనిపోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. థాణేలోని షాపూర్‌లో ఈ సంఘటన నమోదయింది. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌హైవే మూడోఒదశ నిర్మాణపనులకోసం ఈ గర్డర్‌ను వినియోగించారు. ఈ ప్రమాదం మంగళవారం తెల్లవారురూమున జరిగింది. షాపూర్ తహసీల్‌లోని సార్లాంబే గ్రామంలో ఈ ప్రమాదంజరిగిందని పోలీసులు తెలిపారు. మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ప్రమాదంపై ది (గ్ర ా్ర) ం తి ని వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి ఐదు లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి చికిత్స ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. మంగళవారం తాను ప్రధాని కార్యక్రమం కారణంగాప ఊణెలో ఉన్నానని, ఈ వార్త తెలిసిన వెంటనే అవాక్కయినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఈసంఘటనపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రెండులక్షలపరిహారం గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతంప్రమాద స్థలంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ స్థానిక యంత్రాంగం పనిచేస్తోంది. ప్రత్యేక పనులకోసం వినియోగించే మొబైల్ గాంట్రీ క్రేన్‌ను కేవలం వంతెలన నిర్మాణప్రాజెక్టుల్లోనే వినియోగిస్తారు.

పోలీసులు, ఫైర్‌బ్రిగేడ్ సిబ్బంది స్పాట్‌కువెళ్లి రక్షణ చర్యల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలోమృతుల సంఖ్య మరింతగా పెరుగుతుందని ప్రమాద స్థలంలో ఉన్న అధికారులు పేర్కొంటున్నారు.



# ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి వెళ్లారు. ఇది దేశంలోనే అతిపెద్ద కూరగాయల హోల్‌సేల్ మార్కెట్. అక్కడ కూరగాయలు, పండ్ల వ్యాపారులు, స్థానికులతో రాహుల్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కూరగాయల ధరలపై రాహుల్ వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మా రింది. రాహుల్ గాంధీ గత శనివారం ట్విట్టర్ ఖాతాలో ఆజాద్‌పూర్ మార్కెట్‌కు సంబంధించిన ఓ విడియోను పంచుకున్న తర్వాత ఆ ఆకస్మిక పర్యటన చోటు చేసుకుంది. ఆయన పంచుకున్న విడియోలో ఓ వక్యక్తి కన్నీటి పర్యంతమైన దృశ్యం కనిపిస్తోంది. 'దేశాన్ని రెండు వర్గాలుగా చీల్చారు. ఒకవైపు అధికారాన్ని కాపాడుకునే వాళ్లు. మరోవైపు సాధారణ వ్యక్తి. ఎవరి సలహాలతో దేశ విధానాలను రూపొంది స్తు న్నారు. కూరగాయలు, నిత్యావసరాలు కనీస ధరలలో సామాన్యులకు అందడం లేదు. పేద, ధనిక మధ్య తారతమ్యం లేకుండా చూడాలి. సామాన్యుల కన్నీళ్లను తుడవాలి' అన్నారు.



# డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు చేరిన రెండువేల నోట్లు!

## 88శాతం జమ అయ్యాయని ఆర్బీఐ వెల్లడి

**ముంబయి,ఆగస్టు 1:** రద్దుచేసిన 2వేల రూపాయల కరెన్సీ నోట్లలో 88శాతం డిపాజిట్లరూపంలో బ్యాంకులకు చేరినట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గడచిన మేనెలలో రెండువేల నోట్ల చెలామణిని నిలిపివేస్తున్నట్లు బ్యాంకుప్రకటించిన తర్వాత సెప్టెంబరు 30వ తేదీలోపు ఈ నోట్లను మార్పిడిచేసుకోవాలని ఆర్బీఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా రెండువేల నోట్లు సుమారు 42 వేల కోట్లవిలువైనవి చెలామణిలో ఉన్నాయి. ఆర్బీఐ గణాంకాలను పరిశీలిస్తే ఈ మొత్తంలో 88శాతం విలువైన రెండువేల కరెన్సీ నోట్లు బ్యాంకులకు డిపాజిట్లరూపంలో అందాయని వెల్లడించింది. మొత్తం రెండువేల రూపాయల కరెన్సీ నోట్ల విలువలు 3.56 లక్షల కోట్ల వరకూ ఉనాఉ్నయి. అదే మార్చినెలాఖరు వరకూ ఉన్న చెలామణిని పరిశీలిస్తే 3.62 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తెలిపింది. ఈ వివరాలను బట్టిచూస్తే నోట్ల చెలామణి గణనీయంగా తగ్గిపోయింది. అంతేకాకుండా ఇక స్వల్ప మొత్తం మాత్రమే ఉన్నట్లు కూడా ఆర్బీఐ నివేదికను బట్టి తెలుస్తోంది. గత మే 19వ తేదీనుంచి రెండువేలరూపాయల నోట్లను చెలామణి నిలతిపివేస్తున్నట్లు ప్రకటించింది. వివిధ బ్యాంకులనుంచి అందిన నివేదికలను బట్టిచూస్తే మొత్తం జులై 31వ తేదీలోపు బ్యాంకులకు 3.14 లక్షలకోట్లు జమ అయ్యాయని, అదే జులై 31వ తేదీనాటికి 0.42 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్ని బట్టిచూస్తే 88శాతం రెండువేల నోట్లు డిపాజిట్లరూపంలో బ్యాంకులకు అందినట్లు రిజర్వుబ్యాంకు వివరించింది. 87శాతం డిపాజిట్లు, మిగిలిన 3శాతం ఇతర చిన్న డినా మినేషన్ నోట్లకు మార్పిడిచేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండునెలలను కూడా కస్టమర్లు వినియోగించుకుని తమ వద్ద ఉన్న రెండువేల బ్యాంకు నోట్లను మార్పిడిచేసుకోవాలని, సెప్టెంబరు 30వ తేదీవరకే గడువు ఉన్నట్లు స్పష్టం చేసింది.చ మార్చి 2017కు ముందు రెండువేల డినామినేషన్ బ్యాంకనోట్లను నాలుగైదేళ్లపాటు మాత్రమే కాలపరిమితి ఉంటుందని కూడా స్పష్టంచేసింది. లాంటి నోట్లు చెలామణిలో ఉన్నవి రానురాను తగ్గడం ప్రారంభించాయి. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలనోట్లు చెఆమణిలో ఉన్నాయి. అప్పటినుంచి చూస్తే ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 3.62 లక్షలకోట్లకు తగ్గిపోయాయి. మొత్తం కరెన్సీ చెలామణిలో 10.8శాతం మాత్రమే రెండువేల నోట్ల వాటా ఉంది. ఆనాడు ఆర్థిక వ్యవస్థలోని కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఈ ఎక్కువ డినామినేషన్ కరెన్సీ నోట్లు ప్రచురించి విడుదల చేసారు. ఈనోటు విడుదలతోపాటే రూ.500, రూ.1000 బ్యాంక్ నోట్లను నిలిపివేసిందిజ. ఆతర్వాత సంవత్సరాల్లో ఈ రెండువేల నోట్లను ఎక్కువగా లావాదేవీలకు వినియోగించడంలేదని తేలింది. ఇతర డినామినేషన్లు ఉన్న కరెన్సీ నోట్లు అంటే 500, 200,100 నోట్లు చెలామణి ఎక్కువ అవుతున్నట్లు గుర్తించింది. దీనితో ఆర్బీఐ 2000 రూపాయలనోట్లను చెలామణినుంచి విత్‌డ్రా చేయాలని నిర్ణయించింది. మే 19వ తేదీ నోటిఫికేషన్ జారీ చేసింది. డిపాజిట్లు చేసుకోవడం లేదా చిన్న నోట్లకు మార్చుకోవడం వంటి సెప్టెంబరు 30 గడువు తేదీగా నిర్ణయించింది.

# మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి ఫోకస్

## ఎస్సీ ఓటుబ్యాంకు రాబట్టేందుకు కమలం పెద్దల వ్యూహం

**రాయ్‌పూర్,ఆగస్టు 1:** ఎన్నికలు జరగనున్న మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి దళితమోర్చా ప్రత్యేక వ్యూహం సిద్ధంచేస్తోంది. ఛత్తీస్‌ఘర్ రాజధానిలో మంగళవారం ఇందుకోసం వ్యూహాత్మక భేటీ నిర్వహించింది. ఛత్తీస్‌ఘర్; మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ మోర్చా వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలపైనా ఫోకస్ పెంచింది. మొత్తం 79 స్థానాలు ఈమూడు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఛత్తీస్‌ఘర్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 35, రాజస్థాన్‌లో 34స్థానాలు ఎస్సీలకు రిజర్వు అయి ఉన్నాయి. బిజెపి నాయకుల అంచనాలప్రకారం 80 మంది సీనియర్ ఎస్సీ బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు. బిజెపి సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి బిఎల్ సంతోష్, జాతీయ నిర్వాహకులు వి.సతీష్, జాతీయ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య, ఎస్సీ మోర్చా 35 రాష్ట్రాల ఇన్‌ఛార్జిలు కూడా వస్తున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి చేపట్టిన అభివృద్ధి, కీలక నిర్ణయాలను విస్తృత ప్రచారంచేయాలని, ఎస్సీ సంక్షేమానికి చేసిన కృషిని కూడా ప్రజలకు వివరించాలని, బలంగాప్రజల్లోకి తీసుకెళ్లాలనినిర్ణయించారు. అలాగే ఎస్సీ వర్గీయులు ఎదుర్కొన్న అరాచకాలను, దళిత మహిళలపై జరిగిన లైంగిక హింస కేసులు కూడా ప్రస్తావించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పాలిత ఈ మూడు రాష్ట్రాల్లో ఎస్సీ మోర్చా ప్రత్యేకించి వీటినే ప్రచార అజెండాగా తీసుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే రాజస్థాన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నవిన్ మార్కెండేయ్ అన్నారు. 2018 ఎన్నికల్లో పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉందని, కేవలం రెండు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుందని, అధికారంలోని కాంగ్రెస్ ఏడుస్థానాలు గెలిచిందని నేతలు గుర్తుచేసారు. 2013లో బిజెపి మొత్తం తొమ్మిది ఎస్సీ రిజర్వుడుస్థానాలను గెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ ఛత్తీస్‌ఘర్, పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లలో తన ఉనికిని కోల్పోతున్నదని, ఆ పార్టీ కేడర్ మద్దతును మనం చూరగొనాలని పార్టీనేతలు పేర్కొంటున్నారు. బిఎస్‌పి, కాంగ్రెస్ ఎస్సీ ఓట్ల మద్దతును సాధించేందుకు ఇపుడు బిజెపి కసరత్తులు షురూచేసిందని రాజకీయ విశ్లేషకులు అశోక్ తోమర్ అన్నారు. ఈ సమావేశం ప్రత్యేకించి ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తుందని పార్టీకిమేలుచేస్తుందని చెపుతున్నారు. రాజస్థాన్‌లో అయితే రాష్ట్రజనాభాలో 18శాతం ఎస్సీ వర్గీయు లున్నారు. మధ్యప్రదేశ్‌లో కూడా 16శాతం ఎస్సీ జనాభా ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సంత్ రవిదాస్ సమరస్థాయాత్రను ప్రారంభించింది. 2018 ఎన్నికల్లో బిజెపి 35 ఎస్‌సి రిజర్వుడు స్థానాల్లో 20స్థానాలను గెలుచుకోగలిగింది. ఇపుడు ఈమూడు రాష్ట్రాల్లోని 79స్థానాలపైనే బిజెపి కన్నేసింది.

# బిఎసి మీటింగ్ బాయ్‌కాట్ చేసిన ఇండియా కూటమి

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** విపక్ష ఐక్యకూటమి ఇండియా లోక్‌సభ బిజినెస్ సలహా కమిటీ సమావేశంనుంచి వాకౌట్ చేసింది. స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగినీ బిఎసి సమావేశంనుంచి వాకౌట్‌చేస్తూ వెంటనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసింది. ఈనెల 8, పది తేదీల్లో లోక్‌సభల్లో అవిశ్వాసంపై ,చర్చను ప్రవేశపెడతామని ఇప్పటికేస్పీకర్‌ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీకూడా ఈ అవిశ్వాసంప్రతిపాదనపై తన సమాధానం అదేరోజు ఇస్తారు. ఈ నిర్ణయం లోక్‌సభ బిఎసి సమావేశంలో తీసుకున్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ విప్ మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ ఇండియా కూటమి పార్టీలు ప్రధాని నరేంద్రమోడీ సభలో ఉండాలని డిమాండ్‌చేస్తూ తాము సభలో నిరసన తెలపడంతో సభ వాయిదాపడిందని, మణిపూర్ అల్లర్లపై ప్రధాని నేరుగా సమాధానం ఇవ్వాలని విపక్ష కూటమి పట్టుబట్టింది. 16వ లోక్‌సభలో ఆనాడు తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిందని, ఆతర్వాతరోజే ఈప్రతిపాదనను అజెండాలో ,చేర్చారని అన్నారు. ఇపుడు కావాలని జాప్యంచేస్తున్నారని, ఇది సమంజసం కాదని అన్నారు. అందువల్లనే ఇండియా భాగస్వామ్య పార్టీలన్నీ కూడా ఈ కమిటీ సమావేశాన్ని వాకౌట్‌చేసినట్లు కాంగ్రెస్ ఠాకూర్ తెలిపారు.


**CSB Bank**

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold. auctiontiger.net on 10th August 2023 at 11 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-08-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 251 | KOTHAPETA | BOKKA VENKATESWARARAO | 7508313 | 1 | 102424.64 | 22.7 |
| 252 | KOTHAPETA | BONTHU LOVARAJU | 7558701 | 1 | 109394.64 | 24.4 |
| 253 | KOTHAPETA | CHAKKA ACHYUTA RATNAM | 7487056 | 1 | 182325.35 | 39.3 |
| 254 | KOTHAPETA | CHAKKA KRISHNA TAYARU | 7487157 | 1 | 282981.32 | 61 |
| 255 | KOTHAPETA | GOLAKOTI DHARMA RAO | 7457103 | 1 | 14020.85 | 3 |
| 256 | KOTHAPETA | GRANDHI SURYAKRANTI | 7479365 | 1 | 289050.98 | 67.9 |
| 257 | KOTHAPETA | GUBBALA NAGA LAXMI | 7509543 | 1 | 147232.93 | 32.7 |
| 258 | KOTHAPETA | ISUKAPATLA DHANA RAJU | 7487570 | 1 | 17639.93 | 3.8 |
| 259 | KOTHAPETA | ISUKAPATLA VENKATESWARA RAO | 7490438 | 1 | 85797.21 | 18.6 |
| 260 | KOTHAPETA | KOLLAPU BALAKRISHNA | 7580470 | 1 | 32251.44 | 7.3 |
| 261 | KOTHAPETA | KOPPISETTI SAI SRINIVAS | 4486430 | 1 | 95973.47 | 21.5 |
| 262 | KOTHAPETA | KOSURI SRINU | 7589582 | 1 | 114807.06 | 26.8 |
| 263 | KOTHAPETA | KUDUPUDI PURNIMA | 7423403 | 2 | 571128.06 | 130.2 |
| 264 | KOTHAPETA | KUDUPUDI VIJAYA LAKSHMI | 7426480 | 1 | 413351.94 | 93 |
| 265 | KOTHAPETA | MAMIDISETTI SURYAKUMARI | 4473369 | 1 | 29982.73 | 6.6 |
| 266 | KOTHAPETA | MANGINA MANIKANTA | 7426227 | 1 | 56807.31 | 13.2 |
| 267 | KOTHAPETA | MATTA MURALIKRISHNA | 7497719 | 3 | 469860.1 | 101.2 |
| 268 | KOTHAPETA | NAKKA RAJUBABU | 7447241 | 1 | 79944.35 | 18.8 |
| 269 | KOTHAPETA | PILLI SRINU | 7515618 | 1 | 18584.74 | 4.1 |
| 270 | KOTHAPETA | PIPPARA UMA MAHESWARI | 7492059 | 1 | 172715.25 | 37.5 |
| 271 | KOTHAPETA | S M KARTHIK RAYUDU | 7480100 | 1 | 62820.11 | 14 |
| 272 | KOTHAPETA | SUDANA SRIDIVYA | 7490730 | 1 | 278413.37 | 60.4 |
| 273 | KOTHAPETA | VANDE MAALAXMI | 7508834 | 1 | 57656.68 | 12.7 |
| 274 | KOTHAPETA | YADLA BALASUNDARAM | 4475901 | 1 | 21468.33 | 4.7 |
| 275 | KOTHAPETA | YANDAMOORI VAMSI | 7495349 | 1 | 16133.41 | 3.5 |
| 276 | ANAPARTHI | ADDANKI GANESH | 4496199 | 1 | 33451.82 | 7.5 |
| 277 | ANAPARTHI | ADDINKI SANTOSH | 4528710 | 1 | 22383.09 | 6.3 |
| 278 | ANAPARTHI | ANUSURI SHESHU | 4526667 | 1 | 78127.06 | 18.3 |
| 279 | ANAPARTHI | BARLA NARAYANARAO | 4485514 | 1 | 65891.41 | 14.8 |
| 280 | ANAPARTHI | BEDAMPUDI SHANTI BABU | 4528268 | 1 | 46870.53 | 11 |
| 281 | ANAPARTHI | CHITIKINENI SUBRAHMANYAM SUBRAMANYAM | 4522041 | 1 | 77091 | 17.5 |
| 282 | ANAPARTHI | DANGETI NAGESWARARAO | 4426198 | 1 | 32523.92 | 7.6 |
| 283 | ANAPARTHI | DASARI SAI RAM | 4469066 | 2 | 124003.05 | 27.6 |
| 284 | ANAPARTHI | DHANIMIREDDY DURGAPRASAD | 4467913 | 1 | 103653.33 | 23.1 |
| 285 | ANAPARTHI | ELI JEEVAN PRAKASH | 7504166 | 1 | 81413.22 | 19.3 |
| 286 | ANAPARTHI | GURAJA REVATHI | 4506789 | 1 | 51911.62 | 11.6 |
| 287 | ANAPARTHI | ISSAKOTI VENKANNA | 4397990 | 2 | 41304.63 | 9.5 |
| 288 | ANAPARTHI | JATLA SURYA CHANDRA RAO | 4498894 | 1 | 101771.34 | 22.7 |
| 289 | ANAPARTHI | KANCHARLA VEERA VENKATA SUBBARAO | 4435585 | 1 | 58405.41 | 13.2 |
| 290 | ANAPARTHI | KOLLI LINCOLN BABU | 7583258 | 1 | 89600.36 | 20.3 |
| 291 | ANAPARTHI | KUDIPUDI AYYAPPA SWAMI | 4500547 | 1 | 226322.91 | 50.7 |
| 292 | ANAPARTHI | MATHSA VIMALA | 4462204 | 1 | 171198.73 | 38.2 |
| 293 | ANAPARTHI | MATTEY ARUNAKUMARI | 7480080 | 1 | 289324.8 | 65.9 |
| 294 | ANAPARTHI | MENTULA RAJU | 7410830 | 1 | 202684.7 | 45.1 |
| 295 | ANAPARTHI | NULAKANI VENKATESH | 4471650 | 1 | 110834.6 | 24.5 |
| 296 | ANAPARTHI | PATHAN SALMANKHAN | 4498736 | 1 | 168797.75 | 37.6 |
| 297 | ANAPARTHI | SHEIK SATAR BI | 7504485 | 3 | 243370.31 | 54.6 |
| 298 | ANAPARTHI | TADI SATYAVATHI | 4467504 | 2 | 109403.6 | 24.1 |
| 299 | ANAPARTHI | UNDRASAPU SATYANARAYANA | 4514368 | 1 | 56422.13 | 12.53 |
| 300 | ANAPARTHI | VEMAGIRI VENKATESH | 7452919 | 2 | 87355.11 | 19.8 |
| 301 | ANAPARTHI | VOGIREDDY SURAREDDY | 4499194 | 1 | 135830.94 | 30.3 |
| 302 | ANAPARTHI | VYDARSULA UMAMAHESWARI | 4499180 | 1 | 115961.22 | 25.9 |
| 303 | ANAPARTHI | VYDARSULA VENKATARAMANA | 4498486 | 1 | 102439.42 | 22.9 |
| 304 | ANAPARTHI | YAMANA SATISH KUMAR | 4523122 | 2 | 173236.96 | 40.3 |
| 305 | JAGGAMPETA | ADABALA SIVANNARAYANA | 7454951 | 3 | 224422.61 | 51.5 |
| 306 | JAGGAMPETA | ADABALA SRAVANA TULASI | 7428780 | 1 | 85610.68 | 19.9 |
| 307 | JAGGAMPETA | ADABALA VASU | 4422567 | 1 | 39467.87 | 9.3 |
| 308 | JAGGAMPETA | AKASAPU VEERA ANANTHA LAKSHMI | 7527357 | 1 | 515690.71 | 115.4 |
| 309 | JAGGAMPETA | AKULA SATYAVENI | 4522646 | 1 | 216416.95 | 49.8 |
| 310 | JAGGAMPETA | ANUPOJU GOWRIKUMARI | 4478488 | 1 | 173552.52 | 39 |
| 311 | JAGGAMPETA | ANUPOJU NARESH KUMAR | 7415344 | 1 | 187207.32 | 43.3 |
| 312 | JAGGAMPETA | ARUGOLLU SRINIVASA RAO | 4498206 | 1 | 157074.52 | 36.4 |
| 313 | JAGGAMPETA | ARUGOLLU SRINU | 4501176 | 1 | 10417.07 | 2.3 |
| 314 | JAGGAMPETA | BATTINA SRINIVASA RAO | 4427968 | 1 | 28209.73 | 6.5 |
| 315 | JAGGAMPETA | BATTULA RAJANIKUMAR | 4382176 | 2 | 77381.18 | 17.9 |
| 316 | JAGGAMPETA | BEEDELA NAGAMANI | 4482435 | 1 | 96790.09 | 23.09 |
| 317 | JAGGAMPETA | BOBBARA VEERABABU | 4518024 | 1 | 47328.18 | 11 |
| 318 | JAGGAMPETA | BONTHU DIVYA | 7542136 | 3 | 400835.49 | 87.9 |
| 319 | JAGGAMPETA | CHAGANTI SATYANARAYANAMMA | 7513102 | 1 | 198284.97 | 46.9 |
| 320 | JAGGAMPETA | CHERUKURI LAXMI | 4507129 | 1 | 131157.2 | 29.5 |
| 321 | JAGGAMPETA | CHITHARAPU GANESH | 4524039 | 1 | 34811.49 | 8.2 |
| 322 | JAGGAMPETA | DESINEEDI SURIBABU | 4528937 | 1 | 122618.37 | 29 |
| 323 | JAGGAMPETA | DEVAVARAPU PAPARAYUDU | 4492900 | 1 | 97142.59 | 22 |
| 324 | JAGGAMPETA | DOLLA VEERA VENKATA RAMANA | 4489107 | 3 | 44243.28 | 11.3 |
| 325 | JAGGAMPETA | DURGABABU BURA | 4479673 | 1 | 22995.65 | 5.2 |
| 326 | JAGGAMPETA | GANDREDDY SUJATHA | 7517536 | 1 | 79535.55 | 18.3 |
| 327 | JAGGAMPETA | GEDDAM CHINNARAO | 4523295 | 2 | 51647.17 | 12.4 |
| 328 | JAGGAMPETA | GINJAALA LOVALAXMI | 4435806 | 1 | 29965.76 | 7.2 |
| 329 | JAGGAMPETA | GOPI SWAMI | 4521206 | 1 | 36996.36 | 8.8 |
| 330 | JAGGAMPETA | HANUMANTHU VEERA BABU | 4512665 | 1 | 56906.78 | 14.2 |
| 331 | JAGGAMPETA | ISARAPU SRINIVASARAO | 4496390 | 2 | 160930.39 | 37.3 |
| 332 | JAGGAMPETA | JAKKA MANI KUMAR | 7554966 | 1 | 61941.61 | 14.2 |
| 333 | JAGGAMPETA | KAATE KUMARI | 4417182 | 1 | 102463.65 | 24.4 |
| 334 | JAGGAMPETA | KADITHI NAGARJUNA | 4520581 | 3 | 182616.47 | 42.6 |
| 335 | JAGGAMPETA | KALIDINDI NAGABABU | 4524060 | 1 | 25881.79 | 6.7 |
| 336 | JAGGAMPETA | KAMMILA SATYA NARAYANA | 4518202 | 1 | 33810.49 | 7.7 |
| 337 | JAGGAMPETA | KAMMILA VEERA VENKATA SATYANARAYANA | 4508622 | 1 | 214028.52 | 48 |
| 338 | JAGGAMPETA | KANDULA RENUKA | 4479733 | 1 | 49635.36 | 11.2 |
| 339 | JAGGAMPETA | KAPAVARAPU VEERA VENKATA CHAKRARAO | 4418293 | 1 | 63663.8 | 14.3 |
| 340 | JAGGAMPETA | KARANAM SATISH | 4480996 | 1 | 118618.96 | 27.3 |
| 341 | JAGGAMPETA | KARRI GAYATHRI | 4390005 | 1 | 39634.6 | 8.9 |
| 342 | JAGGAMPETA | KARRI KARUNA KUMAR | 7569345 | 2 | 383265.85 | 86.1 |
| 343 | JAGGAMPETA | KODI SUREKANTHAM | 7381385 | 1 | 43267.05 | 10 |
| 344 | JAGGAMPETA | KUDUMULA KISHOR | 4419614 | 1 | 68717.59 | 15.5 |
| 345 | JAGGAMPETA | KUNCHE RAJAVENI | 7489858 | 1 | 131063.52 | 30.8 |
| 346 | JAGGAMPETA | KUNCHE RAJU | 7526566 | 1 | 49040.12 | 11.5 |
| 347 | JAGGAMPETA | KUNCHE VEERA DURGARAO | 7506344 | 2 | 22246.17 | 5.4 |
| 348 | JAGGAMPETA | KUNCHE VENKAYAMMA | 4522381 | 3 | 182437.45 | 43.47 |
| 349 | JAGGAMPETA | KUPPA TATAJI | 4506780 | 1 | 39742.37 | 11.5 |
| 350 | JAGGAMPETA | KURIDI PRASADH | 4508568 | 1 | 100855.44 | 22.7 |
| 351 | JAGGAMPETA | LAAVETI RAJU | 4525418 | 1 | 129641.54 | 30.6 |
| 352 | JAGGAMPETA | LAKKOJU SIVA DURGA KALYANI | 7583211 | 1 | 311676.44 | 71 |
| 353 | JAGGAMPETA | MALLUVALASA ANILKUMAR | 7591131 | 1 | 540024.46 | 130.2 |
| 354 | JAGGAMPETA | MARUKURTHI LOVARAJU | 7428490 | 1 | 140546.45 | 32.8 |
| 355 | JAGGAMPETA | MUMMANA DURGA PRASAD | 4449504 | 2 | 147248.99 | 34.4 |
| 356 | JAGGAMPETA | MUMMANA SURIBABU | 4500303 | 1 | 123349.65 | 28.5 |
| 357 | JAGGAMPETA | NANGANA SATYANARAYANA | 7544223 | 1 | 62530.41 | 14.7 |
| 358 | JAGGAMPETA | NEETIPALLI SUMAN BABU | 4527219 | 1 | 66429.18 | 15.7 |
| 359 | JAGGAMPETA | NERELLA SATISH | 4491113 | 1 | 16571.97 | 3.7 |
| 360 | JAGGAMPETA | PALLAMSETTI VEERA VENKATA SUBRAHMANYAM | 4525455 | 1 | 33650.62 | 8 |
| 361 | JAGGAMPETA | PALURI TARAKA SAI SRIRAM | 7426343 | 2 | 119189.24 | 27.6 |
| 362 | JAGGAMPETA | PAMIDIPALLI CHANDRA RAO | 7578780 | 1 | 215123.37 | 49.2 |
| 363 | JAGGAMPETA | PEDIREDDI SATHIBABU | 7573722 | 2 | 508830.31 | 115.3 |
| 364 | JAGGAMPETA | POLINATI DHARMANANDA KUMARI | 4409165 | 1 | 48326.01 | 11 |
| 365 | JAGGAMPETA | SAINAM MAHESH | 4483238 | 2 | 87179.88 | 20.7 |
| 366 | JAGGAMPETA | SAINAM RATNARAJU | 7419062 | 1 | 23237.64 | 5.2 |
| 367 | JAGGAMPETA | SAMBHARAJU SRINIVASA RAO | 4450157 | 1 | 51219.49 | 12 |
| 368 | JAGGAMPETA | SANNAPU SANTHA KUMARI | 4499028 | 2 | 72902.92 | 16.9 |
| 369 | JAGGAMPETA | SAVALARAPU PADMA | 4519297 | 1 | 96184.41 | 22 |
| 370 | JAGGAMPETA | SENAPATHI VEERABABU | 4488805 | 2 | 22934.35 | 5.6 |
| 371 | JAGGAMPETA | SHAIK ABDUL RAHAMAN | 7550991 | 1 | 135249.3 | 31.8 |
| 372 | JAGGAMPETA | SHAIK MAHIMUDABEGUM | 4524977 | 1 | 206133.85 | 48.8 |
| 373 | JAGGAMPETA | SINGULURI MERY GRES | 4382818 | 1 | 32278.1 | 7.2 |
| 374 | JAGGAMPETA | SURESH KUMAR AKULA | 7554558 | 2 | 291833.16 | 66.4 |
| 375 | JAGGAMPETA | THOTA JYOSTNA RANI | 7570962 | 2 | 440376.44 | 99.6 |
| 376 | JAGGAMPETA | TOGARA CHINNARAO | 7543630 | 3 | 423294.87 | 99 |
| 377 | JAGGAMPETA | TOLUMU VENKATA DEVAKI | 7535576 | 1 | 184361.09 | 42.5 |
| 378 | JAGGAMPETA | UNNAMANTLA ANJANEYULU | 4415818 | 1 | 111370.86 | 25.1 |
| 379 | JAGGAMPETA | YADLAPALLI RAMESH | 7441313 | 3 | 479938.35 | 108.6 |
| 380 | JAGGAMPETA | YARRAMNEEDI VIJAY BHASKAR | 4451673 | 2 | 56628 | 12.6 |
| 381 | DOWLESWARAM | ADAPAKA SIVA PRASAD | 4506701 | 1 | 126159.5 | 32.5 |
| 382 | DOWLESWARAM | AKUMARTHI PRATAP KUMAR | 7544127 | 2 | 78106.87 | 17.5 |
| 383 | DOWLESWARAM | DARAPU NAGA SAI PRABHU KUMAR | 4504259 | 1 | 149196.51 | 34 |
| 384 | DOWLESWARAM | DEVADI SATYA | 7433516 | 1 | 395614.16 | 90 |
| 385 | DOWLESWARAM | GADUPUDI DURGA PRASAD | 7536556 | 1 | 24616.42 | 6 |
| 386 | DOWLESWARAM | GUTTULA NAGA VENKATA SATYANARAYANA | 7442944 | 1 | 84874.97 | 19 |
| 387 | DOWLESWARAM | KANCHUMARTHI VENKATA SATYANARAYANA | 7549206 | 1 | 56561.78 | 13 |
| 388 | DOWLESWARAM | KOPPADI KODANDA RAMUDU | 7550300 | 1 | 549753.37 | 125.3 |
| 389 | DOWLESWARAM | KUKKALA VARALAKSHMI | 4500018 | 1 | 12187.89 | 2.7 |
| 390 | DOWLESWARAM | KUKKALA VARALAKSHMI | 4500024 | 1 | 80852.76 | 18.4 |
| 391 | DOWLESWARAM | MAMIDI VENKATESH | 4509633 | 2 | 141382.42 | 31.7 |
| 392 | DOWLESWARAM | MONDI GANESH | 4498122 | 1 | 49063.27 | 11 |
| 393 | DOWLESWARAM | PALLA RAMANAMMA | 7553159 | 1 | 119469.32 | 27 |
| 394 | DOWLESWARAM | PONNADA LAKSHMI | 4506158 | 1 | 11594.27 | 3.6 |
| 395 | DOWLESWARAM | REDDY MOUNIKA | 7428908 | 1 | 265573.24 | 60 |
| 396 | DOWLESWARAM | SANGADI BALAJI | 7560731 | 1 | 129005.34 | 31 |
| 397 | DOWLESWARAM | SAPPA SANTHIKUMAR | 7324014 | 1 | 253887.35 | 56.8 |
| 398 | KADIYAM | KUTI KOTESWARARAO | 7541209 | 1 | 712612.49 | 168 |
| 399 | KADIYAM | MERLA VEERA NAGENDRA | 7557398 | 1 | 341215.43 | 77.3 |
| 400 | KADIYAM | PENUMAKA SRAVANI | 4513033 | 1 | 20386.84 | 4.56 |
| 401 | RAYAVARAM | DHAKE DURGAPRASAD | 4528722 | 1 | 22383.09 | 5.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

**Authorised Officer**
**CSB Bank**

EAST GODAVARI | 2nd August 2023.

# టిడిపి పాలనలోనే సీమకు అన్యాయం




**- ప్రాజెక్టులను అడ్డుకున్న వారే వాటి సందర్శనానికి రావడం సిగ్గుచేటు**
**- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి**

**కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మాజీ సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమకు పూర్తిగా అన్యాయం చేశారని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని ఆనాడు వైఎస్ఆర్ పెంచే క్రమంలో చంద్రబాబునాయుడు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు ప్రాజెక్టుల సందర్శన యాత్ర పేరుతో రాయలసీమ జిల్లా పర్యటనకు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పి రావాలన్నారు. మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో వారు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఏ రోజూ ప్రాజెక్టు గురించి మాట్లాడని వ్యక్తి ఇప్పుడు ప్రాజెక్టుల గురించి చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గాలేరు-నగరి, హంద్రీ నివా ప్రాజెక్టులను పదేళ్ల పాలనలో టీడీపీ నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు నష్టపోయింది వాస్తవం కాదా అన్నారు. తెలుగు గంగ 1984లో రూపకల్పన చేస్తే సుదీర్ఘ కాలంలో రూ.1700 కోట్లు ఖర్చు చేస్తే 2004-09 మధ్య కాలంలో రూ.2500 కోట్లు వైఎస్ఆర్ ఖర్చు చేశారు. వెలిగొండ, తెలుగు గంగ పనులు పూర్తి చేసి నీళ్లుఇచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. గాలేరు-నగరి, హంద్రీనివా ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా టీడీపీ హయాంలో ఖర్చు పెట్టలేదని విమర్శించారు. రాయలసీమకు ఉపయోగపడే ప్రాజెక్టులను గాలికి వదిలేసి ద్రోహం చేశారని విమర్శించారు. ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే బ్రిజేష్ మిశ్రా ట్రిబ్యునల్‌లో నికర జలాల కేటటాయింపులు జరగలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.5600 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.వెయ్యి కోట్లు ఇచ్చి గండికోట ప్రాజెక్టులో 26 టీఎంసీలు నీటిని నిల్వ ఉంచారని కొనియాడారు. 17.9 టీఎంసీల నీటిని బ్రహ్మాసాగర్‌లో నిల్వ ఉంచారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్, రబీ సీజన్లకు సాగునీరు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కేసీ కెనాల్‌కు ఆగస్టు అయినా నీటి విడుదల చేస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారని కీర్తించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 44వేల నుంచి 80వేల క్యూసెక్కుల సామర్థ్యం వరకు పెంచుతున్నట్లు వెల్లడించారు. గుండ్రేవుల, సిద్దేశ్వరం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీనివాలను అనుసంధానం చేస్తామని గంటాపథంగా పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు వైసీపీని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సుధా, కడప మేయర్ సురేష్‌బాబు, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్, వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మియా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్ల కాలువలు, లక్షల ఎకరాలకు సాగునీరు ఏది? ఎక్కడ.. కనీసం ఒక్క కాలువ తవ్వలేదు , ఒక్క ఎకరాకైనా నీళ్లివ్వలేదు

**- వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానంటావ్..**
**- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ కౌంటర్**


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మేము అధికారంలోకి వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క కాలువైనా తవ్వారా, ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ఈ నెల 3వ తేది టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆత్మకూరు మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి రాప్తాడు నియోజకవర్గానికి చెందిన మండల కన్వీనర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు పర్యటనలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు సునీత వివరించారు. మొదట ఎంవైఆర్ కళ్యాణ మండం నుంచి ఆత్మకూరు మండలంలోని సింగనగుట్ట రెండవ పంప్ హౌస్‌ను, అసంపూర్తిగా ఉన్న కాలువను పరిశీలించి, అక్కడి నుంచి ఆత్మకూరులో రైతులు, ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ పర్యటనలో కొన్ని మార్పులు చేసినట్లు సునీత తెలిపారు. ఎంవైఆర్ కళ్యాణ మండపం నుంచి ఉదయం ఆత్మకూరు సమీపంలోని సింగనగుట్ట దగ్గర పంప్ హౌస్ నిర్మాణ పనులను అలాగే కాలువ అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని చంద్రబాబు పరిశీలిస్తారన్నారు. ఆ తర్వాత అక్కడే రైతులతో, భూములు ఇచ్చిన నిర్వాసితులతో సమావేశం అవుతారని చెప్పారు. అక్కడి నుంచి నేరుగా కియా, గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించేందుకు వెళ్తారని వివరించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎలాంటి సభ ఉండదని చెప్పారు. ఈ పర్యటనలో టీడీపీ శ్రేణులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సునీత పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు చూస్తుంటే వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానని చెప్తారని అన్నారు. పేరూరు ప్రాజెక్టుకు 10 కోట్లతో నీరు తెస్తానని చెప్పి ప్రగల్భాలు పలికారని, అందుకోసం కాలువలు కూడా తవ్వించారని ఇప్పుడు ఆ కాలువలు ఏమయ్యాయో ఒకసారి ప్రకాష్‌రెడ్డి వెళ్లి చూడొచ్చన్నారు. కోట్ల రూపాయలు వంకల పాలు చేసిన ఘనత ప్రకాష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాధారంగా నీరు వస్తే అధినేత తెచ్చానని చెప్పుకునే గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మేము శాశ్వత ప్రతిపాదికన నియోజకవర్గానికి నిలిచిపోయేలా ప్రాజెక్టులు నిర్మించాలని భావించామని అందుకే 803 కోట్ల రూపాయలు నిధులుకూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధజంచిన పనులు కూడామొదలు పెట్టామని అయతే దురదృష్ట వశాత్తు అధికారం పోవడంతో మీరు వచ్చారన్నారు. నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని చెబుతున్నారని నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన మీరు ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని నిలదీశారు. ఆ రోజు చంద్రబాబు గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించకపోయి ఉంటే కియా పరిశ్రమ కూడా వచ్చేది కాదని అన్నారు. నాలుగేళ్లుగా మీరు చేసింది ఏంటో చెప్పకుండా వైఎస్ హయాంలో ఇంత చేశాము అత చేశామంటున్నారని.. కానీ ఆ రోజుల్లో మీరు చేసింది కేకు మీద క్రీములు తిని బ్రెడ్‌ను వదిలి వేసినట్టు మట్టి పనులు మాత్రమే చేసి ఫారెస్ట్ క్లియర్స్‌లు తేవడం చేతకాక జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసి దోపిడి చేశారన్నారు. కనీసం పనులు చేసిన సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించ కుండా వారిని బెదించి డబ్బులు ఎగ్గొటారు. మీ ఈ నాలుగున్నరేళ్ల పాలన ప్రజలకు ఒక శాపం లాంటిదని పరిటాల సునీత విమర్శించారు. మీరు చేసిన నిర్వాకాన్ని ప్రజలకు చూపించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నారని సునీత వివరించారు.

# కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు దోచేశారు మద్యం మీద తెచ్చిన అప్పులు దాచేశారు

**: ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త** రాష్ట్రంలో పరిమితికి మించి అడ్డదారుల్లో ఆర్థిక అవకత వకలకు పాల్పడి 10 లక్షల కోట్లు పైగా రుణాలు, బకాయిలు చేసి ఇప్పుడు 4 లక్షల కోట్లుగా మీ ప్రభుత్వం చూపిస్తుంది... రాష్ట్రం ' ఎఫ్ఆర్‌బిఎం'లో చెప్పిన లెక్కలు, రిజర్వుబ్యాంక్ రూపొం దించిన రాష్ట్రీ జిఎస్‌డిపి'లో 32.95 శాతం రుణాలు మాత్రమే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో తెలిపారు... వాస్తవంగా ఎఫ్ఆర్‌బిఎం చట్టఅమలును రాష్ట్ర శాసనవ్యవస్థనే పర్యవేక్షిస్తుంది. దీనిని తప్పులు తడకలుగా రూపొందించి కేంద్రానికి పంపింది ఈ గారడి ప్రభుత్వం...కార్పొరేషన్ల ద్వారా, మద్యం ద్వారా, ప్రభుత్వం ఆస్తుల తాకట్టు ద్వారా తెచ్చిన అప్పులను లెక్కలు చెప్పడంలేదంటూ నాలుగేళ్ళుగా' కాగ్' మొత్తుకుంటూనే ఉంది. అయినా ఈ అడ్డదారుల అప్పుల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ' కాగ్'కు చూపించలేదు... సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా కనిపిస్తున్నాయి. మీ అప్పుల తప్పుల తడకలుకానీ మీ బ్లూ మీడియా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిమితులకు లోబడే అప్పులు చేస్తున్నట్టు కేంద్రం సర్టిఫికేట్ ఇచ్చినట్టుగా...రెండు రోజులుగా సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం మీకు మాత్రమే సాధ్యం జగన్మోహనరెడ్డిగారు...మీకు నిజంగా నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే, కార్పొరేషన్ ద్వారా, మద్యం మీద, ప్రభుత్వ భూములు, ఆస్తులు తాకట్టు ద్వారా అప్పులు తీసుకురాలేదని చెప్పగలరా...? ఇవన్నీ వాస్తవాలు కాదనిచెప్పగలరా...? ఇవన్నీ అప్పులు కాకా మరేమంఆరో మీరే చెప్పండి...? ఎందుకు మీరు ప్రతి దానిని మసిపూసి మారేడికాయ చేస్తూ. అవాస్తవాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు...మీరు చేస్తున్న ప్రతి అవినీతి, చెబుతున్నా అవాస్తవాలు ప్రజా కోర్టులో నిరూపితమై దోషిగా నిలబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి జగన్మోహనరెడ్డిగారు.

# మీ రాక ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతుని కోరుకుంటాం

- పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీటిని ఇవ్వాలని ఉద్యమాన్ని తీసుకొచ్చింది నేను.. - డ్యాంకు నీటిని కేటాయిస్తూ జిఓ తెచ్చింది మా జగనన్న - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మీ కుమారుడు జిల్లాలో పర్యటించినప్పుడు మేఘాలు పారిపోయాయి. ఆయన రాయలసీమ దాటిన తర్వాత మేఘాలు తిరిగి వచ్చాయి. మళ్లీ మీరు ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాయలసీమ పర్యటన పెట్టుకున్నారు. రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. మీరాకు ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతుడిని కోరుకుంటాం అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చంద్రబాబునాయుడు పర్యటనను ఉద్దేశించి అన్నారు. సోమవారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు జిల్లాకు రావద్దని మేము చేసిన విజ్ఞప్తిని మన్నించి పూర్తిగా రాకపోయినా అరకొరగా కళ్యాణదుర్గం నియోజకవర్గం, జీడిపల్లి రిజర్వాయర్ల పర్యటనను రద్దు చేసుకున్నందుకు ధన్యవాదాలు, ఆత్మకూరు వద్ద జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనుల పరిశీలన పర్యటన కూడా రద్దు చేసుకుంటే మంచిదన్నారు. తాగునీటి ప్రాజెక్టులపై మీకు చిత్తశుద్ధి ఉందంటే నమ్మడానికి ఎవరు చెవిలో పూలు పెట్టుకోలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు రూపకల్పన స్వర్గీయ శివరామకృష్ణయ్య చేతుల మీదుగా స్వర్గీయ రామారావు హయాంలో జరిగింది. రామారావు మరణానంతరం 1998లో ఆత్మకూరు వద్ద శిలాఫలకం వేశారు. హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టును కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాకు తాగునీటి ప్రాజెక్టుగా, భూ గర్భ జలాలు పెంపుదల చేసే ప్రాజెక్టుగా, చెరువులకు నీళ్లిచ్చే ప్రాజెక్టుగా మార్చారు. ఇక్కడ కూడా మీ చిత్తశుద్ధి ప్రశ్నార్థకమే. శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పంపుహౌస్ నిర్మాణానికి మీరిచ్చిన 68 జీఓలో ఎక్కడా లేదు. 128 కిలోమీటర్ల పొడవు చూపించారు. శ్రీశైలం నుంచి చిత్తూరు జిల్లాకు 560 కిలోమీటర్లు ఉంది. ఇలాంటిది కేవలం 128 కిలోమీటర్ల కాలవతో మూడు జిల్లాలకు తాగునీరు ఇస్తామని చెప్పడం పచ్చి మోసం, బూటకం. ఆత్మకూరు వద్ద శిలాఫలకం వేశారు. 50 మీటర్లు, తగరకుంట వద్ద 50 మీటర్లు క ఆలువ తవ్వారు, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు అనేది పచ్చి మోసం, దగా, ఎందుకంటే ఈ ప్రాజెక్టుకు సోర్స్ లేదు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వచ్చిన తర్వాత హంద్రీనీవా-నీవాను 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా మార్చి మొదటి విడతగా జీడిపల్లి రిజర్వాయర్ వరకు పనులు పూర్తి చేశారు. ఆయన మరణానంతరం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2012లో జీడిపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు కూడా వచ్చాయి. ఫేజ్-2 కూడా 70 శాతం పనులు పూర్తి చేశారు. జిల్లాలో 10 నియోజకవర్గాల్లో తాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయించారు. పేరూరు జల సాధన సమితి పేరుతో పేరూరు డ్యాంకు హంద్రీనీవా-నీటిని ఇవ్వాలని ఉద్యమాన్ని తీసుకొచ్చింది నేను. దైరుతలతో కలిసి పోరాటాలు చేశాం. 2007లో పడమటి యాలేరు బహిరంగ సభలో డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2008లో అనంత వెంకటరామిరెడ్డి వర్ధంతి సభలోను విజ్ఞాపన పత్రం అందజేశామన్నారు.



# ఆలయంలో ఉన్నామనే అనుభూతి కలగాలి

-ఎస్వీమ్యూజియం అభివృద్ధిపై ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుని ఏడుకొండలవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారని, వీరంతా స్వామివారి దర్శనానంతరం ఎస్వీమ్యూజియం సందర్శన సమయంలో ఆలయంలో ఉన్న అనుభూతి కలిగించేలా అభివృద్ధిపనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. మ్యూజియంలోని ఒకటవ జోన్‌లో ఆలయ [illegible] అన్నమయ్యగ్యాలరీ,స్వామివారి ఆభరణాలు, నాణేలు,పురాతన వస్తువులు హోలోగ్రామ్ టెక్నాలజీతో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆభరణాల 3డి ఇమేజింగ్ ద్వారా భక్తులు తాము స్వామివారి నిజమైన ఆభరణాలు చూస్తున్నామనే అనుభూతి కలగాలన్నారు. మూడోజోన్‌లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కళ్లకు కట్టినట్లు కనిపించేలా అందరూ సమిష్టికృషి చేయాలన్నారు. టిసిఎస్ ప్రతినిధులు మ్యూజియం అభివృద్ధికి సంబంధించి డిజైన్లపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. మంగళవారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనంలో ఇఒ ధర్మారెడ్డి టిసిఎస్, మ్యాప్ సంస్థల అధికారులతో సమీక్షలో వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, శ్రీవారి ఆలయ అర్చకులు రామకృష్ణదీక్షితులు, మ్యూజియం నిపుణుడు ఆచార్యకులకర్ణి, శివనాగిరెడ్డి, ఏవిఎస్‌రెడ్డి, మ్యూజియం ఆర్కిటెక్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో జనసేన జెండా ఎగురుతుంది

**నాదెండ్ల చిత్తశుద్ధిని తెనాలి వాసులు మరువలేరు**
**జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్**

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెనాలి అసెంబ్లీ నియోజకవరగనంలో 2024 ఎన్నికల్లో కచ్చితంగా జనసేన జెండా ఎగురుతుందని, అక్కడ సీటూ, గెలుపూ మనేద అని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌ను గెలిపించటం కోసం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్లిష్టమైన సమయంలో నాదెండ్ల మనోహర్ అసెంబ్లీని ఎంతో సమర్ధంగా నడిపించిన విధానం, ఆయనలోని నాయకత్వ పటిమను రాష్ట్రంపట్ల ఆయనకున్న నిబద్ధతను వెల్లడించాయని అన్నారు.. అలాంటి సమర్ధనాయకుడిని ఎన్నుకున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెనాలి ప్రజలు ఎప్పటికీ మరచిపోరు అని అన్నారు.. మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ పార్టీ నేతలతో పవన్‌కళ్యాణ్ , పార్టీ పిఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆత్మీయంగా సమావేశమయ్యారు.. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులను ఒక్కొక్కరినీ మనోహర్ పరిచయం చేశారు.. అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడారు.. మనోహర్ తన హయాంలో చేసిన సేవలను తెనాలి నియోజకవర్గం ప్రజలు విస్మరించలేదని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గం అభ్యున్నతి కోసం తపిస్తారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెనాలికి ఆయన అవసరం అన్నారు. జనసేన ఎపుడూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఆలోచనలు చేస్తూ ఉంటుందన్నారు. అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, పార్టీలో నిజాయితీనే బలంగా చేసుకున్న నాయకులే కన్పిస్తారని అన్నారు. అమరమరికలు లేకుండా అందరూ కలుపుకుని పనిచేయాలన్నారు.

అందరినీ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం కొత్త ఓటర్ల చేర్పులు, మార్పులు జరుగుతున్నాయని, ప్రతి ఒకొక్కరూ ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లను, ఓట్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇంటింటి తనిఖీ అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ పార్టీ నేతలు వివిధ అంశాలను పవన్‌కు దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ వర్గానికి మనశ్శాంతి లేదని అన్నారు.

# నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ

**- మీడియాకు వివరాలు వెల్లడించిన ఎంపి భరత్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 1, (ప్రభాతవార్త):** రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గల నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ. ఈ రెండు స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు రూ.47 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెచ్చించనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్ తెలిపారు. సోమవారం రాత్రి ఆయన ఢిల్లీ నుంచి రాజమహేంద్రవరం మీడియాకు ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.' అమృత్ భారత్ పథకంలో భాగంగా నిడదవోలు రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.27 కోట్లు, అలాగే అనపర్తి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధికి రూ.20కోట్లు రైల్వే శాఖ శాంక్షన్ చేసిందన్నారు. ఈ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 6న వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఎంపి భరత్ తెలిపారు. రైల్వే శాఖకు ఈ రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని కోరుతూ నేను రాసిన లేఖలపై స్పందిస్తూ ఇటీవలే రైల్వే శాఖ ఉన్నతాధికారులు నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లను సందర్శించారన్నారు. వారికి ఆయా రైల్వే స్టేషన్లలోని సమస్యలు, ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలు తదితర విషయాలను సవివరంగా తెలియజేశానన్నారు. ఈ నేపథ్యంలో నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్ల అభివృద్ధికి' అమృత్ భారత్' పథకంలో నిధులు మంజూరు కావడమే కాకుండా ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం చాలా సంతోషకరమని ఎంపి భరత్ తెలిపారు.



# రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం పోరాడతాం

**తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షుడు జై భీమ్**



**విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త** హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయ వాధి మరియు తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జై భీమ్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపి ప్రత్యేక హోదాకి పోరాడతాం... గెలుస్తాం.. 2024లో రాబోయే ఎన్నికల్లో 15 అసెంబ్లీ స్థానాల్లో మరియు 25 పార్లమెంట్ స్థానాల్లో గెలిపించడమే మా లక్ష్యమని వక్కాణించారు. ఆంధ్రప్రదేశ్‌లో బహుజనులైన ఎస్సీలు బిసిలు ఎస్టీలు మైనార్టీలు మరియు పేద ప్రజలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక హోదా కావాలంటూ న్యాయ పోరాటం చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే తెలుగు రాజ్యాధికార పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి, ఎంపి అభ్యర్థులను పార్లమెంటుకు పంపించవలసినదిగా కోరారు. ఆంధ్ర ప్రజల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం 24/7 ప్రజా క్షేత్రం, న్యాయ క్షేత్రంలోను అన్నివైపుల పోరాటం చేయడానికి పార్టీ ముందుంటుందని జైభీమ్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జల్ది అనిల్‌కుమార్, ధృవ తదితర రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు భద్రత కల్పించండి

**-డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య లేఖ**

**అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పర్యటిస్తున్నారని, కావున ఆయా పర్యటనలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు భద్రతలో అనేక వైఫల్యాలుచోటుచేసు కున్నాయని తెలిపారు.. కొంతమంది పోలీసు అధికారులు కొన్ని దురుద్దేశాలతో భద్రతా ఏర్పాట్లను సరిగా చేయటం లేదని పేర్కొన్నారు. అలాంటి అధికారులు తన విధులు సక్రమంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వండి అంటూ పేర్కొన్నారు. పర్యటనలోఎలాంటి భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నా పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈమేరకు చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను లేఖకు జతచేసి డిజిపి పంపించారు.

# రాయలసీమ వాసులు చంద్రబాబు జిమ్మిక్కులను నమ్మరు

**రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి**

**తిరుపతిరూరల్, ఆగస్టు 01 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాజెక్టులపై అర్హత చంద్రబాబునాయుడుకు లేదని, రాయలసీమ ప్రజలు చంద్రబాబు జిమ్మిక్కులను నమ్మరని రాష్ట్ర అటవీ,ఇంధనపర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతిలో మంత్రి స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా స్వంత నియోజకవర్గం కుప్పంకు నీరు అందించలేని అసమర్ధుడు చంద్రబాబునాయుడు అని ఏద్దేవ చేసారు. రాయలసీమకు చంద్రబాబు ఏం చేశాడో....వైయస్సార్ , వైయస్.జగన్ ఏం చేసారో కుప్పంలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. గండికోట ద్వారా పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లికి నీరు అందించేందుకు సి.ఎం. వైయస్. జగన్మోహన్‌రెడ్డి సిద్ధమైనారని, ఆవులపల్లి, నేతిగుంట్లపల్లి, ముదిపేడు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే సుప్రీమ్ కోర్టుకు వెళ్ళి ఆ పనులు అడ్డుకుంది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. హంద్రీ-నీవాకు దివగంత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి 5సంవత్సరాల కాలంలో 95శాతం పూర్తి చేస్తే, ఆ తర్వాత సి.ఎం.గా చంద్రబాబు మిగిలిన 5శాతం పనులు కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. కమీషన్లకు కక్కుర్తిపడి కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పూర్తి చేయలేదని, రూ.200 కోట్ల అంఛనా వ్యయాన్ని రూ.440 కోట్లకు పెంచి, సి.యం. రమేష్‌కు పనులు కట్ట బెట్టింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గానికి మేలు చేసే పాలెం రిజర్వాయర్‌పై స్టే తేవడానికి చంద్రబాబే సుత్రధారని పెద్దిరెడ్డి విరుచుకుపడ్డారు. అనాడు వైయస్సార్...నేడు వైయస్. జగన్ వల్లే రాయలసీమకు నీళ్ళు రాయలసీమకు ప్రాంతానికి చంద్రబాబు ఏం చేశాడో...అనాడు వైయస్సార్ హయాంలోను...నేడు ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి ఏం చేసారో చర్చిందేందుకు సిద్దమా అని సవాల్ విసిరారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు తలపెట్టిన యాత్ర కేవలం సి.ఎం. వైయస్. జగన్మోహన్‌రెడ్డి రాయలసీమకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చేసే ఏడు యాత్ర' అని ఏద్దేవ చేసారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబు రాయలసీమకు, కుప్పాకి ఏమి చేయకపోగా ఇటీవల కుప్పానికి వచ్చిన సమయంలో 6నెలలు సమయం ఇస్తే చాలు హంద్రీ-నీవా పూర్తి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీశైలంకు వరద నీరు వస్తుంటే...వరదలు తగ్గన తర్వాత సిఎం. వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేసి 60 రోజుల్లో 40 టిఎంసిల హంద్రీ-నీవాకు తరలించేందుకు కాలువలను వెడల్పు చేసి, నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాయలసీమ, నెల్లూరు ప్రాంతానికి 59 టిఎంసిల నీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. 1985 నుండి 2004 వరకు ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేసింది 1788.75 కోట్ల రుపాయాలన్నారు.

# నిండుపున్నమిన గరుడునిపై శ్రీనివాసుడు



**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి విశేషాలంకారభూషితుడై తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని ఆలయ నాలుగుమాఢ వీధుల్లో విహరించారు. మంగళవారం నిండుపున్నమివేళ చల్లనికాంతుల్లో దేవదేవుడు రాత్రి 7గంటలకు ఆలయం సమీపంలోని వాహనమండపం వద్ద గరుడునిపై వేంచేపుచేశారు. అక్కడ ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చి స్వామివారి వాహనసేవను ఊరేగించారు. భక్తులు గోవిందనామస్మరణలతో గరుడవాహనం కదిలింది. 108 దివ్యదేశాల్లో గరుడసేవ ఎంతో ప్రాముఖ్యత ఉంది. భక్తులు గరుడునిపై గోవిందుని దర్శనంతో పులకించారు. ఈ వాహనసేవలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ పిఎస్‌లో వికల్ప్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సునీత కృష్ణన్, రాచకొండ సిపి డిఎస్ చౌహాన్, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తదితరులు

## ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాల కల్పనలో పోలీసు శాఖ సహకారం

### డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** వికల్ప్ కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు తగిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి పోలీసు శాఖ సహకరిస్తుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అన్నారు. హైదరాబాద్ శివార్లలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధి కిందకు వచ్చే మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం వికల్ప్ కౌన్సిలింగ్ కేంద్రం ప్రారంభమైంది. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించి వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికల్ ్ప పేరిట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరైన డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేర రహిత ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగంగా మంచి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లు సమాజంలో మంచి గొప్ప మార్పును తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. వికల్ ్ప కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నేర రహిత సమాజాన్ని తయారు చేయడంలో వికల్ ్ప కేంద్రం ప్రముఖ పాత్ర వహిసు ్తందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రజ్వల సంస్థను, రాచకొండ పోలీస్ కమీషనరేట్‌ను డిజిపి అభినందించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో ఒక భాగమనీ వారికి అందరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.

సమాజంలోని సమస్యలకు మూల కారణాన్ని గుర్తించడం ద్వారానే దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. వికల్ప్ కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్ల సమస్యలను గుర్తించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ ఇస్తామనీ వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వికల్ప్ ఏర్పాటు ద్వారా సమాజంలో నేర శాతం కూడా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురాలు సునీత కృష్ణన్, రాచకొండ పోలీస్ జాయింట్ కమీషనర్ వి.సత్యనారాయణ, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, వనస్థలిపురం ఎసిపి భీంరెడ్డి, పలువురు పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఎన్నికల కుంభకర్ణుడు

### అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ మేనిఫెస్టోపై చర్చించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎన్నికల ముందైనా ఆర్‌టిసి కార్మికుల కోరిక నెరవేరడం శుభపరిణామం అని ఇది ఆర్‌టిసి కార్మికులు సాధించిన ఘనత, అమరవీరుల త్యాగఫలితం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. భూమి, ఆకాశం ఉన్నంత వరకు ఆర్‌టిసి విలీనం సాధ్యపడదని చెప్పిన కెసిఆర్ నోటి నుంచే ఆర్‌టిసి విలీనం చేస్తామనే మాట చెప్పించిన కార్మికుల పోరాటానికి సలామ్ అన్నారు. సకల జనుల సమ్మెను మించి 52 రోజుల పాటు సాగిన ఆర్‌టిసి సమ్మె, ఇతర పోరాటాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆర్టీసి కార్మికులకు కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి సమ్మెపై ఎస్మా ప్రయోగించి, 29 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నాడన్నారు. ఇందులో నాలుగు ఆత్మహత్య చేసుకున్నాన్నారని అన్నారు. కెసిఆర్ నియంత తీరు వల్ల 48వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. జీతాలు లేక అప్పుల పాలు అయ్యారని, పోలీసుల లాఠీ దెబ్బలకు వేలాది మంది గాయాలపాలయ్యారన్నారు. ఆర్‌టిసి విలీనం చేయడంతో పాటు ఆర్‌టిసి కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన 2017, 2021 వేతన సవరణలు వెంటనే అమలు చేసి రూ.3500కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. మంత్రి కెటిఆర్ ప్రకటన వెనుక రియల్ ఎస్టేట్ స్కాం దాడి ఉందన్నారు. కెటిఆర్‌ను ఐటి మంత్రి అని పిలిచినదాని కంటే రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని పిలువాలన్నారు.

## విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులు దోమకొండ సునీల్‌కుమార్, గుమ్మడి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా యాజమాన్యాన్ని నమ్ముకుని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలుచేయకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీసురేటు విధానం రద్దు చేయాలని, నెలవారీ పని దినాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ వంటివి డిపార్ట్‌మెంట్ చెల్లించాలని, ఇన్సూరెన్స్ కట్టాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హతను బట్టి సబ్ స్టేషన్ ఆపరేటర్ పోస్టులు ఇవ్వాలని, డ్యూటీ సమయంలో మరణించినా, ప్రమాదానికి గురైనా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మీటర్ రీడింగన కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేవిధంగా పోస్టుకార్డులు రాయటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి, మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ ధర్నాకు 1535 యూనియన్ అధ్యక్షులు వజీర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి అమృతం శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీటర్ రీడింగ్ కార్మికులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## పార్కింగ్ సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వండి

### నెటిజన్లతో పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలోని ప్రధాన నగరాలలో పార్కింగ్ సమస్య పెనుసవాలుగా మారుతుందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు.

హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ట్విట్టర్‌లో నెటిజన్లను కోరారు. సికింద్రాబాద్, పాతబస్తీలోని మార్కెట్‌లకు దగ్గరల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి అందులో పార్కింగ్ కోసం బిడ్డింగ్‌లను నిర్మించాలని బిపిన్ సక్సేనా ట్విట్టర్‌లో మంత్రిని కోరారు. ఈ మేరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ఐడియాతో ఒక వీడియోను పోస్టు చేశారు.

దీనికి స్పందించిన మంత్రి కెటిఆర్ దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు పార్కింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందని అంగీకరించారు. పార్కింగ్ సమస్య తలెత్తకూడదనే కొత్తగా నిర్మించబోయే మెట్రో మార్గాలలో పెద్ద ఎత్తున పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి పార్క్ అండ్ మోడ్‌ను ప్రయోగాత్మకంగా ప్రయత్నించబోతున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రజలు స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి తమ ఖాళీ స్థలాలను పార్కింగ్ స్థలాలుగా మార్చుకుని రెగ్యులర్‌గా ఆదాయం పొందవచ్చునని సలహా ఇచ్చారు.

ఇవే కాకుండా పార్కింగ్ సమస్యను పరిష్కరించడం కోసం తమ టీమ్స్ మరిన్ని ఆలోచనలను చేస్తుందన్నారు. పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రజల వద్ద ఎలాంటి ఆలోచనలు ఉన్నా స్వీకరిస్తామన్నారు.

## వరంగల్‌ను ఇస్తాంబుల్; హైదరాబాద్‌ను డల్లాస్ చేస్తానన్న

# సిఎం కెసిఆర్ మాట వట్టిదేనా?

- కొండపోచమ్మ ప్రాజెక్టు నీటితో ఫాంహౌజ్‌లో పంటల సాగు
- మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** వరంగల్‌ను ఇస్తాంబుల్, హైద్రాబాద్‌ను డల్లాస్ చేస్తానని సిఎం కెసిఆర్ చెప్పిన మాటలన్నీ ఉత్త మాటలేనా అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై విరుచుకుపడ్డారు. మంగళవారం గత వారం పది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా నియోజకవర్గంలో ఇళ్ళు కూలిన బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలకు సాధారణ ప్రజల జీవితాలు అతలాకుతలం అయ్యాయని, ప్రభుత్వం రాష్ట్రంలో ఎవరినీ పట్టించుకోవడంలేదన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నీటితో తన ఫాంహౌజ్‌లో పంటలను సాగు చేసుకుంటున్నాడని, రైతులు అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నా కనీసం సిఎం కెసిఆర్ పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ సొమ్మును మహారాష్ట్రలో ఖర్చు చేస్తున్నాడని, అక్కడ ఇక్కడ కాకుండా పోతావని హెచ్చరించారు. దేశ ప్రజల కోసం మోడి తపిస్తుంటే కెసిఆర్ కుటుంబం ఎలా బాగుపడాలో ఆలోచన చేస్తున్నాడని, కెసిఆర్ అన్న కొడుకును మహారాష్ట్రలో బిఆర్ఎస్ అధ్యక్షునిగా చేసిన ఘనత కెసిఆర్‌ది కాదా అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఉత్త మాటలు చెప్పి నమ్మించి గొంతు కోసే అలవాటు సిఎం కెసిఆర్‌కు ఉందన్నారు. కెసిఆర్ నీకు రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో నీ పతనం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయఢంకా మోఘిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి జయశ్రీ, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, రాంరెడ్డి, గురువారెడ్డి, నందన్‌గౌడ్, వెంకటరమణ,



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ మహేష్, ఎల్కంటి సురేష్, వివిధ మండలాల అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, పంజాల అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రమేష్, శ్రీరామ్ శ్రీకాంత్, మహేష్‌యాదవ్, శేఖర్, మహిపాల్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

### సిఇఒ వికాస్‌రాజ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం బంజరాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జిహెచ్‌ఎంసి పరిధిలోని 24 అసెంబ్లీ నియోవర్గాల బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ అధికారులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ గతంలో శేరిలింగంపల్లి జోనల్‌లో ఆర్‌డబ్ల్యు ప్రతినిధులతో సమావేశం అయినప్పుడు కొన్ని సమస్యలు తెలియజేశారన్నారు. అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా కాలనీలో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు గుర్తింపులో ఆర్‌డబ్ల్యు ప్రతినిధిలు సహకారం తీసుకోవాలన్నారు. అందుకోసం ముందుకు రెసిడెన్షియల్ కాలనీ ప్రతినిధి సహకారంతో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు నమోదు కోసం సంబంధించిన ప్రామాణికతను తెలియజేయడం జరిగిందన్నారు. అందుకోసం అర్హులైన వారిని ఓటరు నమోదుకు ప్రణాళికను రూపొందించుకుని బిఎల్‌ఓలు ముందుకు పోవాలన్నారు. ఓటరు నమోదుకు ఒకసారి పూర్తి వివరాలతో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కాలనీలలో ఉన్న గృహాలకు సంబంధించిన వారే కాకుండా కాలనీ దగ్గరలో ఉన్న గృహాలలో కూడా అర్హత గల వారిని కూడా ఓటరు నమోదు చేయాలని, ఈ ప్రక్రియను 10 రోజుల్లో పూర్తిచేయాలన్నారు.

అదనపు ఎన్నికల ప్రధాన అధికార లోకేష్‌కుమార్ మాట్లాడుతూ తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారీలో బూతస్థాయి అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఒకే ఇంటిలో ఉన్న వారు ఇంకొక పోలింగ్ స్టేషన్, లేదా బార్డర్ నియోజకవర్గంలో ఉన్న పక్షంలో వాటిని సరి చేయాలన్నారు. అంతేకాకుండా ఫోటోలు మిస్ మ్యాచ్, తప్పులు, ఇంటినెంబరు, అడ్రస్ మార్పు, ఒకే కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండే విధంగా, పుట్టిన తేది, రిలేషన్ లాంటి తప్పులను కూడా సవరించేందుకు కృషి చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పుల కోసం ఫారం.8ద్వారా చేయాలన్నారు. అర్హత గత ప్రతి ఒక్కరిని మిస్‌కాకుండా ఓటరు నమోదు చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి పరిధిలో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వివిధ పార్టీల నుంచి వస్తున్న ఆరోపణలు నేపథ్యంలో వాటిని పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## దళిత కుటుంబ భూమికబ్జాకు పరకాల ఎమ్మెల్యే యత్నం

- ప్రాణాలకు, మా భూమికి రక్షణ కల్పించాలి : సిఎంకు బిఆర్ఎస్ మాజీ నాయకురాలి వినతి



మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మాజీ నాయకురాలు జన్ను సంతోష

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉమ్మడి దళిత కుటుంబానికి చెందిన 25 ఎకరాల భూమిని ఆక్రమించుకుని చిత్రహింసలకు గురిచేసిన అధికార పార్టీ ఎమ్మెల్యేపై తక్షణమే చర్యలు తీసుకుని తమ కుటుంబానికి, తనకు ప్రాణభిక్ష పెట్టాలని బిఆర్ఎస్ వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్ను సంతోష సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హనుమకొండలోని ఆత్మకూర్‌కు చెందిన సంతోష మట్లాడుతూ ఆత్మకూర్ మండలం, గుడెప్పాడ్ చెరువు శిఖంలోని సర్వే నెంబరు 791లోగల 25 ఏకరాల భూమి (లావాణి పట్టా వ్యవసాయ భూమి) తమ ఉమ్మడి కుటుంబానికి చెందినదని చెప్పారు. కాగా ఈ భూమిపై పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కన్ను పడిందని ఆరోపించారు. ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా తమ భూమిని అక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, భౌతిక దాడు లు చేయిస్తున్నారని, భూమిలోకి అడుగుపెడితే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై ఆత్మకూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, అయితే ఆ పోలీస్‌స్టేషన్ సిఐ ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. తనని రెండు రోజులపాటు సిఐ 10 మంది పోలీసులతో బంధించి తెల్ల కాగితాలపై సంతకం పెట్టమని వేధించారని, చిత్రహింసలకు గురిచేశారని, కనీసం తినడానికి అన్నం కూడా పెట్టకుండా దారుణంగా హింసించారని ఆమె రోదిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే, పోలీసులపైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని, తమ కుటుంబానికి భూమి ఇప్పించాలని సిఎంకు, డిజిపికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచానని, సిఎం కెసిఆర్‌తోపాటు తాను ఢిల్లీ వరకు వెళ్లి ఉద్యమంలో పాల్గొన్నానని, ఉద్యమ నాయకురాలికి ఇదేనా న్యాయం అని ఆమె ప్రశ్నించారు. తనకు జరిగిన అన్యాయంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫిర్యాదు చేస్తే స్పందించలేదన్నారు.

## వరదలతో ప్రజలు కష్టాల్లో ఉంటే మహారాష్ట్రలో సిఎం కెసిఆర్ రాజకీయాలు

### ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు వరదలతో కష్టాల్లో ఉంటే మహారాష్ట్రకు పోయి సిఎం కెసిఆర్ రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శించారు. మంగళవారం రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల దగ్గరు వెళ్లేందుకు రూ.5కోట్ల రూపాయలు బస్సును కొనుగోలు చేశానని అన్నాడు. అయితే ఆ బస్సులో ప్రజలకు దగ్గరకు వెళ్లడం లేదు కానీ భూపాలపల్లి జిల్లా మోరాంచ గ్రామానికి వెళ్లేందుకు సమయం లేదన్నారు. మంత్రులైనా మెరాంచ గ్రామానికి వెళ్తారని అనుకున్నాం కానీ వాళ్లు కూడా వెళ్లడం లేదన్నారు. మంత్రులు కూడా పోలేదు, అక్కడ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని పరట్టించుకోవడం లేదన్నారు. పాతబస్తీలో ఐదు కిలోమీటర్ల మేర రైల్ వేయని వ్యక్తి 250 కిలోమీటర్ల మేర మెట్రోరైల్ వేస్తాడా ప్రజలు ఆలోచించాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కేబినెట్‌లో చర్చించామని మెట్రోరైల్ వేస్తామని అబద్ధాలు చెప్తున్నాడన్నారు.

## ఈ యేడాది కోటి బతుకమ్మ చీరెలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఈ యేడాది కోటి బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చేనేత జౌళి శాఖ అధికారులు సిరిసిల్లలోని నేత కార్మికులకు అప్పగించారు. వీటిలో దాదాపు 90 శాతం చీరలు సిరిసిల్లాలో తయారవుతుండగా, మిగిలిన 10 శాతం కరీంనగర్‌లో తయారు చేస్తున్నారు. గత ఏడాది అందించిన 10 రంగులు, 17 డిజైన్లకు బదులుగా ఈ సారి 25 రంగులు, 20 డిజైన్లలో బతుకమ్మ చీరలను తయారు చేస్తున్నారు. గత ఏడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యంగా వర్షాల కారణంగా ఏర్పడిన జాప్యాలను గమనంలో ఉంచుకుని చేనేత జౌళి శాఖ అధికారులు ముందుగానే ఈ ఏడాది బతుకమ్మ చీరల తయారీకి అప్పగించారు. ఇందుకు గాను 339 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. అక్టోబరు మొదటి వారం నుండి చీరల పంపిణీని ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ రోజూ లక్ష చీరలను తయారు చేస్తున్నారు. ఈ చీరలను సిరిసిల్లలో 20 వేల మంది పవర్‌లూమ్ నేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఎలాంటి కొరత లేరకుండా చూసేందుకు 3 లక్షల చీరల బఫర్ స్టాక్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి ,చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జగణనలో కులగణన చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేలా ప్రధానిని ఒప్పించాలని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌ను ఎంపి.ఆర్



కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్ తదితరులు

కృష్ణయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 16డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 56శాతం ఉన్న బిసిలకు స్థానిక సంస్థలల్లో 18నుంచి 22శాతం వరకు రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. అలాగే కేంద్ర స్థాయిలో విద్యా,ఉద్యగాలల్లో కేవలం 27శాతం మాత్రమే ఉందన్నారు. రాజ్యాంగంలోని 15(4) ,16(4) ఆర్టికల్‌లో జనాభా ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉందని ,ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం స్థానిక ,చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారు కానీ బిసిలకు కల్పించకపోవడం అన్యాయం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు. ఈకార్యక్రమాలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నందగోపాల్, టి.రాజ్‌కుమార్, గోవింద్, భాషయ్య, పరుషురామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నందిని పాలు లీటరుకు రూ.3 పెంపు

### తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా నిలిపివేత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నందిని పాల ధరను లీటరుకు 3 రూపాయలు చొప్పున పెంచుతూ ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ పెంపుదల మంగళవారం నుండి అమల్లోకి వచ్చింది. మరోవైపు పాల ఉత్పత్తుల ధరలు కూడా స్వల్పంగా పెరిగాయి. పశు గ్రాసం ధరలతో పాటు, రవాణా చార్జీలు పెరగడంతో పాల రేటును లీటరుకు కనీసం 5 రూపాయల మేర పెంచాలని పాల సమాఖ్య సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

**తిరుపతి దేవస్థానానికి షాక్ ఇచ్చిన నందిని**

తిరుమల తిరుపతి దేవ స్థానానికి మిల్క్ ఫెడరేషన్ షాక్ ఇచ్చింది. నందిని పాల బ్రాండ్ నెయ్యిని తిరుపతి దేవస్థానానికి సరఫరా చేయకూడదని నిర్ణయించింది. నెయ్యి ధరకు సంబంధించిన సమస్య వల్ల టెండరు ప్రక్రియలో పాల్గొనేది లేదని కర్నాటక మిల్క్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. రైతు ప్రయోజనాల కోసం ఏర్పాటు అయిన తమ సంస్థ తక్కువ ధరకు నెయ్యిని సరఫరా చేసి నష్టపోవడం సరైనది కాదని మిల్క్ ఫెడరేషన్ భావిస్తోంది. తిరుపతి దేవ స్థానానికి నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక నందిని మిల్క్ డెయిరీ టెండర్లో కేజీకి 400 రూపాయలకు పైగా కోట్ చేసిందని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఎండి జగదీష్ మంగళవారం మీడియాకు తెలిపారు. 400 రూపాయల కంటే తక్కు కోట్ చేస్తే మాత్రం నష్టాలు వస్తాయని, అందుకే తాము తిరుపతి దేవ స్థానం టెండర్లలో పాల్గొనబోమని స్పష్టం చేశారు.

# మణిపూర్ ఖనిజ సంపద కార్పొరేట్లకు దోచిపెట్టే కుట్ర

### అందులో భాగంగానే అక్కడ హింస

### పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టడానికి సాగుతున్న కుట్ర ఫలితంగానే అక్కడ హింస చెలరేగుతుందని పౌరహక్కులనేత ప్రొఫెసర్ హరగోపాల్ ఆరోపించారు.

ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఇండియా (మెఫి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన మెయితీ తెగవారిని రెచ్చగొట్టి, వారి ఆకృత్యాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. విభజించు పాలించు సిద్ధాంతాన్ని పాటిస్తున్న ప్రభుత్వాలు చూసిచూడటన్లుగా వ్యవహరిస్తుండటం వల్లే హింస మరింత ప్రజ్వరిల్లుతోందని అన్నారు. అధికార వర్గాలకు సన్నిహితంగా ఉన్న మెయితీలకు దొడ్డిదారుణ ప్రభుత్వవ ఆయుధాలు అందుతున్నా స్థానిక పోలీసులు, పారా మిలిటరీ బలగాలు మౌన ముద్ర పాటిస్తున్నాయని ఆరోపించారు.

మూడు వేల నుంచి నాలుగు వేలదాకా తుపాకులను, రెండు మూడు లక్షల దాకా బుల్లెట్లను మెయితీలు లూటీ చేస్తే వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన భద్రతా దళాలు.. "అయ్యా..బాబు,ఆయుధాలు అప్పగించండి" అని అంటూ ప్రాధేయపడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి దాకా మణిపూర్ రాజధాని ఇంపాల్‌లోనూ, దాని పరిసర ప్రాంతాల్లోనూ నివసిస్తూ ప్రభుత్వ కాంట్రాక్టులతో ధనికులుగా మారిన మెయితీలు ఇప్పుడు కొండ ప్రాంతాల్లోని అటవీ సంపదపై కన్నేశారన్నారు.




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

మెయితీ వర్గాన్ని కూడా షెడ్యూల్ తెగగా గుర్తించి వారిని ఆజాబితాలో చేర్చడానికి చర్యలు చేపట్టాల్సిందిగా మణిపూర్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో నిరుపేద ఆదివాసీలైన కుకీ వర్గం వారు ఆందోళన ప్రారంభించారని దీంతో వారిమీద మెయితీలు దాడులకు తెగబటంతో హింసకాండ చెలరేగిందని హరగోపాల్ వివరించారు. దాడులు ఆపి శాంతిని నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ,కేంద్ర ప్రభుత్వం కానీ చిత్తశుద్ధితో చర్యలు చేపట్టలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటించిన తర్వాతే అక్కడ ఘర్షణలు ఎక్కువయ్యాయని ఆరోపించారు.

ఈ కార్యక్రమానికి 'మెఫీ ట్రస్టీ సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్ అధ్యక్షతన వహిం చగా, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, ఏపీ ప్రభుత్వసలహాదారు దేవులపల్లి అమర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి ఏ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.'

# సుబ్రహ్మణ్యం స్వామి గుడిలో సామాన్లు అపహరణ



**గండేపల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న పొలిమేర నాగ సుబ్రమణ్యం స్వామి వారి గుడిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో తాళం వేసిన గదిని తీసి గదిలో ఉన్న సామాన్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని ఆలయ ధర్మకర్త సిరిదెళ్ల అబ్బులు గురువు తెలియజే శారు. మైకు, యాంప్లిఫైర్, వైరు, ప్రసాదం చేసుకునే రాగి పాత్రలు, వంట చేసుకునే సామాన్లు, స్వామివారి దుస్తులు, గుడికి సంబంధించిన సామాన్లన్నీ దొంగి లించడం జరిగిందన్నారు. ఈ దొంగిలించబడ్డ వస్తు వుల విలువ సుమారు 60 వేల రూపాయలు ఉం టుందని అబ్బులు గురువు అన్నారు. ఇదివరకు రెండు మూడు సార్లు ఈ గుడిలో ఉన్న సామాన్లు దొంగలు అపహరించుకు పోయారని గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు, గ్రామస్తులు తెలిపారు. వారిపై పోలీ స్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బుధవారం ఆగస్టు 2 2023


# నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ

## - మీడియాకు వివరాలు వెల్లడించిన ఎంపీ భరత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గల నిడద వోలు, అనపర్తి రైల్వే స్టేషన్లకు మహర్దశ. ఈ రెండు స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు రూ.47 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెచ్చిం చనున్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. సోమవారం రాత్రి ఆయన ఢిల్లీ నుంచి రాజమండ్రి మీడియాకు ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. 'అమృత్ భారత్' పథకంలో భాగంగా నిడదవోలు రైల్వే స్టేషను ను అభివృద్ధి చేసేందుకు రూ.27 కోట్లు, అలాగే అనపర్తి రైల్వే స్టేషను అభివృద్ధికి రూ.20 కోట్లు రైల్వే శాఖ శాంక్షన్ చేసిందన్నారు. ఈ పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6న వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఎంపీ భరత్ తెలిపారు. రైల్వే శాఖకు ఈ రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని కోరుతూ నేను రాసిన లేఖలపై స్పందిస్తూ ఇటీవలే రైల్వే శాఖ ఉన్నతాధికారులు నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్లను సందర్శించారన్నారు. వారికి ఆయా రైల్వే స్టేషన్లలోని సమస్యలు, ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలు తదితర విషయాలను సవివరంగా తెలియజేశానన్నారు. ఈ నేపథ్యంలో నిడదవోలు, అనపర్తి రైల్వే స్టేషన్ల అభివృద్ధికి 'అమృత్ భారత్' పథకంలో నిధులు మంజూరు కావడమే కాకుండా ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం చాలా సంతోషకరమని ఎంపీ భరత్ తెలిపారు.

# జగనన్న సురక్ష కింద పూర్తి స్థాయిలో పౌర సేవలు : కలెక్టర్ కె.మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి గత 4 ఏళ్లల్లో సంతృప్తత స్థాయిలో పౌర సేవలు అందించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. జగనన్న సురక్ష కింద సంతృప్తి స్థాయిలో గత 31 రోజుల్లో 5,77,753 మందికి సేవలు అందించడం జరిగిందని అన్నారు. మిగిలిన వాటిని కూడా అర్హత మేరకు సత్వరం పరిష్కారం చేస్తామని మాధవీలత అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్వో జి.నరసింహం, ఆర్డీవో ఏ.చైత్ర వర్షిణితో కలిసి మీడియాతో కలెక్టర్ కె మాధవీలత మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థ ద్వారా 540 సేవలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 99 శాతం మంది అర్హులకు నవరత్నాలు కింద పథకాలను ప్రజలకు చేరవేయడం జరిగిందన్నారు. మిగిలిన ఒక్క శాతం మందికి కూడా సేవలు, పథకాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కింద వార్డు స్థాయిలో ఏడు రోజులు ఇంటింటి సర్వే నిర్వహించి, సేవా విజ్ఞప్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఎనిమిదోవ రోజు ఆయా గ్రామాల్లో, సచివాలయ పరిధిలో గ్రామసభ సమావేశాలు నిర్వహించి ధ్రువ పత్రాలు అందజేశామన్నారు. పదకొండు శాఖల నుంచి ఉచితంగా సేవలు అందించేందుకు 5,94,139 సంబంధించి టోకెన్లు జారీ చేయగా వాటిలో 5,79,067 సర్వీసులను గుర్తించి 5,77,753 సేవలను లబ్ధిదారులకు అందించామని కలెక్టర్ మాధవీ లత పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న 512 సచివాలయలోని 6,51,015 కుటుంబాలకు గాను, 5,86,791 కుటుంబాలను 9,559 వాలంటీర్లు మరియు 3,937 సచివాలయ సిబ్బంది జగనన్న సురక్ష ప్రోగ్రాంలో (మిగతా 6వ పేజీలో)

# బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం : బొడ్డు వెంకటరమణ



**కోరుకొండ, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీబూత్ కమిటీ కన్వీనర్లతో దోసకాయలపల్లి జంక్షన్ వద్ద ఉన్న నాగ సాయిరామ్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న 2004 ఎన్నికల దృష్ట్యా స్పెషల్ సమ్మరి రివిజన్ షెడ్యూల్ ప్రకారం 39 రాజానగరం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన ఓటర్ లిస్టులలో సవరణ ప్రక్రియ అవలంబించవలసిన అంశములపై సలహాలు, సూచనలు, మొదలగు అంశాలపై చర్చించడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ కమిటి కన్వీనర్లు, మండల గ్రామకమిటీ పట్టణ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇంఛార్జులు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

# అందరిని సమాన దృష్టితో చూడాలి : హెూంమంత్రి తానేటి వనిత



**గోపాలపురం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరి పట్ల మానవత్వంతో సమానత్వం చూపాలని రాష్ట్ర హెూంమంత్రి తానేటి వనిత సూచించారు. గోపాలపురంలోని కొండవీటి స్కూల్ ఆఫ్ నర్సింగులో మూడేళ్ళ పాటు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినిలకు క్యాపింగ్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి వనిత జ్యోతి ప్రజ్వలన చేసి 39 మంది విద్యార్థినిలకు క్యాప్‌లను అమర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని ఆసుపత్రులలో పేదవారి పట్ల నిర్లక్ష్య స్వభావంతో మెలిగారని, పట్టించుకునే వారు కాదని, అదే ఆసుపత్రుల్లో ధనికులు వచ్చినప్పుడు ఎంతో శ్రద్ధ వహించి చూసేవారన్నారు. ఆ విధానం సరైనది కాదని, ఎవరొచ్చినా తమ కుటుంబ సభ్యులుగా భావించి పని చెయ్యాలన్నారు. నర్సింగ్ విద్యార్థినిలు కొవొత్తు మాదిరిగా సమాజానికి సేవలంధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి వనిత సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.ఆశీర్వాదం, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సునీత, జంగారెడ్డిగూడెం నర్సింగ్ సూపరింటెండెంట్ సామ్రాజ్యం, గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు మేర్సి, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ కూసం మోహన్, ప్రభుత్వ కళాశాల చైర్మన్ వెలగా శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు : డిఎంహెచ్ఓ దుర్గారావు దొర



**అయినవిల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి ఎక్కువ. వరద, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అయితే ఈ ముప్పు మరింత ఎక్కువ. ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి దుర్గారావు దొర పేర్కొన్నారు. అయినవిల్లి మండలంలోని వరద ప్రభావిత ముంపు గ్రామాలైన కొండుకుదురు, పొట్టిలంక, గుండం మెరక గ్రామాలలో ఆయన తన సిబ్బందితో కలిసి నాటు పడవలపై సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ముంపు గ్రామాలలో అన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేలు, ముంపు ప్రాంతాల్లో చేపట్టిన చర్యల వివరాలను ఆయన వెల్లడించారు. గోదావరి ప్రభావం ఉండే గ్రామాల్లో గర్భిణీలను అప్రమత్తం చేసామన్నారు. కాన్పు సమయం సమీపించిన కొంతమందిని వరద ప్రభావం లేని ప్రాంతాల్లో బంధువుల ఇళ్ళకి పంపించామన్నారు. వీరవల్లి పాలెం, అయినవిల్లి లంక, కే పెదలంక, పొట్టిలంక, గుండం మెరక తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఇంద్రధనస్సు సర్వే చేస్తున్నారన్నారని తెలిపారు. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు చిన్నారులకు టీకాలు, గర్భిణీలకు వైద్య సేవలపై వివరాలు సేకరిస్తున్నామన్నారు. డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, అతిసారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించేలా కార్యచరణ సిద్ధం చేశామని తెలిపారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలను నియమించమన్నారు. వైద్యాధికారి, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, ఆరోగ్య సిబ్బందితో ఉన్న బృందాలు సర్వేలో పాల్గొంటాయి అన్నారు.

ప్రస్తుతం కళ్లు కలక వ్యాప్తి ఎక్కువగా ఉందన్నారు. ఈ వైరస్ బారిన పడుని వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంటిని నలపకూడదని తెలిపారు. కంట్లో వేసుకునే చుక్కల మందును ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచామన్నారు.సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు కాచి వడగాడ్చిన నీరు మాత్రమే తాగాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి అంటు వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో సీసీ రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డా. సునీల్, హెల్త్ సూపెర్వైజర్స్ రామారావు, మేరీ, సత్య శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేసిన వైస్సార్సీపీ ప్రభుత్వం : మాజీమంత్రి గొల్లపల్లి



**మల్కిపురం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** వైస్సార్సీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. మట్టపర్రు గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. అమ్మ ఒడి చదువుకునే బిడ్డలందరికి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక బిడ్డకు మాత్రమే పరిమితం చేసిందని అన్నారు. మూడు వేల రూపాయలు ఫెంక్షన్ ఇస్తానని మోసం చేసిందని, మద్యపాన నిషేధం చేస్తానని మోసం చేసిందని, పెళ్లి కనుక ఇస్తానని మోసం చేసిందని, నిత్యావసర వస్తువులు, కరెంట్ బిల్లులు, గ్యాస్, పెట్రోల్ ధరలు, ఆర్టిసి టిక్కెట్ ధరలు విపరీతంగా పెంచేసి మోసం చేసిందని, మహిళల పై జరుగుతున్న దాడులను అదుపు చెయ్యటానికి దిశా చట్టం తెస్తానని చెప్పి మోసం చేసిందని, 45 సంవత్సరాలకే యస్సి, యస్టి, బిసి మహిళలకు ఫెంక్షన్ ఇస్తానని చెప్పి మోసం చేసిందని, మహాశక్తి పేరుతో చంద్రబాబు నాయుడు మహిళలను ఆర్థిక అభివృద్ధి దిశగా నడిపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి దుర్గాదేవి రాజేష్, కనుమూరి వెంకట సత్య నర్సింహరాజు, కడలి నాగేశ్వరరావు, బొలిశెట్టి అప్పారావు, రామేశ్వరపు ప్రభాకరరావు, మంగెన భూదేవి, బందెల పద్మ, కాండ్రేగుల భవాని లావణ్య, కందికట్ల నిర్మల, మట్టపర్తి లక్ష్మి, కేతా వెంకటలక్ష్మి, ముత్యాల దుర్గాదేవి, చెల్లింగి సీతామహాలక్ష్మీ, కోట పుష్పకుమారి, రాపాక అరుణకుమారి, పరసా సుజాత, చింతపల్లి నాగలక్ష్మి, కొత్తపల్లి విజయ, తాడి నాగ దుర్గ, కడలి పద్మ, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయిబాబు, కేతా శ్రీనివాస్, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, కోళ్ల జయేంద్ర కృష్ణ, రాపాక అనంద్ కుమార్, పిండి సత్యనారాయణ, బొక్కా గోవింద్, అల్లూరి మోహన్ రాజు, కాండ్రేగుల రాము, పితాని సూరిబాబు, గొణిపాటి రాజు, వలవల శేఖర్, గుడాల విశ్వనాథం, బొక్కా పృధ్వి, గుబ్బల విక్రమ్, మంతెన నర్సింహామూర్తి రాజు, నేరేడుమిల్లి కృష్ణాపతి రావు, నేరేడుమిల్లి సంపదకుమార్, చెవ్వాకుల వెంకటరత్నం, మైనం వెంకట స్వామి, అడబాల వెంకటసూరి, చెల్లింగి జనకిరామయ్య, సోమిశెట్టి ప్రకాష్, యల్లమిల్లి లక్ష్మణరావు, ముగ్గ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ప్రొఫెసర్ ఉదయ్ కుమార్‌కు డాక్టరేట్




**గండేపల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలకు చెందిన ఆదిత్య ఫార్మసి కాలేజ్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిస్తున్న తుమ్మల ఉదయ్ కుమార్‌కి జె.ఎన్.టి.యు. కాకినాడ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. డాక్టర్ ఈశ్వర్ గుప్తా, డాక్టర్ ప్రమీలా రాణి నేతృత్వంలో ఉదయ్ కుమార్ సమర్పించిన శీర్షిక: "డెవలప్మెంట్ ఆఫ్ ఫాస్ట్ డిసోల్వింగ్స్ డోసేజెస్ ఫార్మ్ ఆఫ్ బి.సి.ఎస్. క్లాస్ -11 డ్రగ్స్" అనే అంశంపై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా.తుమ్మల ఉదయ్ కుమార్. తన జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా. ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసి కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.రవిశంకర్,డా. డి. సతీష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రైతు భరోసా కేంద్రం ప్రారంభం



**అమలాపురం రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తో కలిసి గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భట్నవిల్లిలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్ ను మంత్రి ప్రారంభించారు. సర్పంచ్ తిరుకోటి సుజాత, తిరుకోటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌చిన్‌ను తగ్గించుకోవాలంటే..



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖ వర్చస్సును దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే. గడ్డం దగ్గర అదనపు లేయర్‌లా కనిపించే ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు అమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాల ద్వారా డబుల్‌చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి..

**ఎందుకిలా?**

డబుల్ చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఒకేసారి బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా - డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులవడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట.



**ఇలా తగ్గించుకోవచ్చు.....**

**బాగా నమలండి...!** ... డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్ఠంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖ వర్చస్సును సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే. తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో...** రెండు గుడ్లలోని తెల్లసొన ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా



మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు.

**గ్రీన్ టీ....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'.....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండేకొవ్వుతో పాటు దవడ, గడ్డం కింద పేరుకున్న అనవసరం కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో....** ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్ సమస్యను తగ్గించుకోవచ్చు.


- మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పం, పైకి-కిందకు కదిలించడం.. మొదలైన చిన్న చిన్న వ్యాయామాల ద్వారా కూడా ఫలితం ఉంటుంది.
- అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి. ❑

# ముంబయిని రంగులతో తీర్చిదిద్దుతోంది..

**ముంబయి అంటే మెరిసే మేడలేకాదు.. మురికివాడలూ కనిపిస్తాయి. వాటిని రంగులతో తీర్చిదిద్దుతోంది సంగీత. అవే కాదు.. నగరగోడలు, రద్దీ ప్రదేశాలన్నీ ఆమె చిత్రాలతో నిండిపోతున్నాయి. దేశంలో జి20 సదస్సు జరగనున్న సందర్భంగా ముంబయి కార్పొరేషన్ ఈ పనిని ఆమెకు అప్పగించింది. ఇంతకీ ఎవరీమె?**



సవాళ్లను స్వీకరించడమంటే సంగీతా బజానీకి చాలా ఇష్టం. బాంద్రా అండర్‌పాస్ గోడలపై 15 అడుగుల మ్యూరల్‌ని అయిదు రోజుల్లో పూర్తిచేయడం, మిలాన్ సబ్‌వే ఫ్లైఓవర్‌పై చారిత్రక కట్టడాలు. ఇవన్నీ ఆమెలో పోటీతత్వానికి చిహ్నాలే ఇవేకాదు.. దీనిపైనా చిత్రాలు గీయొచ్చా అని ఆశ్చర్యపోయేలా చేసిన సందర్భాలెన్నో. స్కై, స్క్రేపర్స్, కార్లు, వాహనాలు.. ఇలా ఎన్నో ఆమె కాన్వాసులుగా మారాయి. సంగీత పుట్టి పెరిగిందంతా స్పెయిన్‌లో పెళ్లయ్యాక ముంబయిలో స్థిరపడ్డారు. చిన్నతనం నుంచీ బొమ్మలు గీయడం, ఆకృతుల తయారీపై ఆసక్తి, దానిలోనే డిగ్రీ పట్టా అందుకొని ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నారు. తన చిత్రాలు, ఆకృతులతో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తుంటారు. 2016లో పిరమల్ గ్రూప్ కోసం 18 అడుగులు ఎత్తులో పల్లాడియం మాల్‌లో వృథా వస్తువులు, బాటిల్ మూతలు టైప్‌రైటర్ మొదలైన వాటితో ఓ ఆకృతిని తయారుచేసి అందరి దృష్టీ ఆకర్షించారు. తర్వాత అలాంటి ఎన్నో అవకాశాలు అందుకున్నారు ఆమె టాటా సహా ఎన్నోకార్ల కంపెనీలతోనూ పనిచేశారు. టాటా తమ నానోకారు ప్రచారంలో భాగంగా కెమెరా ముందు ధైర్యంగా పెయింట్ చేయగల ఆర్టిస్ట్ కోసం చూసింది. అప్పుడు సంగీత ముందుకొచ్చారు. అలా 2012లో తొలిసారి నానో కారుపై చిత్రాలు వేసినామె తర్వాత బిఎండబ్ల్యూ , జీప్, బెంజ్, ఆడి వంటివాటిపైనా తన ప్రతిభను ప్రదర్శించి ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. ఆర్ట్ గొప్పదనాన్ని వివరించేలా 'అల్ఫాజ్' పేరుతో లఘుచిత్రాన్ని రచించి, తీసినామె ఆర్ట్‌తో సోలో షోలనూ నిర్వహించారు. దాత కూడా. క్యాన్సర్ రిసెర్చ్‌కోసం నిధుల సమీకరణ కార్యక్రమాలను నిర్వహిస్తుం టారు. ఇవే ఆమెను ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ దృష్టిలో పడేలా చేశాయి. రూ.100 కోట్ల బ్యూటిపై ముంబయి ప్రాజెక్టులో భాగస్వామిని చేసింది.





నిజానికి గతంలోనూ సంగీత ఈ సంస్థతో కలిసి పనిచేశారు. ప్రతి ప్రాజెక్టుకీ ఓ పేరు పెడతా. దానివెనుక అర్థమూ ఉండేలా చూసుకుంటాననే సంగీత ముంబయి బాంద్రాలోని రద్దీ ప్రదేశాలు, అండర్‌పాస్‌లు, ఎక్స్‌ప్రెస్ హైవేలన్నింటినీ భిన్న చిత్రాలతో నింపేస్తున్నారు. ముంబయి ల్యాండ్ మార్క్స్ పేరుతో.. మిలాన్ ఫ్లైఓవర్‌కి గేట్‌వే ఆఫ్ ఇండియా, తాజ్‌మహల్ హోటల్, వాంఖడే స్టేడియం వంటి చిత్రాలు వేస్తానంటే నా భర్తతో సహా అందరూ చాలా కష్టం అన్నవారే. నాకేమో చేయలేవు అనగానే పట్టుదల వచ్చేస్తుంది. అందుకే 15 రోజులు గడువు పెట్టుకొని మరీ పూర్తిచేశాననే సంగీత గత ఏడాది నుంచి ఈ పనిలో ఉన్నారు. 38 డిగ్రీల వేడి, తాజా వర్షాల్లోనూ పనిచేస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. ❑

# చేతుల అందానికి జాగ్రత్తలు



- ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండుచుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దన చేసుకుంటే నలుపుపోయి నున్నగా, తెల్లగా ఉంటాయి.
- పెదాలు పగిలి నల్లగా వుంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పూసారంటే (పెదాలమీద) పగుళుల్పోయి గులాబీలాగా ఉంటుంది.
- గులాబీరేకుల రసాన్ని ముక్కుల్లో పిండినచో తల నొప్పి తగ్గుతుంది.
- రాత్రినిద్రపోయేటప్పుడు ఒక పువ్వురేకులను తింటే మోషన్ ఫ్రీగా అవుతుంది. శరీరానికి కండరాలకు శక్తిని కలగజేస్తుంది.
- నేలమీదగానీ, ఇంకెక్కడైనాకాని నూనె ఒలికితే చేతులు జిడ్డులు జిడ్డులుగా ఉండకుండా ఉండాలంటే, ఆ నె ఒలికినచోట టేబుల్‌సాల్టును చల్లండి. పది, పదిహేను నిమి షాలు పాటుంచి, తర్వాత తుడిస్తే నూనె మరకలు కన్పించవు.
- మీ బంగారునగలు క్లీన్ చేయాలంటే, ఒక స్టీలు గిన్నెలో ఒక చిటికెడు పసుపు, కొద్దిగా బ్లూ డిటర్జెంట్ పౌడర్ సరిపడ నీరు పోసి దానిలో నగలు వేసి, బాయిల్ అయ్యాక టూత్‌బ్రష్‌తో బ్రష్‌చేస్తే కొత్త వాటిలా తళతళలాడ్తాయి.
- కరేపాకు నిల్వ ఉండాంటే ఒక సీసాలో వేసి మూతపెట్టే ఉంటుంది. ❑

# చినుకు పడినా చెదరకుండా..

**ఎంత చక్కగా మేకప్ వేసుకుంటే ఏం లాభం. చినుకులకుకరిగి పోవాల్సిందేగా! ఈ చిట్కాలు పాటిస్తే.. తాజాగా ఉండే మేకప్‌ని సొంతం చేసుకోవచ్చు.**



- మేకప్‌కు ముందు మ్యాటీ ప్రైమర్ రాయండి. ఇది చర్మాన్ని మేకప్‌కి అనువుగా మారుస్తుంది. అదనపు నూనెలుత్పత్తిని అడ్డుకుని, జిడ్డు రాకుండా చేస్తుంది. ఎక్కువ సేపు తాజాగానూ ఉంచుతుంది.
- . లైట్ వెయిట్, వాటర్‌ప్రూఫ్ ఫౌండేషన్‌ని ఈ కాలంలో ఎంచుకోవాలి. ఇది మేకప్‌ని కరిగిపోకుండా చేస్తుంది.
- . వీలైనంతవరకూ తక్కువ మేకప్ వేసుకోవడం మేలు. అయితే, ఆ భావన రాకుండా ఉండేందుకు కళ్లు, పెదాలను హైలైట్ చేయడం మంచిది. వాటర్ రెసిస్టెంట్ ఐషాడో, ఐలైనర్, మస్కారాలు మీ కళ్లను అందంగా కనిపించేలా చేస్తాయి. పాడవకుండానూ ఉంచుతాయి.
- ఈ కాలంలో పెదాలకు బోల్డ్ షేడ్స్ బాగుంటాయి. మరీ కాంతిమంతంగా కనిపిస్తాయనుకుంటే సెమీ మ్యాటీ లిప్‌స్టిక్‌లను వాడండి. వర్షపు చినుకులకు పాడవకుండా స్మడ్జ్ ప్రూఫ్ రకాల్ని ఎంచుకోవాలి.
- ఈ కాలంతో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మంపై ఉన్న నూనె మెరిసేలా చేస్తుంది. దీన్ని అడ్డుకోవడానికి టాల్కం పౌడర్ వాడితే సరిపోతుంది. చివరగా మేకప్ ఎక్కువ సేపు తాజాగా ఉండేందుకు సెట్టింగ్ స్ప్రే చల్లండి. అలాగే జిడ్డుగా ఉన్నప్పుడు బ్లాటింగ్ పేపర్‌తో అద్దుకుంటే చాలు. ❑

# మీ మీద బెంగ పెట్టుకున్నారేమో !

**పిల్లల్ని పెంచడం అంటే మాటలేం కాదు. ఒకప్పటిలా ఇంటిల్లిపాదీ.. వారిని గమనిస్తూ.. మంచి చెడులు చెప్పే రోజులు కావివి. దాంతో ఆ పసి మనసులు తల్లి దండ్రుల చూపు తమవైపు తిప్పుకోవాలని రకరకాల ప్రయ త్నాలు చేస్తుంటారు. దాన్ని గుర్తించి సరిదిద్దకపోతే వారిలో ఆత్మ న్యూనత, అభద్రతా పెరిగిపోతాయి. అవేంటో తెలుసుకుందాం...**



**మిమ్మల్ని వదిలిపెట్టడం లేదా?..** పిల్లలు కొన్నిసార్లు అమ్మ చంక దిగరు. నాన్న కనిపించకపోతే ఏడుస్తారు. మీరు చేసే పనుల్ని అనుకరించడం, మీ వెనకాలే తిరగడం వంటివీన్నీ అభద్రతవల్లే అని గుర్తించండి. వారితో నాణ్యమైన సమయాన్ని గడిపి చూడండి. ఆపై కొత్త ఆటలు, పాటల్ని అలవాటు చేయండి. కచ్చితంగా ఆ ఒత్తిడి నుంచి బయటపడతారు.

**తమని గుర్తించాలని..** కొందరు గడుగ్గాయిలు.. అమ్మానాన్నల దృష్టిని మరల్చడానికి అల్లరిని ఆయుధంగా మలచుకుంటారు. బొమ్మలు విసరడం, విరగొట్టడం, గట్టిగా అరవడం, ఇతరుల్ని కొట్టడం.. వంటివన్నీ ఈ తరహావే. రోజంతా అలసిపోయి ఇంటికి వచ్చాక.. పిల్లల ఆటలూ, ముచ్చట్లను పట్టించుకునే తీరిక లేకపోవడమే ఇందుకు కారణం. అందుకే, ఏ కాస్త తీరిక దొరికినా.. లేదు, కాదు తర్వాత అని వారు చెప్పే విషయాలని వాయిదా వేయకండి. మీ ఆలుమగలిద్దరూ కలిసి మీమీ సమయాలను బట్టి వారితో గడిపే సమయానికి ప్రణాళిక వేసుకోండి. అప్పుడు ఈ సమస్య నుంచి బయట పడగలరు.

**అవన్నీ ఆకర్షించేందుకే..** తల్లిదండ్రుల దృష్టిని ఆకర్షించేందుకు పిల్లలు కొన్ని జిమ్మిక్కులు కూడా చేస్తుంటారు. అవసరం లేకపోయిన సాయం అడగటం. సొంతంగా పనులు చేసుకోగలిగినా కూడా తల్లిదండ్రులే చేయాలని మంకు పట్టడం వంటివన్నీ ఈ తరహానే. ఇలా చేస్తుంటే.. వారిని కొట్టడం, తిట్టడం చేయొద్దు గట్టిగా హత్తుకుని.. వారితో ఓ పది నిమిషాలైనా హాయిగా గడిపేయండి. కచ్చితంగా వారికి ఓదార్పు దక్కుతుంది తేలికపడతారు. ❑

# టమాటా కీమా బాల్స్..



**కావలసినవి :** కీమా-పావు కిలో (మెత్తగా ఉడికించుకోవాలి) టొమాటో -3 (మిక్సీ పట్టుకోవాలి జ్యూస్‌లా ) నిమ్మరసం-1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు- 1 టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్, బీట్‌రూట్ తురుము-2 టేబుల్ స్పూన్ చొప్పున, మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం-1 టీస్పూన్ చొప్పున. బ్రెడ్ స్లైసెస్-సుమారుగా 10 (నాలుగు వైపులా అంచుల కట్‌చేసి పెట్టుకోవాలి) పాలు-కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**

- . ముందుగా టేబుల్ స్పూన్ నూనెలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి.
- వీటిని దోరగా వేయించుకుని.. మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్ కారం కూడా వేసి.. కలపాలి.
- కాసేపు మూతపెట్టి చిన్న మంట మీద ఉడికించుకోవాలి.
- ఇందులో కీమా వేసుకుని,
- నిమిషాల పాటు గరిటెతో బాగా కలిపి టమాటో జ్యూస్, నిమ్మరసం వేసుకుని దగ్గరపడేవరకూ చిన్న మంట వీదుంచాలి.
- దగ్గరపడిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.
- తర్వాత ప్రతిబ్రెడ్ స్లైడ్‌ని పాలలో ముంచి రెండు చేతుల మధ్య పెట్టి, పాలు లేకుండా గట్టిగా ఒత్తుకోవాలి.
- అందులో కొద్దికొద్దిగా కీమా మిశ్రమం పెట్టుకుని ఉండల్లా చేసుకోవాలి.
- అనంతరం నువ్వుల్లో ఆ బాల్స్‌ని దొర్లించి.. వాటిని నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ❑

**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# శిక్షకాదు - శిక్షణ

ఒకనాడు రాజుగారు తన పరివారంలోని ఒకనిని తన చెంతకు పిలిచి 'రేపు ఈయన్ను నా మంత్రిగా నియమ ఇంచబోతున్నాను' అని నిండు సభలో ప్రకటించాడు. సభలోని వారందరూ కరతాళధ్వనులతో హర్షాన్ని వెలిబుచ్చారు. ఆ వ్యక్తి తన ఇంటికి వెళ్లి తన భార్యాపిల్లలకు ఆ విషయాన్ని తెలిపాడు. అందరూ ఎంతో సంతోషంగా ఆ రాత్రి గడిపారు. మరుసటి రోజు ఉదయమే ఆ వ్యక్తి స్నానపానాదులు ముగించి సభకు వెళ్లటానికి సిద్ధపడుతున్న సమయంలో కొందరు భటులు వచ్చి మిమ్మల్ని బంధించి, చేతులకు సంకెళ్లు వేసి సభకు తీసుకొని రావలసిందిగా రాజుగారు ఆజ్ఞాపించారు అని చెప్పారు. అందరికీ ఆశ్చర్యం, దుఃఖం కల్గింది. భటుల వెంట సభకు వెళ్లాడాయన. రాజుగారు అందరి సమక్షంలో వీడొక దేశ ద్రోహి, వీనిని సాయంత్రం వరకు కొరడాలతో కొట్టి సూర్యాస్తమయం తర్వాత వీనిని ఉరితీయండి' అని భటులకు ఆజ్ఞ ఇచ్చాడు. మహారాజా! అని అతడు ఏదో చెప్పబోయాడు. నీవు చెప్పవలసింది, నేను వినవలసింది ఏమీ లేదు అని రాజుగారు సభ నుండి వెళ్లాపోయారు. భటులు అతనిని తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు. సూర్యాస్తమయమైన తర్వాత అతన్ని ఉరికంబానికి ఎక్కించారు. సరిగ్గా ఉరితీయబోతున్న సమయంలో రాజుగారు అక్కడికి వచ్చి ఇతన్ని దించండి, మేలైన ఆహారాన్ని దుస్తులను ఇచ్చి సభామంటపానికి తీసుకరండి అని ఆజ్ఞపించాడు. వారు అలాగే చేశారు. మేళ తాళాలతో రాజు ఎదురొచ్చి, అతనిని మెడలో పూలహారం వేసి వేదికపైకి తీసుకెళ్లి నేటినుంచి ఈయన మంత్రిగా వ్యవహరిస్తాడు అని ప్రకటించాడు. ఆనందం నుంచి తేరుకొని ఆ వ్యక్తి 'మహారాజా! ఇంతకూ అంత ఘోరమైన శిక్ష ఎందుకు వేసినట్లు?' అని అడిగాడు. అప్పుడు రాజుగారు మహామంత్రీ! అది శిక్షకాదు, శిక్షణ. సరైన విచారణ జరుపకుండా శిక్షను ఏ వ్యక్తికైనా ఇస్తే ఆ వ్యక్తి పడే బాధ ఎలాంటిదో అనుభవ పూర్వకంగా మీకు తెలుసుంటే మంచిదని అలా చేశాను' అన్నాడు. ఉన్నత పదువులను అలంకరింపబోయే వారికి ప్రజల కష్టాలు అంటే ఎలా ఉంటాయో తెలిసుంటే మంచిదే. విధి నిర్వహణలో జాగ్రత్త వహిస్తారు.

- రాచమడుగగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# బాలింతలకు పాలు పడాలంటే !

**పసిపిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరం, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెంచడానికి ఇవి ఎంతో దోహదం చేస్తాయి. కానీ కొంతమంది తల్లుల దగ్గర పిల్లలకు సరిపడా పాలు ఉండవు. అలాంటివారు ఈ ఆహార పదార్థాలకు తీసుకోండి అంటున్నారు నిపుణులు.**



**ఓట్స్ :** తల్లిపాల వృద్ధికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి. ప్రసవానంతరం జరిగే రక్తస్రావం వల్ల ఐరన్ శాతం తగ్గుతుంది. తద్వారా ఎనీమియా వచ్చే అవకాశం ఉంటుంది. ఓట్స్ దీనిని అడ్డుకుంటాయి. వీటిని పాలతో కానీ, తేనెతోకానీ కలిపి తీసుకుంటే చక్కగా పాలు పడతాయి. ఓట్స్ బిస్కెట్లు తిన్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

**కమలా పండు ..** రోజుకు ఒక గ్లాసు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం మంచిది. తల్లి విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల, బిడ్డకు ఇచ్చే పాలల్లో అది సమృద్ధిగా లభిస్తుంది. తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు వంటి వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**బ్రౌన్ రైస్ ..** దీనిలో ఫైబర్, న్యూట్రియెంట్స్ ఎక్కువ. రోజుకి ఒక కప్పు బ్రౌన్‌రైస్ తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలకి కావాల్సిన కార్బోహైడ్రేట్స్ లభిస్తాయి. వీటిని రెండు గంటల ముందు నానపెట్టి వండాలి.

**పాలకూర..** దీనితో పాటు మిగిలిన ఆకుకూరలు బాలింతలకు మంచిదే. ఇది ముఖ్యంగా సిజేరియన్ ద్వారా బిడ్డని కన్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

**నట్స్ ..** జీడిపప్పు, వాల్‌నట్స్, బాదం పప్పులు పాలిచ్చే తల్లులకు బాగా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్, మినరల్స్, విటమిన్లు, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు తల్లీబిడ్డలకు ఎంతో మేలు చేస్తాయి. రోజుకు ఐదు బాదం గింజలను నానబెట్టి తింటే చక్కని ఫలితం ఉంటుంది.

**గుడ్లు..** ప్రొటీన్, విటమిన్‌లు డి, బి12 ఉంటాయి. ఇవి చిన్నపిల్లల్లో మెదడు ఎదుగుదలకు తోడ్పడతాయి. బాలింతలు రోజుకి కనీసం రెండు గుడ్లు ఉడికించి లేదా ఆమ్లెట్ రూపంలో తిన్నా మంచిదే.

**క్యారెట్..** గర్భిణులు, బాలింతలకు విటమిన్ 'ఎ' చాలా అవసరం. క్యారెట్‌లో ఉండే బీటా కెరటిన్‌తో ఎ విటమిన్ లోపం రాకుండా ఉంటుంది. సూప్, సలాడ్, జ్యూస్ రూపాల్లో తీసుకోవచ్చు.

**చేపలు..** ఇవి గర్భిణిలు, బాలింతలకి మంచి పోషకాహారం. వీటిలో 'డి' విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల నరాల వృద్ధికి ఉపయోగపడుతుంది. వారానికి రెండు సార్లు చేపలు తినడం వల్ల ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు లభిస్తాయి. ఇవి కాకుండా వెల్లుల్లి, బార్లీ, జీలకర్ర వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం వల్ల కూడా బిడ్డకి సరిపడా పాలు పడతాయి. ❑

## జల జీవన స్రవంతి పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ జడ్పీటీసి




**గోకవరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న జల జీవన స్రవంతిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గోకవరం మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. గోకవరం పంచాయతీ వీరలంక పల్లి గ్రామంలో 22 లక్షల రూపాయలు నిర్మించనున్న జల జీవన స్రవంతి కార్యక్రమాన్ని ఈరోజు కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో జడ్పిటిసి ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కులాయిల ద్వారా మంచినీటిని ఇవ్వాలని ప్రభుత్వ సంకల్పంతో పనిచేస్తుందని ఈ పథకాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల ఎంపీపీ జడ్పిటిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించగా ముఖ్య అతిథులుగా గోకవరం సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి టాంకాల శ్రీనివాస్ చింతల అనిల్ పనులు వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది : ఎమ్మెల్యే చిట్టిబాబు



**మామిడికుదురు, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఏటిగట్టు వద్ద పెదపట్నం గ్రామానికి చెందిన 821 వరద ప్రభావిత కుటుంబాలకు, అప్పనపల్లి గ్రామంలో 1831 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



**అల్లవరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** బోడసకుర్రు వరద బాధిత కుటుంబాలకు పునరావాస కేంద్రం వద్ద ప్రభుత్వం తక్షణ సాయం కింద 25 కేజీలు బియ్యాన్ని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు ఇళ్ల శేషారావు, జడ్పిటిసి కొనుకు గౌతమి, తాసిల్దార్ నాదెండ్ల శివప్రసాద్, మండల అభివృద్ధి అధికారి బి ఎస్ ఎస్ కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఎంపీటీసీ బ స్వాని పద్మ, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, అడపా శ్రీను, వీఆర్వో ఉల్లేష్, జల్లి రాధాకృష్ణ, దొమ్మేటి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ ఆస్తుల పరిరక్షణ మనందరి బాధ్యత : ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని దేవాదాయ ధర్మాదాయ ఆస్తుల పరిరక్షణ మనందరి బాధ్యత అని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోకనాడ అన్నదాన సమాజం ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ వి.చందన ఎమ్మెల్యే కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిసి కలుసుకుని పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ దేవాలయ ధర్మాదాయ ఆస్తుల పరిరక్షణలో ఎప్పుడు ముందుండి రక్షణ కల్పిస్తానని, మన పూర్వీకులు దానధర్మాల పేరిట ఆలయాల నిర్వహణ నిమిత్తం ఇచ్చిన భూములను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉంటుందన్నారు. ఆలయాల అభివృద్ధికి అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని అన్నారు. ఈ సమావేశంలో కాకానాడ అన్నదాన సమాజం సూపరింటెండెంట్ పీవీ సత్య కుమార్ పాల్గొన్నారు.

# వరద ముంపులో పాఠాలు...విషసర్పాల భయంతో తల్లితండ్రులు



**అమలాపురం రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో అమలాపురం రూరల్ మండలం మీదుగా సాగిన అప్పర్ కౌశిక్ డ్రైన్ పొంగి వరద నీరు గ్రామాల్లోకి ప్రవహిస్తోంది. బండారులంక, సాకుర్రు, గున్నేపల్లి అగ్రహారం, నల్లమిల్లి, ఇందుపల్లి గ్రామాల్లోని పలు ప్రాంతాలకు వరద నీరు చేరుతుంది. ఇప్పటికే కూరపాదులు నీట మునిగాయి. పొలాల్లోకి వరద నీరు చొచ్చుకు వస్తుంది. ఇందుపల్లి జాంబవానిపేటలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆ వరద ముంపులోనే కొనసాగుతోంది. వరద ఉధృతి పెరుగుతున్న ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. కానీ విషసర్పాల భయంతో తల్లితండ్రులు హడలెత్తిపోతున్నారు. విద్యాశాఖ అధికారులు అటువైపునకు కన్నెత్తి చూడడం లేదు. దాంతో పాఠశాలకు సెలవు ప్రకటించకుండా యధావిధిగా నడుపుతున్నారు. పాఠశాల చుట్టూ వరద నీరు చేరడమే కాకుండా ఇప్పటికే మరుగుదొడ్లు, పిల్లల త్రాగే మంచినీటి కుళాయిలు వరద ముంపులో చిక్కుకున్నాయి. అదేవిధంగా అదే ప్రాంతంలోని కూరపాదులు వరద బారిన పడ్డాయి. బెండ, చిక్కిడి, బీర తదితర కూరపాదులను వరద ముంచేస్తుంది. చేతికొచ్చిన పంట వరద పాలు అవుతుందన్న భయంతో రైతన్నలు ఆ పంటను ఓబ్బిడి చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. జాంబవానిపేట పాఠశాలలో వైద్య శిబిరం కొనసాగుతుంది. పంచాయితీ అధికారులు ఆ చుట్టు ప్రక్కల అంతగా కనిపించడం లేదు. ఇళ్ల చుట్టూ వరద నీరు చేరుతున్న బాధితులను అప్రమత్తం చేసేందుకు అధికారులు కరువయ్యారు. దాంతో గత మూడు రోజుల నుండి వరద నీటిలోనే బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామంటూ బాధితులు చెప్పుకొస్తున్నారు.

# పాము కాటుకు గురైన వ్యక్తిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం : కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అయినవిల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** పాము కాటుకు గురైన వ్యక్తిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. అయినవిల్లి మండలంలోని వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన మేడిశెట్టి నాగ బ్రహ్మాజీ రావు తన ఇంటి వద్ద మంగళవారం పశువులకు గడ్డి పీకుతుండగా విష సర్పం కాటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు తేరుకుని మెరుగైన వైద్యం కోసం వెంటనే వీరవల్లిపాలెం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వెళ్ళారు. అక్కడ బాధితుడు బ్రహ్మాజీరావుకు యాంటీ స్నేక్ ఇంజక్షన్ ఇచ్చారు వైద్యులు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం బ్రహ్మాజీ రావును అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కిమ్స్ ఆసుపత్రికి చేరుకుని బాధితుడు బ్రహ్మాజీరావు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాము కాటుకు గురైన బ్రహ్మాజీకి ప్రభుత్వ పరంగా వైద్య సహాయం అందజేస్తామని, బ్రహ్మాజీ త్వరగానే కోరుకుంటారని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు కలెక్టర్ హిమాన్షు శుక్లా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో స్పెషల్ బెడ్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ



వ్యవస్థను నియమించామన్నారు. వైద్యానికి ప్రతి రూపాయి ప్రభుత్వ పరంగా వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వర్తించినా వర్తించకపోయినా పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్యం ఖర్చులు భరిస్తుందని అన్నారు. విషయం తెలిసిన వెంటనే పలువురు ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# విష్ణుశ్రీ రెస్టారెంట్‌కు భారత్ కీ అన్మోల్ నేషనల్ అవార్డు ప్రధానం




**అమలాపురం టౌన్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో మంచి నాణ్యత తోను, క్వాలిటీ కుక్ పదార్ధములతోను శుభ్రతలు పాటించి ఫుడ్ రకాలను అందిస్తూ, భోజన ప్రియుల అభిమానం చూరగొని పేరు ప్రఖాత్యలు గడించిన విష్ణుశ్రీ రెస్టారెంట్‌కు భారత్‌కి అన్మోల్ 2023 నేషనల్ అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డును సోమవారం న్యూఢిల్లీలో జన్‌పథ్ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ భీమ్ హాల్ నందు విష్ణుశ్రీ రెస్టారెంట్ అధినేత నల్లా విష్ణు మరియు ఆయన తనయుడు నల్లా పవన్ కుమార్‌కి భారత్‌కి అన్మోల్ జాతీయ అవార్డును పద్మశ్రీ డాక్టర్ విజయ్ కుమార్ షా, హర్యానా ఎంపీ సునీతా దుగ్గల్, డాక్టర్ టి.ఎస్ రావు, దూరదర్శన్ జిఎం ఎస్.ఎమ్.ఖాన్, రాజ్యసభ ఎంపీ రాజ్మణి పటేల్, డాక్టర్ బ్లోస్సమ్ కొచ్చార్, భారత్‌కి అన్మోల్ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్, డా.జి.కె. వెంకట్ ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ప్రతి సంవత్సరం భారత్‌కి అన్మోల్ అనే సంస్థ దేశంలోనే వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన విభిన్న ప్రతిభావంతులను మరియు సంస్థలను గుర్తించి వారికి అవార్డులను ఇస్తుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మా విష్ణుశ్రీ రెస్టారెంట్‌కు ఈ జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఈ అవార్డుకి కారణమైన 28 సంవత్సరాలుగా ఎంతగానో ప్రోత్సహిస్తున్న మా కస్టమర్లకు మరియు మా స్టాఫ్‌కి ఈ ఘనతని అందిస్తున్నామని నల్లా పవన్ కుమార్ అన్నారు.

# జగనన్న సురక్ష కింద పూర్తి స్థాయిలో పౌర సేవలు : కలెక్టర్ కె.మాధవీలత

(5వ పేజీ తరువాయి)

భాగంగా మొత్తం 13,496 సిబ్బంది సర్వే చేయడం జరిగిందన్నారు. ఇందు కొరకు జిల్లా వ్యాప్తంగా 3 మునిసిపల్ కమీషనర్లు, 21 మండల స్పెషల్ ఆఫీసర్‌లు, 19 తహసిల్దార్‌లు, 18 మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, 18 ఈవోపియర్డిలు, 19 డిప్యూటీ తహసిల్దార్‌లు మొత్తం 98 మంది అధికారులు మరియు ఇతర మండల అధికారులు 44 టీంలుగా ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. జిల్లాలో మొత్తం 6,51,015 కుటుంబాల ఉండగా వాటిలో సర్వే చేసిన కుటుంబాల సంఖ్య - 5,86,791 కాగా సేవా టోకెన్స్ జెనరేట్ చేసిన సంఖ్య - 5,94,139 సర్వీస్ రిక్వెస్టు నమోదు చేసిన సంఖ్య 5,79,067 కాగా 5,77,753 సర్వీసులు అందించడం జరిగిందన్నారు. నవరత్నాలలో వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి సర్వేలో ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందని ప్రభుత్వం 15,241 మందిని గుర్తించామని, అర్హులైన వారి అందరికీ బై ఎన్యువల్‌లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 'జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అందించిన సేవలు అంశాల వారీగా ఆదాయ ధ్రువీకరణ పత్రములు- 2,20,271, కుల ధ్రువీకరణ పత్రాలు- 2,31,485, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ రీ ఇష్యూయెన్స్- 35,865, ఆర్వో ఆర్ వన్ బి సర్టిఫికెట్లు-29, 691, ఆదాయ ధ్రువ పత్రం రీ ఇష్యూయెన్స్ -26,015, అడంగల్ సర్టిఫికెట్- 14,529, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్-11,460, రైస్ కార్డ్ నందు వ్యక్తులను చేర్చుట - 2,346, సిసిఆర్ కార్డులు - 2067, కొత్త రైస్ కార్డులు- 682, రైస్ కార్డుల నుండి వ్యక్తులను విభజించుట - 519, ఆరోగ్యశ్రీ కార్డు అప్డేషన్- 289, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్- 245, కార్డ్ అడ్రస్ మార్పు-242, నూతన ఆరోగ్యశ్రీ కార్డులు- 85, మ్యారేజ్ సర్టిఫికెట్లు (రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు) - 81 మేర ధ్రువ పత్రాలు జారీ చేసామన్నారు. ప్రతి సేవలు అందించే క్రమంలో నిర్ణీత సమయం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలత అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు వైకాపా : ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ప్రజా సమస్యలు పరిష్కారం కొసమే రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమంనే నిర్వహిస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరం మండలంలోని తంటికొండ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే చంటిబాబు ఆధ్వర్యంలో గడపగడపకు వైకాపా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు తంటి కొండ గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో ఎమ్మెల్యే చంటిబాబు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్, వైయస్సార్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి. వరసాల ప్రసాద్, గ్రామ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ, వైకాపా నాయకులు బీసెట్టి వెంకటేశ్వరరావు, పెద్దాడ వెంకన్న దొర, మందపాటి సతీష్, తోలేటి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని అమలు చేయాలి

- ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలిసిన సచివాలయం ఏఎన్ఎంలు
- తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం



**రావులపాలెం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ మండల పరిధిలోని సచివాలయ ఏఎన్ఎంలు సోమవారం గోపాలపురంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఎంపిహెచ్ఎ(ఎఫ్) గ్రేడ్-2గా పదోన్నతి కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు, ఈ సందర్భంగా గ్రేడ్-2లకు వర్తించే అలవెన్స్ వర్తింపజేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో 10 నుండి 18 సంవత్సరాలు పని చేసిన వారి సర్వీసులను పరిగణనలోకి తీసుకోవాలని, తదితర అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏఎన్ఎంలు అనసూయ, సుబ్బలక్ష్మి, సత్యవేణి, సచివాలయ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉచిత రేషన్ పంపిణీ



**పి.గన్నవరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాగుల్లంక పంచాయతీకి సంబంధించి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలైన గుడ్డాయిలంక, పల్లిపాలెం, కాట్రగడ్డ, పెద్ద కందాల పాలెం, గ్రామాలకు చెందిన 1369 మంది రేషన్ కార్డుదారులకు మంగళవారం ఉచిత రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నాలుగు ఆవా సాలలో వరద నీరు గుమ్మాల వరకు చేరడంతో స్థానిక ప్రజానీకం జీవనోపాదులకు గత వారం రోజులుగా ఇబ్బందులు పడ్డారని కావున వారికి కూడా ఉచిత రేషన్ ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు ఉచిత రేషన్ కార్డ్ 25 కేజీలు బియ్యం కిలో కందిపప్పు కిలో బంగాళాదుంపలు కిలో ఉల్లిపాయలు లీటర్ పామాయిల్ అందించామన్నారు ఈ నాలుగు ఆవాసాలలో సుమారు 1369 మంది రేషన్ కార్డుదారులు ఉన్నారని వీరందరికీ ఉచిత రేషన్ అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి సర్పంచ్ ఎలమంచిలి కృష్ణవేణి, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు బీసీ సంక్షేమ అధికారి టి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎం భారతి, తాసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షునిగా పాము సూరిబాబు



**గండేపల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం ఉప్పలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా పాము సూరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా డిసిసిబి కార్యాలయం నుండి ఉత్తర్వులు అందినట్లు సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నానని, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గాను పనిచేస్తున్నానని తనకు గుర్తింపు ఇచ్చి రైతు శ్రేయస్సే ధ్యేయంగా భావించే తనకు సొసైటీ అధ్యక్ష పదవిని అప్పగించినందుకు సొసైటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ఎంపి వంగా గీతా విశ్వనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు, జిల్లా మంత్రులకు, జిల్లా డిసిసిబి అధ్యక్షులు ఆకుల వీర్రాజు, ఉద్యోగులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జేసిగా బాధ్యతలు స్వీకరించిన నుపూర్ అజయ్

**అమలాపురం టౌన్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత రెండవ జాయింట్ కలెక్టర్ గా ఎస్.నుపూర్ అజయ్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుతగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మహారాష్ట్రకు చెందిన నుపూర్ 2018 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. ఆమె ఇప్పటివరకు రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలో సంయుక్త కార్యదర్శిగా పనిచేసి బదిలీపై కోనసీమ జిల్లాకు వచ్చారు. ఆమెకు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎస్ సుధా సాగర్, డీఎస్ఓ, ఏ పాపారావు, డీఈవో కమల కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఏ బోసు బాబు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి ప్రభాకర్ డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనారాయణ, గ్రామ వార్డు సచివాలయనోడల్ అధికారి భీమేశ్వరరావు,వివిధ విభాగాలు సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ బాల బాలాజీస్వామి వారి దర్శనం పునరుద్ధరణ

**మామిడికుదురు, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి దర్శనం బుధవారం నుండి పునరుద్ధరణ చేసినట్లు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు, కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి మంగళవారం తెలిపారు. గోదావరి వరద తగ్గిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు యధావిధిగా స్వామివారిని దర్శించుకోవచ్చునని వారు తెలిపారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం



**అంబాజీపేట, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** మహిళల ఆర్థిక స్వాలంబనకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతో దోహదపడుతుందని రాజమహేంద్రవరం స్వర్ణా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ పి.స్వర్ణలత, సీఆర్పీ ఫోర్స్ ఇండియా ఫౌండర్ జి.పాల్ ప్రసాద్ అన్నారు. మండలంలోని గంగలకుర్రు పెదగరువులో సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, సీఆర్పీ పోర్స్ ఇండియా ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు, యువతులకు కుట్టుమిషన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్జీఓ ఉమెన్ ఎన్వవర్మెంట్ ద్వారా గత ఐదేళ్ల నుండి మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. మహిళలు, నిరుద్యోగ యువతి జీవనోపాది పొందాలనే లక్ష్యంతో రూ.7 వేలు విలువ చేసే కుట్టు మిషన్ను రూ.3,500లకు అందజేస్తున్నామన్నారు. మండలంలోని 8 గ్రామాల్లో టైలరింగ్, కుట్టు మిషన్లపై శిక్షణ పొందిన 200 మందికి గాను 100 మందికి ధృవీకరణ పత్రాలు, మిషన్లను పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికి త్వరలో అందజేస్తామన్నారు. 50 శాతం రాయితీపై ఇచ్చిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ కో ఆర్డినేటర్ నాని దానియేలు, జ్యోతిబాబు, వేణుబాబు, రోజారమణ, సుబ్బలక్ష్మి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత : తలారి



**గోపాలపురం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** సీఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ఈ ఏడాది పది, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రభుత్వం ఆణిముత్యాలుగా గుర్తించింది. నియోజకవర్గంలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచినా 9 మంది విద్యార్థులను గోపాలపురం జడ్పీ హైస్కూలులో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అభినందించారు. దుస్సాలువాలు, మూమెంటోలు, నగదు ప్రోత్సాహకాలు అందించి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువుకున్న వానికి వున్న విలువ చదువు లేని వారికి ఉండదని ఆనాడే బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తెలియజేసారని చెప్పారు. ఆయన బాటలోనే సీఎం జగన్ నడచుకుంటూ ఆయన ఆశయాలను సాకారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యులు లలిత, స్వర్ణలత, దేవరపల్లి ఎంపీపీ కేవికే దుర్గారావు, నాయకులు కూసం మోహన్, పోతిరెడ్డి నాగరాజు, ఏస్కె వలీ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అపారిశుధ్యం...కనిపించని శానిటేషన్....పట్టించుకోని అధికారులు



**అమలాపురం రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో అపారిశుధ్యం రాజ్యమేలుతోంది. ప్రజలను రోగాల బారిన పడవేసే దోమలకు ఈ అపారిశుధ్యం స్థావరాలుగా ఉపయోగ పడుతోంది. అపారిశుధ్యాన్ని తొలగించాల్సిన పంచాయితీ కార్యదర్శులు శానిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా చేయడం మానేశారు. కానీ లెక్కల్లో మాత్రం తప్పులు రాకుండా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మరీ రికార్డుల్లో రాసేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే బిల్లులు కూడా పెట్టేస్తున్నారు. కానీ ఆ స్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అమలాపురం డివిజన్ లో ఏ గ్రామంలో పర్యటించిన అపారిశుధ్యమే దర్శనమిస్తుంది. రోడ్లను కంపోస్ట్ యార్డులుగా వాడేస్తున్నారు. సాక్షాత్తు జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయం సాక్షిగా ఆ కార్యాలయానికి కూత వేట దూరంలో చెత్త కంపుకొడుతోంది. అయినా సరే ఆ చెత్తాచెదారాన్ని తొలగించేందుకు పంచాయితీ అధికారులు చొరవ తీసుకోవడం లేదు. అలాగే ఇందుపల్లి పంచాయితీ కార్యాలయం సమీపంలోని రోడ్డు పక్కనే చెత్తకుప్పలు పేరుకు పోయాయి. ఏ వేమవరం గ్రామ ప్రధాన రోడ్డును కంపోస్ట్ యార్డ్ గా ఉపయోగిస్తున్నారు. రోడ్డు పక్కనే చెత్తాచెదారం పేరుకుపోయింది. అయినా సరే ఆ చెత్తను తొలగించేందుకు పంచాయితీ అధికారులు చొరవ తీసుకోవడం లేదు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేంద్ర బిందువుగా మారిన అమలాపురంలోనే ఇలా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయంటే అపరిశుధ్యాన్ని తొలగించేందుకు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో స్పష్టంగా అర్థవుతుంది. 15 రోజులకు ఒకసారి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిబంధనలు ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదు. కానీ లెక్కల్లో మాత్రం పక్కాగా శానిటేషన్ చేస్తున్నట్లు కనిపిస్తున్నాయి. దోమలు గుడ్లు పెట్టకుండా నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు ప్రతీ శుక్రవారం చేయాల్సిన డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం కూడా ఆచరణలో ముందుకు సాగడం లేదు. దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ కొరవడడమే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అమలాపురం డివిజన్లో శానిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోకపోతే ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడక తప్పదు.

## జగనన్న సురక్ష నిర్వహణలో జిల్లా ప్రథమస్థానం : కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం టౌన్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గత జూన్ నెల 23 నుండి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలియజేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించి సామాజిక భద్రతను, జీవనోపాధిని పిల్లలు మహిళలు వృద్ధుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 515 సచివాలయాలు ద్వారా 7,72,844 టోకెన్లు జనరేట్ చేసి, 7,65,813 సర్వీస్ రిక్వెస్ట్లు పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన 11 రకాల పౌర సేవలే కాకుండా అదనంగా మరో తొమ్మిది రకాల పౌర సేవలను కలిపి 20 రకాల సేవలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో కీలక భూమిక పోషించిన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ శుక్లా అభినందించారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది అంకితభావంతో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు జవాబుదారీతనం, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో జిల్లాకు ప్రథమ స్థానం దక్కిందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సాంకేతిక కారణాలు ఇతర కారణాల వల్ల నిధులు మంజూరు కాక నిలిచిపోయిన పథక లబ్ధిదారులకు రాబోయే ఆగస్టు నెలలో నిర్వహించే బై యాన్యువల్లో సంక్షేమ పథకాలు లబ్ధిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి ఉమ్మడి రాష్ట్ర షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్

**అమలాపురం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు అమలాపురం ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ జరుగుతుందని కోనసీమ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు మెట్ల రమణబాబు, అల్లాడ శరత్ బాబులు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని రమణ బాబు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ సూచనలతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశం గర్వించదగ్గ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాయిరాజ్ మన ప్రాంతానికి చెందినవారు కావడం ఎంతో ఆనందదాయకమని, అందుకు తల్లిదండ్రులకు సభాముఖంగా అభినందనలు తెలియజేశారు. స్థానిక దుడ్డువారి అగ్రహారంలో మెన్స్ డబుల్స్, వెటరన్స్ డబుల్స్ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయని ఎంట్రీ ఫీజు వేయి రూపాయలు చెల్లించాలన్నారు. మెన్స్ డబుల్స్ విన్నర్కు రూ.50,000, రన్నర్ కు రూ.30,000, తృతీయ బహుమతిగా రూ.20,000, నాల్గవ స్థానంలో నిలిచిన వారికి రూ.10,000 నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు రంకిరెడ్డి కాశీ ప్రకటించారు. వెటరన్స్ డబుల్స్ విన్నర్కు రూ.30,000, రన్నర్



కు రూ. 20,000 నగదు బహుమతులను అందజేస్తామన్నారు. సాధనాల శ్రీనివాసరావు మెమోరియల్ పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రచార పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, రంకిరెడ్డి కాశీ విశ్వనాధం దంపతులు, పిఎస్.శర్మ,అల్లాడి సోంబాబు, ఎంఎస్వీ ప్రసాద్, గోకరకొండ నాగేంద్ర, కల్వకొలను బాబు, నల్లా శివ, ఆకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల ఎత్తివేతను విరమించుకోవాల్సిందే... లేదంటే సీఎం జగన్ అడ్డుకుంటాం



**అమలాపురం రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును జిల్లాకు పెట్టడాన్ని నిరసిస్తూ కొంతమంది సంఘవిద్రోహక శక్తులు అమలాపురంలో విధ్వంసం సృష్టించిన కేసులు ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాల్సిందేనంటూ జిల్లా దళిత ఐక్యవేదిక హెచ్చరించింది. లేదంటే అమలాపురంలో జరిగే సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ఐక్యవేదిక నాయకులు అల్టిమేటం జారీ చేశారు. జిల్లాలోని దళితులంత ఐక్యంగా అడ్డుకుంటారన్నారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలో గల దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు స్వగృహం వద్ద మంగళవారం జరిగిన ఐక్యవేదిక అత్యవసర సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా పేరును వ్యతిరేకిస్తూ విధ్వంసృష్టించిన దోషులను కఠినంగా శిక్షించకపోగా వారిపై ఉన్న కేసులను ఎత్తివేస్తామంటూ ప్రకటించడం ఎంతవరకు సమంజసమంటూ ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన స్వలాభం కోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దోషులను నిర్దోషులుగా ప్రకటించేలా కేసులు ఎత్తివేసే ఆలోచన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కేసుల ఎత్తివేత ప్రకటనను వెనక్కి తీసుకోకపోతే జగన్మోహన్ రెడ్డి అమలాపురం పర్యటనను అడ్డుకుని ఆందోళనకు దిగుతామని, నిందితులను కఠినంగా శిక్షించేంతవరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డిబి లోక్, ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, కోశాధికారి గెడ్డం సురేష్ బాబు, నాయకులు నెల్లి లక్ష్మీపతి, జక్కల అరుణ్ కుమార్, పులిదండి సత్యనారాయణ, నూక పెయ్యి చిన్న పినిపే జయరాజ్, గిడ్ల వెంకటేశ్వరరావు, మద్దాల చంటి, మెండు రమేష్ బాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, నెల్లి వెంకటరమణ, మచ్చ నాగయ్య, ఉబ్బన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకులో తండ్రీ కొడుకులు



**అమలాపురం రూరల్, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఆయన తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్లు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలన్నదే సీఎం జగన్ ఉద్దేశ్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేగంగా జరుగుతున్న రాజకీయాల నేపథ్యంలో గడపగడపకులో తండ్రీ కొడుకులు పాల్గొనడంతో చర్చాంశనీయంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడిపూడి సూర్యనారాయణరావు, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, సరెళ్ల రామకృష్ణ, గ్రామ సర్పంచ్ చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొంకాపల్లి ఎస్సీ హాస్టల్ నూతన భవనం నిర్మించాలి : పిడిఎస్‌యూ




**అమలాపురం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** అమలాపురం కొంకాపల్లిలో శిధిల స్థితిలో వున్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతిగృహంను వెంటనే పునర్నించాలని పిడిఎస్‌యు డిమాండ్ చేసింది. ఇందులో 100 మంది పేద దళిత విద్యార్థులు చదువుకుంటున్నారని భవనం ఎప్పుడు కూలుతుందో అన్న ప్రాణ భయంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మొత్తం భవనం శిథిలమైపోయి స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయని మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు భయ భ్రాంతులకు గురవుతున్నారని కావున దాదాపు 40 సంవత్సరాలు పూర్తయి పూర్తిగా శిథిలమైన భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని పిడిఎస్‌యూ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, డివిజన్ అధ్యక్షులు సాపే రమేష్‌తో కలిసి కొంకాపల్లి ఎస్సీ హాస్టల్ భవనాన్ని పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి నూతన భవనం నిర్మించాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పేద దళిత విద్యార్థుల ప్రాణాల పట్ల ప్రభుత్వము, అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆరోపించారు. హాస్టల్ భవనం నిర్మాణానికి ప్రభుత్వము అధికారులు స్పందించని పక్షంలో విద్యార్థులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం



**అంబాజీపేట, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, పొగ తాగేవారితో పాటు పక్కన పీల్చేవారు అనారోగ్యం పాలవుతారని అందువల్ల ధూమపానాన్ని నిర్మూలించి దూరంగా ఉండేలా ప్రతీ ఒక్కరిని చైతన్య పర్చాలని అమలాపురం ఏరియా ఆస్పత్రి టుబాకో ప్రోగ్రాం అధికారి ప్రమీల అన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్ఓ బి. అప్పారావు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆశా డే సమావేశంలో పొగాకు వల్ల వచ్చే నష్టాలను ప్రమీల వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు తీసుకోవడం వల్ల గుండె, ఊపిరితిత్తులు పాడైపోతాయని ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో పాటు క్యాన్సర్ బారీన పడతారని తెలియజేయాలన్నారు. అనంతరం పొగాకు వల్ల వచ్చే నష్టాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

ఎన్నికల నేపథ్యంలో..

# శ్రీలంక లేదా యుఎఇల్లో వచ్చే ఐపిఎల్ సీజన్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 2024 సీజన్ దేశం బయట జరిగే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. ఓవైపు లోక్‌సభ ఎన్నికలు, మరోవైపు 2024 టి20 ప్రపంచకప్ షెడ్యూలు నేపథ్యంలోఐపిఎల్ 2024 సీజన్‌నిర్వహణ బిసిసిఐకి కొంతతలనొప్పులు తెస్తోంది. ఐపిఎల్‌సహజంగానే మార్చి చివరి వారంలోప్రారంభం అయి మే చివరిలో ముగుస్తుంది. అయితే జూన్4నుంచి టి20ప్రపంచకప్ 2024 నిర్వహిస్తామని ఐసిసివెల్లడించింది. దాంతోప్రపంచకప్‌కోసం ఆదేశాల ఆటగాళ్లు 30 రోజులు ముందుగానేఐపిఎల్‌ను వీడాల్సి ఉంది. భారత జట్టు కూడా కనీసం 20 రోజులముందు సన్నద్ధతను మొదలు పెట్టాలి. ఇప్పటికే ఐపిఎల్‌కారణంగా భారత జట్టు ఐసిసి టోర్నీలు గెలవడంలేదనే విమర్శ




లున్నాయి. ఈక్రమంలోనే ఐపిఎల్ 2024 సీజన్ నిర్వహణ బహుశా శ్రీలంకలో జరిపే వీలును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఐపిఎల్ సీజన్ ముందుకు జరుపుదామంటే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులసిరీస్‌ను భారత్ జనవరి 25నుంచి మార్చి 11వరకూ ఆడాలి. ఈ టెస్ట్ సిరీస్‌నేపత్యంలో మార్చి మూడోవారంలోనే ఐపిఎల్‌ను ప్రారంభించే పరిస్థితులున్నాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు విడుదలయితే మ్యాచ్‌లకు అనుమతులుఇవ్వరు. ఈ సారి కూడా యుఎఇ లేదా శ్రీలంక వేదికగా ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ పెద్దలు ఆలోచనచేస్తున్నారు. ఐపిఎల్ 56 రోజులు జరుగుతుంది. కానీ 45రోజుల్లోనే టోర్నీని ముగించేందుకు ప్లాన్‌చేస్తున్నారు. డబుల్ హీడర్‌మ్యాచ్‌లు ఎక్కువ నిర్వహించేందుకు యోచిస్తోంది. అక్టోబరులో జరిగే వన్డే ప్రపంచకప్ తర్వాతనే ఐపిఎల్ 2024 పై ఆలోచనచేస్తామని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీ వేలం జరుగుతుంది. గతంలో లోక్‌సభ ఎన్నికలు జరిగినపుడు కూడా విదేశాల్లోనే ఐపిఎల్ నిర్వహించారు. ఈసారి కూడా లోక్‌సభఎన్నికలు పూర్తయ్యేరకూ మ్యాచ్‌లను యుఎఇ లేదా శ్రీలంక వేదికలుగా నిర్వహిస్తేనే మేలని బిసిసిఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం.




# చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో బ్రాడ్ చివరి సిక్సర్!

## యాషెస్ సిరీస్ సమం

**లండన్:** యాషెస్ 2023 సిరీస్‌ను ఎట్టకేలకు ఇంగ్లండ్ సమం చేయగలిగింది. ఐదో టెస్టులో గెలిచి సిరీస్‌ను సమంచేసింది. చివరి అంతర్జాతీయ టెస్టుమ్యాచ్ ఆడుతున్న స్టువర్ట్ బ్రాడ్‌కు ఘనంగా సెండాఫ్ ఇచ్చింది. యాషెస్ సిరీస్‌కు ఎందుకంత క్రేజో మరోసారి ఇంగ్లండ్‌నిరూపించింది. నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ సిరీస్‌లో చివరికి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, రెండు జట్లూ 2:2తో సమ ఉజ్జీలుగా నిలిచాయి. యాషెస్ ఐదో టెస్టులో 49 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2:2తో సమంచేసింది. సిరీస్‌లోభాగంగా తొలిరెండు టెస్టుల్లో ఓడి 0-2తో వెనకబడిన ఇంగ్లండ్ క్రమేపీ పుంజుకుంది. మూడో టెస్టు, ఐదో టెస్టులో గెలిచి సొంతగడ్డపై సిరీస్‌ను సమంచేసింది. ఈమ్యాచ్‌లో తన చివరి బంతిని సిక్సర్‌గా మలిచిన స్టువర్ట్‌బ్రాడ్ తానువేసిన చివరిబంతికి వికెట్‌తీసుకుని ఘనంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

క్రికెట్‌చరిత్రలోనే మరిచిపోలేని ఘనతను సొంతంచేసుకున్నాడు. 249 పరుగుల లక్ష్యంతో ఆసీస్ పది వికెట్లు తీయడమే లక్ష్యంగా ఇంగ్లండ్ జట్టు ఐదో రోజు ఆటను ప్రారంభించాయి. 3894 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో 135/0 ఓవర్‌నైట్ స్కోరు వద్ద చివరిరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే షాక్ తిన్నది. ఈదశలో స్మిత్ 54, ట్రావిస్ హెడ్ 43 పరుగులతో జట్టును కొంత ఆదుకున్నారు. లంచ్ బ్రేక్‌కు ఆసీస్ 238/3గా నిలిచింది. వర్షంతో ఆటకు అంతరాయం కలిగింది. ట్రావిస్ హెడ్‌తర్వాత స్వల్ప వ్యవధిలోనే స్మిత్, మిచెల్‌మార్ష్, మిచెల్ స్టార్క్‌లు వెనుదిరిగారు. మిగిలిన బ్యాటర్లుకూడా ఇంగ్లండ్ బౌలింగ్‌కు తలవంచారు. దీనితో 334 పరుగులకు ఆసీస్ ఆలౌట్ అయింది. గత సీజన్‌ను యాషెస్ సొంతంచేసుకున్న ఆసీస్ ఈసీజన్‌లో సిరీస్‌డ్రాగా ముగియడంతో యాషెస్ నిలబెట్టుకుంది. రెండో ఇన్నింగ్‌లో నాలుగు వికెట్లు తీసిన క్రిస్‌వోక్స్ ఇంగ్లండ్ జట్టు విజయంలో కీలకం అయ్యాడు. మొయిన్ ఆలీ మూడు, స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లు తీసాడు. కాగా ఈమ్యాచ్‌తో రిటైర్ అయిన స్టువర్ట్‌బ్రాడ్ అంతర్జాతీయ కెరీర్‌లో 167 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 604 వికెట్లు తీసాడు. అందులో 20సార్లు ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు తీసిన రికార్డు ఉంది. వన్డేల్లో 121 మ్యాచ్‌ల్లో కొనసాగి 178 వికెట్లు తీసాడు. టి20ల్లో 56 మ్యాచ్‌ల్లో 65 వికెట్లుతీసాడు. వీడ్కోలు సందర్భంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లు మొత్తం ఆతనికి అభినందనలు తెలిపారు.

# డ్వేన్‌బ్రావోతో టీమిండియా అలయ్‌బలయ్

**ట్రినిడాడ్:** విండీస్‌తో మూడో వన్డేకోసం టీమిండియా జట్టు మొత్తంట్రినిడాడ్‌చేరింది. ఈక్రమంలోనే ఆదేశ మాజీ దిగ్గజం డ్వేన్‌బ్రావోను కలిసారు. టీమిండియా సభ్యులకు ట్రినిడాడ్‌లోబ్రావో ఆహ్వానం పలికాడు. టీమం సభ్యులంతా బ్రావోతో నవ్వుతూ ముచ్చట్లు సాగించారు. కొందరు అయితే బ్రావోకుమారుడితోకూడా మాట్లాడారు. ఐపిఎల్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన రుతురాజ్ గైక్వాడ్, డ్వేన్‌బ్రావోలు చాలా సంతోషంగా గడిపారు. బ్రావో కుమారుడితోకూడా రుతురాజ్‌ముచ్చట్లు పెట్టాడు. జడేజా కూడా ఇదే ఫ్రాంచైజీ ప్లేయర్ కావడంతో బ్రావోతో స్నేహపూర్వక సంభాషణ కొనసాగించాడు. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ విడుదలచేసింది. మనం ట్రినిడాడ్‌లో ఉన్నపుడు అనే శీర్షికతో విడియోపోస్టు చేసింది. ఇక్కడి బ్రియాన్ లారా స్టేడియంలో భారత్, వెస్టిండీస్ మూడో వన్డేలో పోటీపడుతున్నాయి. తొలి వన్డేలో కష్టపడి నెగ్గిన భారత జట్టు రెండో వన్డేలో అనూహ్యంగా ఓటమి పాలయింద.ఇ దీనితోమూడో వన్డే ఈసిరీస్‌లో కీలకంగా మారింది. వెస్టిండీస్‌నుంచి వచ్చిన బెస్ట్ ఆల్‌రౌండర్లలో డ్వేన్‌బ్రావో ఒకడు.



తన దేశం తరపున 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టి20లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్ విభాగాల్లో సత్తాచూపించాడు. తర్వాత ఐపిఎల్‌లో కూడా ఒక లెజెండ్‌గా కొనసాగాడు. చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్‌కోచ్గఆ కూడా బాధ్యతలు తీసుకున్నాడు. చెన్నై ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్రపోషించాడు




# బుమ్రా కెప్టెన్సీపై భిన్నస్వరాలు

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా పునరాగమనంతోనే కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టి బిసిసిఐ కీలకనిర్ణయం ప్రకటించింది. సుమారు ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రాపై అదనపు ఒత్తిడిపెట్టినట్లుగా ఉందని క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఐర్లాండ్‌తో ఆగస్టు 18నుంచి జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు బిసిసిఐప్రకటించిన సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ ఉన్న తరుణంలో బుమ్రాపై అనవసర ఒత్తిడి ఎందుకు పెడుతున్నారన్న వాదన తెరపైకి వచ్చింది. కెప్టెన్‌గా భారత జట్టుకు వ్యవహరించడం బుమ్రాకు ఇది రెండోసారి. గతంలో ఇంగ్లండ్‌తో ఐదో టెస్టును భారత్ బుమ్రానాయకత్వంలోనే ఆడింది. బుమ్రా సన్నద్ధతకోసం బిసిసిఐ ఐర్లాండ్‌ను వేదికచేసుకుందని క్రికెట్‌మాజీలు చెపుతున్నారు. ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రా ఆసియకప్‌కు ముందే తన బౌలింగ్ లయను అందుకోడానికి ఐర్లాండ్ సిరీస్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. కెప్టెన్‌గా ఆతడిపై ఎలాంటి అదనపు ఒత్తిడి ఉండబోదని అంచనా. ఇప్పటికే ఇంగ్లండ్ వంటి జట్టుపైనే కెప్టెన్‌గా కొనసాగిన అనుభవం ఉందని బుమ్రా రాణించగలడని మరికొందరు చెపుతున్నారు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టి20 సిరీస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యనే ఐర్లాండ్‌కు కొనసాగించాలని ముందు భావించినా తర్వాత బిసిసిఐ నిర్ణయం మార్చుకుంది. బుమ్రాను ఎంపికచేసింది. ఈసారి బుమ్రా తనకు గాయాలు కాకుండాజాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఫిట్‌నెస్‌తోపాటే బౌలింగ్ సత్తాను కూడా నిరూపించుకోవాలి. మెగా టోర్నీలకు ముందు బుమ్రాకు కెప్టెన్సీ అప్పగించడం సరైన నిర్ణయం కూడా కాదని అంచనా. అదనంగా ఒత్తిడిపడుతుందని వెల్లడి అవుతోంది. బుమ్రా బౌలింగ్ ఎలా ఉంటుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాలని బుమ్రా చివరిసారిగా జింబాబ్వేతో గత ఏడాది ఆగస్టులో వన్డే మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత క్రీజులో కనిపించలేదు.ప్రస్తుతంఎన్సీలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన బుమ్రా ఏకంగా కెప్టెన్‌గానే మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వడంపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి.



# నేను కానీ బిసిసిఐ చీఫ్ అయితే!

## బోర్డును కూడా వదలని కపిల్ విమర్శల బాణి

**న్యూఢిల్లీ:** టీమిండియా కూర్పుపై భారీ విమర్శలుచేసిన క్రికెట్ మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ ఇపుడు బిసిసిఐపైనా విమర్శలు సంధించాడు. రోహిత్‌షేన ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రదర్శనచేసి టీమిండియా పదేళ్లగా ఎదురుచూస్తున్న ఐసిసి ట్రోఫీ కొరతను తీర్చాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే బిసిసిఐ ఈ మెగా టోర్నీకోసం కఠిన షెడ్యూలును రూపొందించిందని కపిల్ విమర్శించారు. మీరు బాగాచేస్తే దాన్ని సరైన బోర్డు అని అంటారు. సరైన బోర్డుకూడా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఇక వరల్డ్‌కప్ షెడ్యూలుచూస్తే భారత్ 11 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ షెడ్యూలు ప్రకారం టీమిండియా ఎక్కువగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అసలు దీన్ని ఎవరు రూపొందించారు? ధర్మశాలకు వెళ్లాలి. ఆ తర్వాత బెంగళూరు దాని తర్వాత కోల్‌కత్తా ఇలా తొమ్మిది వేరువేరుప్రదేశాల్లో భారత్ ఆడనుంది. దీనిగురించి నన్ను ఒకరు అడిగారని, నేనే బిసిసిఐ అధ్యక్షుడినైతే నా టీమ్‌కు ఛార్టర్డ్ విమానం ఉండేదని చెప్పానని కపిల్ వెల్లడించాఈడు. మైదానంలో వారు మంచి ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నానని, ఇవి బోర్డుచేయాల్సిన పనులు అంటూ కపిల్ చెప్పుకొచ్చాడు. వన్డేప్రపంచకప్ వచ్చే అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంటే భారత్ తన తొలిమ్యాచ్ 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో తలపడింది.

# భారత్ 5జి నెట్‌వర్క్ వరల్డ్ నంబర్ 2

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** 5జి విజయంపై కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టి కారణంగా బిఎస్ఎన్ఎల్ త్వరలో 4జి, 5జిలను ప్రారంభించనుంది. టెలికం రంగంలో భారత్ నిరంతరం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా మొబైల్ టెక్నాలజీలో భారత్ గత 9 యేళ్లలో పెద్ద విజయాన్ని సాధించింది. ప్రపంచంలోని ప్రత్యేక దేశాల్లో భారత దేశం కూడా ఒకటిగా మారింది. ఇది 5జి మొబైల్ టెక్నాలజీని సొంతంగా ప్రారంభించింది. ఇప్పుడు 6జిని ప్రారంభించే దిశగా కృషి చేస్తోంది. చాలా కాలం తర్వాత మొబైల్ టెక్నాలజీ భారతదేశంలోకి వచ్చినప్పుడు ఇది. అంతకుముందు ఈ టెక్నాలజీ ఆసియా, యూరప్, అమెరికాకు వచ్చి అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారు. కాబట్టి మొబైల్ ఫోన్ టెక్నాలజీలో భారతదేశం సాధించిన తాజా విజయం అని ట్వీట్ చేశారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. మోడీ ప్రభుత్వంలో కమ్యూనికేషన్ వ్యవహారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 5జి సాధించిన విజయంపై తాజా డేటాను విడుదల చేశారు. మొబైల్ టెక్నాలజీ 5జి సాంకేతికత సాంద్రత ఇప్పుడు దేశంలోని అన్ని ప్రదేశాలలో పనిచేస్తుంది. కేంద్ర మంత్రి వైష్ణవ్ అందించిన సమాచారం ప్రకారం, 5జి ప్రారంభించిన తర్వాత అంటే 10 నెలల్లో భారత దేశంలోని 3 లక్షల ప్రదేశాలలో ప్రజలు ఈ ఆధునిక కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. టెలికం కంపెనీలు కేవలం 10 నెలల్లో ఇంత పెద్ద సంఖ్యలో 5జి మొబైల్ సేవలను ప్రారంభించి, ప్రపంచంలోని అగ్రగామి దేశాలలో చేరడానికి అద్భుతమైన పనిని చేశాయి. 5జి ప్రారంభించిన 5 నెలల్లో ఒక లక్ష ప్రదేశాలలో, 8నెలల్లో 2 లక్షల ప్రదేశాలలో దాని సేవ అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్‌లో వెల్లడించారు. ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ కూడాత్వరలో 4జి, 5జి సేవలను ప్రారంభించబోతోంది.




బిఎస్ఎన్ఎల్ 4జి సేవ ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో 5జి సేవలను ప్రారంభించడానికి మోడీ ప్రభుత్వం వచ్చే యేడాది మొదటి త్రైమాసికం వరకు బిఎస్ఎన్ఎల్ సమయం ఇచ్చింది. నష్టాల్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించేందుకు, మోడీ ప్రభుత్వం దానిలో గణనీయమైన మొత్తంలో పెట్టుబడి పెట్టింది. బిఎస్ఎన్ఎల్ సేవ ప్రారంభించిన తర్వాత 5జి ప్రాంతంలో ధరలు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు.

# మస్క్‌కు శాన్‌ఫ్రాన్సిస్కో షాక్

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 1:** ట్విట్టర్‌ను ఓ సూపర్ యాప్‌గా మార్చే క్రమంలో దాని పేరును ఎక్స్‌గా మార్చారు ఎలాన్ మస్క్. దీంతో ట్విట్టర్ పిట్ట స్థానం ఎక్స్ లోగో వచ్చి చేరింది. ఇందులో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంపై ఎక్స్ లోగోను ఏర్పాటు చేశారు. అయితే దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం లోగోను తొలగించింది. ఎక్స్ లోగో డిస్‌ప్లేలో అమర్చిన ప్రకాశవంతమైన లైట్ల కారణంగా రాత్రిళ్లు ఆ కాంతి నేరుగా తమ ఇళ్లలోకి పడుతుందని, దానివల్ల నిద్రకు భంగంకలుగుతోందని 24 మంది స్థానికులు ఫిర్యాదు చేయడంతో లోగోను తొలగించినట్లు శాన్‌ఫ్రాన్సిస్కో సిబ్బంది తెలిపారు. 'ఎక్స్ లోగో పై మాకు 24 మంది ఫిర్యాదు చేశారు. ఆ లోగోను అనుమతిలేకుండా ఏర్పాటు చేయడమే కాకుండా, దాని నుంచి వెలువడే కాంతి వల్ల రాత్రిళ్లు తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో మా బృందం లోగో ఏర్పాటును సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు నిర్ధారించింది. దీంతో దాన్ని తొలగించాలని ఆదేశాలుజారీచేశాం' అనిశాన్‌ఫ్రాన్సిస్కో భవనాల తనిఖీ విభాగం అధికారి పాట్రిక్ హన్నన్ తెలిపారు. అంతకు ముందు ఎక్స్ లోగో ఏర్పాటుపై శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం కూడా విచారణకు ఆదేశించింది. ఒక సంస్థ లోగో గుర్తును మార్చాలనుకున్నప్పుడు డిజైన్, భద్రత కారణాల దృష్ట్యా ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎక్స్ సిబ్బంది ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా లోగో ఏర్పాటు చేయడం, దానిపై స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో తొలగించారు.




# 'సంతకాలేమీ చేయలేదు'.. తమిళనాడుతో ఒప్పందంపై ఫాక్స్‌కాన్!

**చెన్నై, ఆగస్టు 1:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తమిళనాడులో రూ.1,600 కోట్లతో మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను నెలకొల్పనుందని సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ మంగళవారం అందుకు విరుద్ధంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ తరహాలో ఎలాంటి ఒప్పందంపై సంతకాలు జరగలేదని వెల్లడించిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ లియు సోమవారం తమిళనాడు సిఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. అప్పుడే తాజా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందం జరిగిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ (ఎఫ్ఐఐ) ఆధ్వర్యంలో కాంచీపురం జిల్లాలో కొత్త ప్లాంట్‌ను నెలకొల్పనుందని వాటి సారాంశం. కానీ ఇప్పుడు అలాంటిదేమీ లేదని ఎఫ్ఐఐ వెల్లడించినట్లు కథనాలు వెలువడడం విశేషం. కొద్ది రోజుల క్రితం ఫాక్స్‌కాన్ సంస్థ, దేశీయ వ్యాపార దిగ్గజం వేదాంతాతో కలిసి ఏర్పాటు చేయాలనుకున్న సెమీ కండక్టర్ జాయింట్ వెంచర్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లో రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడితో ఫాక్స్‌కాన్, వేదాంతా కలిసి సెమీ కండక్టర్, డిస్‌ప్లే తయారీ కర్మాగారాన్ని నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి.




# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పరిణామాలతో ఉదయం లాభాల్లో ట్రేడైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఈడీ సోదాల నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు క్షీణించాయి. 66,532.98 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సెన్సెక్స్ తర్వాత లాభాల్లోకి వెళ్లింది. చివరికి సెన్సెక్స్ 68.36 పాయింట్లు క్షీణించి 66,459.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20.25 పాయింట్లు నష్టపోయి 19,733.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.25 రూపాయలుగా ఉంది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 'హీరో' చైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజల్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడిచేసింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) మనీ లాండరింగ్ కేసులు పరిగణలోకితీసుకున్న ఈడీ మంగళవారం ఆయన నివాసంలో సోదాలునిర్వహించింది. పవన్‌ముంజాల్ సన్నిహితుల్లో ఒకరు ఇటీవల తగిన పత్రాలులేకుండా విదేశీ కరెన్సీని తరలిస్తున్న క్రమంలో డిఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అందులో భాగంగానే సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు. గతంలోనూ హీరోమోటోకార్ప్ కార్యాలయాలు, చైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు చేసింది. గత యేడాది మార్చిలో ఆదాయపు పన్ను శాఖ సంస్థకు చెందిన 25 కార్యాలయాల్లో పన్ను ఎగవేతకు సంబంధించిన అంశంపై సోదాలు నిర్వహించింది. ఇది సాధారణ ప్రక్రియలో భాగంగానే సోదాలు జరిగాయని కంపెనీ వివరణ ఇచ్చింది. ఈ యేడాది ప్రారంభంలోనూ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని హీరో మోటోకార్ప్ కార్యాలయంలో ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించిన విషయం విదితమే. తాజాగా మరోసారి సోదాలు జరగడంతో మంగళవారం కంపెనీ షేర్లు దాదాపు 4 శాతం మేర క్షీణించాయి.

# వాణిజ్యం

# ఎల్‌అండ్‌టి సిఇఒకే ఎక్కువ వేతనం

**ముంబై, ఆగస్టు 1:** దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు నిర్వహించే ప్రముఖ వ్యాపార సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో. సంస్థ మార్కెట్ విలువ 3.72 లక్షల కోట్లకు పైమాటే. ఆ సంస్థ సిఇఒ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శేఖరిపురం నారాయణన్ సుబ్రహ్మణ్యన్. ఈ కంపెనీ నిర్వహణ బాధ్యతను చేపట్టడంతో ఆయన ఇండియాలో అత్యధిక జీతం తీసుకుంటున్న సిఇఒగా రికార్డు సృష్టించారు. గత ఆర్థిక సంవత్సరంలో సుబ్రహ్మణ్యన్ వేతనం 61.27 కోట్లు. అంటే రోజుకి దాదాపు 16.70 లక్షలన్న మాట. అంతకుముందు యేడాదితో పోలిస్తే ఆయన జీతం 115శాతం పెరగడంతో ఈ ఫీట్ సాధించారు. జులై 1. 2017న కంపెనీ సిఇఒ బాధ్యతలు చేపట్టారు. ఎల్‌టిఐ, ఎల్‌అండ్‌టి మెట్రో రైల్ లిమిటెడ్ చైర్మన్‌గా కూడా పని చేస్తున్నారు. కంపెనీకి ఎండి కాకముందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ డిప్యూటీ ఎండిగా, ప్లానింగ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించారు. బెంగళూరులో విమానాశ్రయం, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ వంటి ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తిచేశారు. 2021లో కన్‌స్ట్రక్షన్ వీక్ పవర్ 100 ర్యాంకింగ్‌లో 11వ స్థానంలో నిలిచారు. ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చెన్నైకి చెందినవారు. ఆయన ఎన్ఐటి కురుక్షేత్ర కళాశాల నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. తర్వాత పుణెలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేశారు. ప్రసిద్ధ లండన్ బిజినెస్ స్కూల్‌లోనే సీనియర్ మేనేజ్‌మెంట్‌లో విద్యను అభ్యసించారు.



# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఆగస్టు 1:** ప్రతి నెలా మొదటి రోజున దేశంలోని చమురు కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ ధరలను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలో ధరల్లో మార్పులు చేర్పులు చేస్తుంటాయి. ఈ క్రమంలో ఆగస్టు 1న కమర్షియల్ సిలిండర్ ధరలు తగ్గించాయి. వివరాల్లోకి వెళితే దేశంలో విక్రయించే 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను కంపెనీలు వరుసగా తగ్గిస్తున్నాయి. గత నెలలో అత్యంత స్వల్పంగా రేటును తగ్గించిన కంపెనీలు వాణిజ్య సిలిండర్ల ధరను మంగళవారం రూ.99.75 మేర తగ్గించాయి. దీంతో ఇప్పటికే ధరల భారంతో వ్యాపార నిర్వహణలో ఇబ్బందిపడుతున్న హోటళ్లు, ఇతర వ్యాపారులకు ఇది స్వల్ప ఊరటను అందిస్తుందని తెలుస్తోంది. కొత్త ధరలు వచ్చిన తర్వాత కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1,680, ముంబైలో రూ.1,640, కోల్‌కతాలో రూ.1,802, చెన్నైలో 1,852 రూపాయలు, హైదరాబాద్‌లో 1,918 రూపాయలుగా కొనసాగుతున్నాయి. అయితే ఆగస్టు నెలలో కూడా డొమెస్టిక్ వినియోగదారులకు ఎలాంటి ఊరట లభించలేదని చెప్పుకోవాలి. గృహ వినియోగ సిలిండర్ ధర హైదరాబాద్‌లో 1,155 రూపాయలుగా కొనసాగుతోంది. ఇవి మార్చి నెలలో పెరిగిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.